RNI.No.TELTEL/2013/52694

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam

#### డ్రోన్ వినియోగంపై కమిషనరేట్ పరిధిలో నిషేధాజ్ఞలు

రామగుండం, ఏప్రిల్ 27(ఏ.ఎం.ఎస్): రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ ల పరిధిలో వివిధ రాజకీయ పార్టీల వివిఐపి, విఐపి లు హెలికాప్టర్ల ద్వారా పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలకు వస్తారని, వారి భద్రత నేపథ్యంలో డ్రోన్ వినియోగం పై నిషేధాజ్ఞలు విధిస్తూ రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా డ్రోన్ వినియోగం చేస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని సిపి తెలిపారు.

# వుదయం

Simultaneously published from Adilabad, Hyderabad, Khammam, Karimnagar,Guntur & Warangal

#### ఆరోగ్యమే మహాభాగ్యం

అశ్వారావుపేట, ఏప్రిల్ 27(ఏ.ఎం.ఎస్): ఆరోగ్యమే మహాభాగ్యమని మన పూర్వీకులు అనుభవంతో తెలుసుకున్నారని, ఇప్పుడది ఋజువు అవుతుందని అశ్వారావుపేట వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ జే. హేమంత్ కుమార్ అన్నారు. వ్యవసాయ కళాశాల ఆధ్వర్యంలో చివరి సంవత్సరం విద్యార్థులచే మండలంలోని నారాయణపురంలో నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకం ప్రత్యేక శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, రైతు సోదరులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సంపుటి : 11 || సంచిక : 183 || ఆదిలాబాద్ || ఆదివారం, ఏప్రిల్ 28, 2024 || VOODAYAM Telugu Daily || వెల : రూ. 3.00 || పేజీలు : 12



## తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు.

### . కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వర్షాపాతం

హైదరాబాద్ ఏప్రిల్ 27 : తెలంగాణ రాగల ఐదురోజుల్లో వడగాలులు వీస్తాయని.. మరికొన్ని ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపాతం నమోదయ్యే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. శనివారం తేమతో కూడిన పరిస్థితులు ఏర్పడుతాయని ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఏర్పడుతాయని చెప్పింది. ఆదివారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో తేమ పరిస్థితులు ఉంటాయని పేర్కొంది. అలాగే ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట జిల్లాల్లో ఈదురుగాలులతో వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. సోమవారం నుంచి బుధవారం వివిధ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## హేమంత్ సోరెన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరును నిరాకరించిన ప్రత్యేక కోర్టు



రాంచి ఏప్రిల్ 27 : భూ కుంభకోణం కేసులో అరెస్టయ్యి జైల్లో ఉన్న జార?ండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు తాత్కాలిక బెయిల్ మంజూరు చేసేందుకు రాంచిలోని 'ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ ( PMLA )' కు సంబంధించిన ప్రత్యేక కోర్టు నిరాకరించింది. హేమంత్ సోరెన్.. తన మామ అంత్యక్రియల్లో పాల్గొనేందుకు 13 రోజులపాటు మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని అభ్యర్థిస్తూ రాంచి కోర్టులో పిటిషన్ వేశారు. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం బెయిల్ మంజూరు చేయడం కుదరదని స్పష్టం చేసింది.

## హెలికాప్టర్లో పడిపోయిన మమతా బెనర్జీ

### .. స్వల్ప గాయాలు

కోల్ కతా ఏప్రిల్ 27 : పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ శనివారం దుర్గాపూర్ లో హెలికాప్టర్లో పడిపోయింది. ఆమెకు స్వల్ప గాయాలయ్యాయి. ఆమె భద్రతా సిబ్బంది ఆమెను సకాలంలో కాపాడారు. ఆ తర్వాత ఆమె మళ్లీ అసనోల్ కు తన పయనాన్ని కొనసాగించారు. ఆమె ఎన్నికల ర్యాలీకై కుల్టీ వెళుతుండగా ఈ దుర్ఘటన జరిగింది. తర్వాత ఆమె కుల్టీకి వెళ్లి ర్యాలీలో ప్రసంగించారు. అక్కడ టిఎంసి అసన్ సోల్ అభ్యర్థి శత్రుఘ్న సిన్హా కు మద్దతుగా ప్రచారం చేశారు. ఆమె గాయపడ్డం ఆరు వారాల్లో ఇది రెండో సారి. ఇదివరలో మార్చి 14 ఆమె తన ఇంట్లో పడిపోయి గాయపడ్డారు." ముఖ్యమంత్రి హెలికాప్టర్ లో కూర్చోబోయే ముందు బ్యాలెన్స్ తప్పి పడ్డారు. ఆమె ప్రస్తుతం బాగానే ఉన్నారు" అని ఆమెతో పాటు వెళుతున్న సీనియర్ అధికారి ఓ వార్తా సంస్థకు తెలిపారు.

## పిల్లల భవిష్యత్‌ను ఆలోచించి ఓటు నిర్ణయం తీసుకోవాలి

### ఉద్యోగ, ఉపాధి గురించి పట్టించుకోని ముఖ్యమంత్రి జగన్‌కు ఎందుకు ఓటు వేయాలి జగన్ పై తీవ్రంగా విరుచుకు పడ్డారు వైఎస్ షర్మిల



అమరావతి ఏప్రిల్ 27 : ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అధికార వైసీపీపై తీవ్రంగా విరుచుకు పడ్డారు. ఉద్యోగ, ఉపాధి కల్పన గురించి పట్టించుకోని ముఖ్యమంత్రి వైఎస్ జగన్ కు ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించుకోవాలని సూచించారు. అల్లూరి జిల్లా పాడేరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆమె ప్రసంగించారు. అధికారంలోకి రాగానే రెండున్నర లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఏ ఒక్కరికి ఉద్యోగం కల్పించలేదని ఆరోపించారు. అభివృద్ధిలో ఒక్క అడుగు ముందుకు వేయలేదని , పరిశ్రమలు స్థాపించక యువకులు నిరుద్యోగ్యులుగా మారుతున్నారని దుయ్యబట్టారు. పిల్లల భవిష్యత్‌ను ఆలోచించి ఓటు నిర్ణయం తీసుకోవాలని సూచించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో గిరిజనులకు 20 లక్షల ఎకరాలకు పోడుభూములు ఇచ్చారని తెలిపారు. ఏడు హైడ్రో పవర్ ప్రాజెక్టులు అదాని గ్రూప్‌లకు అప్పగించారని ఆరోపించారు. వైఎస్సార్ ఆశయాలను నిలబెట్టేది వీరా అంటూ జగన్‌ను ఉద్దేశించి అన్నారు. మూడు రాజధానులు అన్నారు. తట్టెడు మట్టి పోయలేదు. పక్క రాష్ట్రాలు అభివృద్ధిలో దూసుకుపోతుంటే ఏపీ వెనుకంజలో ఉందని విమర్శించారు. వైఎస్ జగన్ ప్రత్యేక హోదాను తీసుకు వస్తే ఉద్యోగ ,ఉపాధి అవకాశాలు వచ్చేవని ఆ దిశగా ఏనాడు ప్రయత్నించలేదని మండిపడ్డారు. రాష్ట్రాన్ని గంజాయి మయం చేశారని, ఐదేళ్ల వైసీపీ పాలనలో రాష్ట్రం అధోగతి పాలయ్యిందని ఆరోపించారు.

## 30 నామినేషన్ల తిరస్కరణ.. హైదరాబాద్‌లో 19, సికింద్రాబాద్‌లో 11

### అత్యధికంగా మల్కాజిగిరిలో 77



హైదరాబాద్ ఏప్రిల్ 27 : పార్లమెంట్ ఎన్నికల నామినేషన్ల పరిశీలన ముగిసింది. పలు కారణాలతో రెండు పార్లమెంట్‌ల పరిధిలో 30 నామినేషన్లను తిరస్కరించినట్టు అధికారులు తెలిపారు. మల్కాజిగిరి సెగ్మెంట్‌లో అత్యధికంగా 77 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. హైదరాబాద్ పార్లమెంట్‌కు 57 మంది నామినేషన్లు దాఖలు చేయగా 19 మంది నామినేషన్లను తిరస్కరించారు. 38 మంది నామినేషన్లను ఆమోదించారు. సికింద్రాబాద్ పార్లమెంట్‌కు సంబంధించి 57 మంది నామినేషన్లు వేయగా.. 11 పత్రాలను తిరస్కరించారు. 46 నామినేషన్లు ఆమోదం పొందాయి. ఎన్నికల నిబంధనల ప్రకారం అవసరమైన పత్రాలు సమర్పించని నామినేషన్లను తిరస్కరించినట్టు చెప్పారు. ఏ కారణంతో నామినేషన్లు తిరస్కరించామన్న వివరాలను సంబంధిత అభ్యర్థులకు అందజేస్తామన్నారు. తిరస్కరణకు గురైన అభ్యర్థులు డిపాజిట్ అమౌంట్‌ను తిరిగి ఇస్తామన్నారు. నామినేషన్ల ఉపసంహరణకు 29 వరకు గడువు ఉంది.

**చేవెళ్లలో 17 నామినేషన్ల తిరస్కరణ**

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో సరైన ఫార్మాట్‌లో లేని నామినేషన్లను తిరస్కరించారు. మొత్తం 64 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. వీటిలో అధికారులు 17 నామినేషన్లను తిరస్కరించారు. మిగిలిన 47 నామినేషన్లకు జిల్లా ఎన్నికల అధికారి శశాంక అమోదం తెలిపారు.

**మల్కాజిగిరిలో..**

మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గానికి 114 మంది అభ్యర్థులు 177 నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జిల్లా రిటర్నింగ్ అధికారి గౌతం ఆధ్వర్యంలో జరిగిన స్క్రూటినీలో 77 మంది అభ్యర్థుల నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. 37 మంది అభ్యర్థుల నామినేషన్లు మాత్రమే ఆమోదించినట్లు ఎన్నికల పరిశీలకులు డాక్టర్ రాజీవ్ శుక్లా తెలిపారు.

## మణిపూర్‌లో మిలిటెంట్ అటాక్

### .. ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతి




న్యూఢిల్లీ ఏప్రిల్ 27 : మణిపూర్‌లో మిలిటెంట్ అటాక్ జరిగింది. ఇవాళ ఉదయం జరిగిన ఆ దాడిలో ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు మృతిచెందారు. మరో ఇద్దరు గాయపడ్డారు. బిష్ణుపూర్ జిల్లాలో ఈ దాడి జరిగింది. నారన్‌సైనా గ్రామం వైపున ఉన్న కొండ ప్రాంతాల నుంచి కుక్కీ మిలిటెంట్లు గన్‌ఫైర్‌కు పాల్పడ్డారు. వ్యాలీలో ఉన్న కేంద్ర బలగాల పోస్టును వాళ్లు టార్గెట్ చేశారు. అయితే ఔట్‌పోస్టులో బాంబు పేలడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొన్నది. ఆ పేలుడు వల్ల నలుగురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. దీంట్లో ఇద్దరు చనిపోగా, ఇద్దరు చికిత్స పొందుతున్నారు.

మణిపూర్ సంక్షోభానికి ఏడాది కాలం కావస్తున్న తరుణంలో ఈ అటాక్ జరిగినట్లు టాప్ పోలీసు వర్గాలు భావిస్తున్నాయి. కొండ ప్రాంతాల్లో దాక్కుకున్న మిలిటెంట్లు రానున్న రోజుల్లో దాడులు పెంచే అవకాశాలు ఉన్నట్లు అంచనా వేస్తున్నారు. మృతిచెందిన ఇద్దరు సీఆర్పీఎఫ్ జవాన్లు 128 బెటాలియన్‌కు చెందినవాళ్లు.

ఒకరు సబ్ ఇన్‌స్పెక్టర్ ఎన్ సర్కార్ కాగా రెండో వ్యక్తి కానిస్టేబుల్ అరూప్ సైని. గాయపడ్డవారిని జాదవ్ దాస్, అఫ్తాబ్ దాస్‌గా గుర్తించారు. ఇండియన్ రిజర్వ్ బెటాలియన్ క్యాంపుపై మిలిటెంట్లు పంపీ గన్‌తో అటాక్ చేసినట్లు అనుమానిస్తున్నారు.

## ఈటలను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహం

### మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్ ఏప్రిల్ 27 : మల్కాజ్‌గిరి పార్లమెంట్ స్థానంలో ఈటల రాజేందర్ గెలవబోతున్నారని ఎమ్మెల్యే మల్లారెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించారు. మల్లారెడ్డి తన రాజకీయం అనుభవంతోనే ఈటలపై ఆ కామెంట్స్ చేశారని పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో చిట్ చాట్ చేశారు. ఈటల రాజేందర్‌ను మునగ చెట్టు ఎక్కించి కింద పడేయాలనేది మల్లారెడ్డి వ్యూహమని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ విషయంలో మల్లారెడ్డి తన రాజకీయ అనుభవాన్ని చాటుకున్నారని తెలిపారు. మల్కాజ్‌గిరిలో కచ్చితంగా గెలిచేది బీఆర్ఎస్సే. అది ఈటల రాజేందర్‌కు కూడా తెలుసు. మల్లారెడ్డి అన్న మాట అంతరార్థం తెల్వక కొంతమంది ఆగమాగమవుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు.

**వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం..**

కొంతమంది నాయకులు స్వార్థం కోసం పార్టీ నుంచి వెళ్లిపోయిన సరే%ా% శ్రేణులు అంతా వెళ్లడం అసాధ్యమన్నారు కేటీఆర్. బీఆర్ఎస్‌లోనే తనకు గౌరవం ఉండేదని పార్టీ మారిన తర్వాత ఈటల రాజేందర్ చెప్పిన మాటను గుర్తుంచుకోవాలి.

పార్టీ మారిన కేకే, రంజిత్ రెడ్డి పరిస్థితి ఎలా ఉందో అందరికీ తెలుసు. కష్టకాలంలో పార్టీతో ఉన్నవాడే నాయకుడు అవుతాడు. పారిపోయిన వాళ్లు లీడర్లు ఎలా అవుతారు? పార్టీకి ద్రోహం చేసి వెళ్లిన నాయకులను ఓడించేందుకు ఎక్కువగా కష్టపడతాం. వారందరినీ కచ్చితంగా ఓడిస్తాం. పార్లమెంట్ ఎన్నికల తర్వాత పార్టీని బలోపేతం చేస్తాం.. పార్టీ శిక్షణ కార్యక్రమాలతో పాటు పార్టీ నిర్మాణంపైన దృష్టి పెడతామన్నారు కేటీఆర్.

## రుతుపవనాల సీజన్ తర్వాతే ఆహార వస్తువుల ధరలు తగ్గుముఖం

### అంచనా వేసిన ఆర్థిక మంత్రిత్వ శాఖ

న్యూ ఢిల్లీ ఏప్రిల్ 27: రుతుపవనాల సీజన్ తర్వాతే ఆహార వస్తువుల ధరలు తగ్గుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖఅంచనా వేసింది. నెలవారీ ఆర్థిక సమీక్ష నివేదికలో ప్రభుత్వం ఈ విషయాన్ని పేర్కొన్నది. భారత వాతావరణశాఖ ఈ సారి సాధారణం కంటే ఎక్కువగా వర్షాపాతం ఉంటుందని అంచనా వేసిన విషయం తెలిసిందే. వర్షాపాతం ఎక్కువ నమోదైతే పంటల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుందని నివేదిక పేర్కొంది. వర్షాలతో దిగుబడులు అధికంగా వచ్చే అవకాశాలుంటాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నెలవారీగా సమీక్షలో పేర్కొంది. భారత్‌లో రిటైల్ ద్రవ్యోల్బణం ఫిబ్రవరిలో 8.7శాతం ఉండగా.. మార్చి నాటికి 8.5 శాతానికి తగ్గింది. ద్రవ్యోల్బణం పెరుగుదలకు కూరగాయలు, పప్పుల ధరలు పెరగడం ప్రధాన కారణం. అయితే, ధరల నియంత్రణకు కేంద్రం చర్యలు చేపట్టింగి. హోర్డింగ్స్‌ను నిరోధించడంతో పాటు స్టాక్ పరిమితులను నిర్ణయించడం, బఫర్ స్టాక్‌ను బలోపేతం చేస్తూ.. మార్కెట్‌కు విడుదల చేస్తూ వచ్చింది. అదే సమయంలో ఇతర దేశాలను నుంచి దిగుమతులను సైతం సులభతరం చేసింది. ధరలను కట్టి చేసేందుకు రిటైల్ అవుట్‌లెట్స్ ద్వారా క్రమబద్ధీకరించింది. పప్పు దినుసులను దిగుమతి చేసుకునేందుకు దీర్ఘకాలిక

ఒప్పందాల కోసం బ్రెజిల్, అర్జెంటీనా ప్రభుత్వాలతో చర్చలు జరుపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. బ్రెజిల్ నుంచి 20వేల టన్నులు పెసరపప్పు దిగుమతి కానున్నది. అర్జెంటీనా నుంచి కందుల దిగుమతి చర్చలు జరుపుతున్నది. ఈ చర్చలు ప్రస్తుతం చివరి దశకు చేరుకున్నాయి.

అదే సమయంలో మొజాంబిక్, టాంజానియా, మయన్మార్ ప్రభుత్వాలతో పప్పుల దిగుమతికి ఒప్పందం కుదుర్చుకున్నది. ఇదిలా ఉండగా.. ఇటీవల క్రిసిల్ నివేదిక సైతం జూన్ తర్వాత కూరగాయలు తగ్గుతాయని పేర్కొంది. భారత వాతావరణ శాఖ నైరుతి రుతుపవనాల సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువగా నమోదయ్యే అవకాశం ఉందని అంచనా వేసిందని పేర్కొంది. జూన్ వరకు సాధారణ ఉష్ణోగ్రతల కంటే ఎక్కువగా ఉంటుందని అంచనా వేస్తుందని నివేదిక తెలిపింది. దాంతో కూరగాయల ధరలు రాబోయే కొద్దిరోజులు పెరగవచ్చని చెప్పింది. ద్రవ్యోల్బణం ఫిబ్రవరి నెలలో 30శాతం నుంచి 28.3శాతానికి తగ్గింది. గతేడాదితో పోలిస్తే 8.4శాతం ఎక్కువగా. పెరుగుతున్న ధరలపై ఆర్‌బీఐ ద్రవ్య విధాన కమిటీ గతంలో ఆందోళన వ్యక్తం చేసింది.

## నైనితాల్ లో చెలరేగిన కార్చిచ్చు

### మంటలను ఆర్పడానికి రంగంలోకి దిగిన భారత వాయుసేన, సైన్యం



నైనితాల్ ఏప్రిల్ 27 : ఉత్తరాఖండ్ లోని నైనితాల్ లో కార్చిచ్చు చెలరేగింది. మంటలను ఆర్పడానికి భారత వాయుసేన, సైన్యాన్ని రంగంలోకి దించారు. 36 గంటలపాటు కొనసాగుతున్న ఈ అటవీ కార్చిచ్చు అనేక హెక్టార్ల పచ్చదనాన్ని బూడిద చేసేసింది. జిల్లా అధికారులు మంటలార్పడానికి హెలికాప్టర్లు కావాలని కోరుతున్నారు. హల్ద్వాని జిల్లాలో నైనితాల్ కార్చిచ్చుపై చర్చించేందుకు సమావేశాన్ని నిర్వహించబోతున్నట్లు ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి తెలిపారు. అటవీ కార్చిచ్చు నైనితాల్ లోని హైకోర్టు కాలనీకి కూడా ముప్పుగా మారింది.

మంటలు ఆర్పేయాలని ముఖ్యమంత్రి అన్ని సంబంధిత శాఖలను కోరారు. కార్చిచ్చు భారత సేన స్థావరాల వరకు అంటే పైన్స్ ఏరియా వరకు ప్రమాద స్థాయిలో విస్తరిస్తోంది. నైనితాల్ అటవీ శాఖ ఇప్పటికే మంటలార్పేందుకు 40 మంది సిబ్బందిని రంగంలోకి దింపింది.

## ఓగసవారా దీవులలో 6.9 తీవ్రతతో కుదిపేసిన భూకంపం

టోక్యో ఏప్రిల్ 27 : జపాన్ లోని బోనిన్ దీవులు లేక ఓగసవారా దీవులలో శనివారం 6.9 తీవ్రతతో భూకంపం కుదిపేసింది. ఈ విషయాన్ని ఆ దేశ వాతావరణ సంస్థ తెలిపింది. భూకంపం సాయంత్రం 5.36 గంటలకు (08.36 గ్రీన్విచ్ మీన్ టైమ్)కు సంభవించిందని, ఇది 540 కిమీ. లోతుతో, 7 సీస్మిక్ ఇంటెన్సిటీ స్కేల్ లో 3గా నమోదయిందని జపాన్ వాతావరణ సంస్థ తెలిపింది. టోక్యోకు దక్షిణాన 875 కిమీ. దూరంలో పశ్చిమ కోస్తాలో భూకంపన కేంద్రం నవెూదయింది. దీనివల్ల టోక్యోలో బలహీన కంపనాలు వచ్చాయి. ఎలాంటి సునామీ హెచ్చరికలు జారీ కాలేదు. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది.

# సంపాదకీయం

## చెరువులను కాపాడుకుందాం

'నీరు సమస్త ప్రకృతికి చోదక శక్తి' అనే నానుడి అందరికి తెలిసే ఉంటుంది. అంత ప్రాధాన్యత కలది నీరు. రాష్ట్రంలో చెరువులు, జలశాయాల పరిరక్షణపై మరోసారి ఉన్నతన్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. పటిష్టమైన చర్యలు తీసుకోవడం ద్వారా భూఆక్రమణలను అడ్డుకోవడంతోపాటు తాగునీటి అవసరాలు తీరేలా వ్యవస్థీకృత మార్పులు అవసరమని వ్యాఖ్యానించింది. హైదరాబాద్ నగర శివార్లల్లోని జల్పల్లి, ఉమ్దాసాగర్తో పాటు ఇతర చెరువుల పరిరక్షణకు ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారో చెప్పాలంటూ సర్కారుకు హైకోర్టు నోటీసులిచ్చింది. మెట్రో ప్రాజెక్టు రావడం, భూముల ధరలు పెరగడంతో చెరువులపై దురాక్రమణ దారుల కన్నుపడిందనీ, వాటిని రక్షించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనంటూ కర్తవ్యభోధ చేసింది. నీటి వనరుల ఆక్రమణ సామాజిక దురాచారమంటూ వ్యాఖ్యానించింది. చెరువుల పరిరక్షణను అలక్ష్యం చేస్తే పౌరులకు రాజ్యాంగం కల్పించిన హక్కులను ఉల్లంఘించడమేనని పేర్కొంది. రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మెన్ చెరువులపై రాసిన లేఖను ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)గా స్వీకరించిన హైకోర్టు ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. హైకోర్టు చేసిన కీలక కామెంట్లు చెరువుల ప్రాధాన్యాన్ని చెప్పకనే చెబుతున్నాయి.

నిజానికి చెరువుల చరిత్ర అంతా ఇంతా కాదు. వీటి నిర్మాణం శాతవాహనుల కాలం నుంచే ఉంది. కాకతీయులు దీన్ని మరింతగా ప్రోత్సహించారు. దీంతో రామప్ప, పాకాల, లక్నవరం, ఘనపురం, బయ్యారం తదితర ప్రాచీన చెరువులు నేటికి మనుగడలో ఉన్నాయంటే వారి పుణ్యమే. కాకతీయుల సంప్రదాయాన్ని కుతుబ్షాహీలు, ఆసఫ్జాహీలు సైతం కొనసాగించారు. కాగా ప్రస్తుతం పరిస్థితులు మారాయి. ఆధునికకాలం. అడుగడుగునా సాంకేతికత పెరుగుతున్న సమయం. అనేక అంశాల్లో తీవ్రమైన మార్పులే చోటుచేసుకుంటున్న సందర్భం. సాధారణంగా చెరువులు గ్రామీణ ఉపాధి, పేదరిక నిర్మూలన, వ్యవసాయాభివృద్ధికి తోడ్పాటు నందిస్తాయనడంలో సందేహామే లేదు. గత ప్రభుత్వాలు చెరువుల నిర్వహణపై నిర్లక్ష్యంగా ఉండటంతో ఇక్కట్లు తప్పడంలేదు. వాటి బాగోగులను పట్టించుకోక పోవడంతో ఆ ప్రభావం పలు రూపాల్లో ప్రజలపై పడుతున్నది. జీవన ప్రమాణాలు పడిపోవడానికి కారణమవుతున్నది. చెరువుల నిర్వహణా వ్యవస్థలు సరిగ్గా లేక చెత్తాచెదారం పేరుకుపోవడం, ఆక్రమణలకు గురికావడంతో అవి ధీనస్థితికి చేరాయి. ఆక్రమణకు గురికావడమే గాక భూగర్భజలాలు తగ్గిపోవడంతో పాటు సాగు, తాగునీటి ఎద్దడి తలెత్తుతున్నది. ఇది ప్రధానంగా సాధారణ గ్రామీణ ప్రజలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఇతరులపై అధికంగా ఉంటున్నది. ఇది ఇటు ప్రభుత్వాలు,అటు ప్రజలకు గుదిబండగా మారుతున్నది. సర్కార్లు చెరువులు, జలాశాయాల్లో పూడికతీత పనులు చేయక పోవడమూ ఇబ్బందులకు మూలమే. కోట్లాది రూపాయలు ఖర్చుపెట్టినా ఫలితాలు సున్నానే. దీంతో గ్రామాలు కరువు నిలయాలుగా అవతారమెత్తాయి.

కరువు గ్రామీణ పేదల జీవితాలను చిద్రం చేస్తున్నది. రైతుల ఆత్మహత్యలు వలసలు, విపరీతంగా జరుగుతున్నాయి. ఇటు దేశంలోనూ, అటు గల్ఫ్ దేశాలకు కార్మికులు, కూలీలు వలసెళ్తున్నారు. రాష్ట్రంలో అధికారిక లెక్కల ప్రకారం 46,531 చెరువులున్నాయి. వీటిలో వేలాది చెరువుల ఎఫ్టీఎల్ను పాతరేసి భూబకాసురులు ఆక్రమించుకున్నారు.

ఆయా చోట్ల ఇండ్లు వెలుస్తున్నాయి. ఇంకొన్ని చోట్ల రోడ్లు వేస్తున్నారు. ఎవరికివారే యమునా తీరే అన్నట్టుగా ఉంది పరిస్థితి. మిషన్ కాకతీయ పేరుతో బీఆర్ఎస్ సర్కారు హడావిడి చేసి రూ.వేల కోట్లు కుమ్మరించి కొంత పూడిక తీసినా, ప్రయోజనం అంతంతే. కార్యకర్తలకు ప్రజాధనాన్ని ఫలహారంగా బిల్లుల రూపంలో పంచి రాజకీయ లబ్ధి పొందారే తప్ప, సాధారణ పేదలకు ఒరిగిందేమీ లేదు. దీంతో భూగర్భజలాలు అధ:పాతాళానికి పడిపోయాయి. అది వర్షాభావ పరిస్థితులు ఏర్పడి కరువుకు మార్గం సుగమమం చేస్తున్నది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల్లో పగుళ్లురావడం, సీపేజీలు ఏర్పడటంతో గత ఏడాది సెప్టెంబరులో చినుకుల పలకరింపు ఆశించినంతగా లేకపోవడం తెలిసిందే. చెరువులను చెర బట్టే అక్రమార్కులపై క్రిమినల్ కేసులు పెట్టి కఠినంగా శిక్షించకపోతే తప్పిదం సర్కారుదే అవుతుంది. తాజా నిర్ణయాల మూలంగా జలశయాల్లో పూడిక తీత వ్యవహారాన్ని చక్కబెట్టేందుకు వెళ్లారు. రాష్ట్ర సాగునీటి పారుదల శాఖ అధికారులు రాజస్థాన్లో అధ్యయనానికి వెళ్లారు. వచ్చిరాగానే తాగు, సాగునీటి వనరులను బాగుచేసి నీటిని ఒడిసిపట్టే ప్రాథమిక బాధ్యత వారితోపాటు సర్కారుది. ఈ గ్రహం మీద మాయాజాలం అంటూ ఉంటే, అది నీటిలోనే అనేది వేరేగా చెప్పాలా!

# శ్రామికుల ఆరోగ్యం, భద్రత యాజమాన్యాల బాధ్యతే..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

ఐక్యరాసమితికి చెందిన 'ప్రపంచ కార్మిక సంస్థ' సౌజన్యంతో ప్రతి ఏటా 28 ఏప్రిల్ రోజున 'ప్రపంచ విధి నిర్వహణలో భద్రత మరియు ఆరోగ్య దినం'తో పాటు 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' జరుపు కోవడం ఆనవాయితీగా వస్తున్నది. ఈ రోజున కార్య క్షేత్ర సమస్యలు, అనారోగ్య కారకాలు, ఎదురయ్యే ప్రమాదాలు, నివారణ మార్గాలు, ప్రాణ రక్షణ శిక్షణలు, ఆత్మ రక్షణ చర్యలు, గాయాలకు సత్వర చికిత్సలు, విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామికుల స్మారకార్థ కార్యక్రమాలు లాంటి పలు అంశాల పట్ల సంపూర్ణ అవగాహన కలిగేలా కార్యక్రమాలు చేపడతారు. 2003 నుంచి ఇలాంటి అత్యవసర కార్యక్రమాలను 'ప్రపంచ కార్మిక సంస్థ (వరల్డ్ లేబర్ ఆర్గనైజేషన్, ఐయల్ఓ)' ప్రతి ఏటా చేపడుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ప్రతి రోజు 6,300 మంది శ్రామికులు విధులు నిర్వహిస్తూ ప్రమాదంలో లేదా తీవ్ర వ్యాధులతో మరణిస్తుండగా, ఏడాదికి 2.3 మిలియన్ల ప్రాణాలొదులుతున్నారు. ఏడాదికి దాదాపు 317 మిలియన్ల ప్రమాదాలు నమోదు అవుతున్నాయి. క్షేత్ర సంబంధ ప్రమాదాలు, వ్యాధులను తగ్గించే సదుద్దేశంతో పలు దేశాలు అవసర చర్యలు చేపట్టాలని 2017లో ప్రపంచ కార్మిక సంస్థ విజ్ఞప్తి చేసింది. 2030 నాటికి ప్రపంచ సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు–17 సఫలం కావడానికి పేదరిక నిర్మూలన, భూగ్రహాన్ని కాపాడుకోవడం, ఆర్థిక ప్రగతి సాధనలకు చర్యలు చేపట్టాలి. 28 ఏప్రిల్ రోజున 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినం' కూడా జరుపుకోవడం పరిపాటిగా వస్తున్నది. 01 మే రోజున "కార్మిక దినం" జరుపుకోవడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్న సందర్భమిది.

**కార్మికుల ఆరోగ్య భద్రత యాజమాన్యాలదే:**

కోవిడ్ మహమ్మారి ప్రభంజనానికి ప్రభుత్వాలు, ఉద్యోగులు, శ్రామికులు, సాధారణ ప్రజానీకం అనేక సవాళ్ళను ఎదుర్కోవడంతో పాటు కార్యక్షేత్రంలో అసాధారణ అనారోగ్య పరిస్థితులను అనుభవించారు. వైరస్ సోకకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటూ ఉద్యోగ శ్రామిక వర్గాల ఆరోగ్య పరిరక్షణ, భద్రతలకు సంబంధించిన పలు సమగ్ర చర్యలు తీసుకోవలసిన కనీస బాధ్యత యాజమాన్యాల మీద ఉంది. కార్య క్షేత్రంలో పని చేస్తున్న సిబ్బంది సంపూర్ణ ఆరోగ్య, భద్రతలకు సంబంధించిన చర్యలు తీసుకోవడానికి 'నేషనల్ అక్యుపేషనల్ సేఫ్టీ అండ్ హెల్త్ సిస్టమ్'ను ఏర్పాటు చేసి కార్మిక, శ్రామిక, భద్రత, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన పలు మార్గనిర్దేశకాలు విడుదల చేస్తూ, పటిష్టంగా అమలు అయ్యేలా చూడాల్సిన కర్తవ్యం ప్రభుత్వ, యాజమాన్యాల మీద ఉన్నది. ఉద్యోగ శ్రామిక వర్గాలు అంకితభావంతో పని చేస్తేనే దేశ ఆర్థిక ప్రగతి రథం సక్రమంగా సాగుతుంది. విపత్కర పరిస్థితుల్లో అత్యవసర సేవలు, పారిశ్రామిక ప్రగతి కొనసాగేలా చూశారు. కరోనా అకాలంలో ఆరోగ్య పరిరక్షణ యజ్ఞంలో ప్రాణాలొడ్డి అమూల్య సేవలు అందిస్తున్న ఫ్రంట్ లైన్ వారియర్లను కాపాడుకోవలసిన కనీస బాధ్యత ప్రభుత్వాలతో పాటు మనందరి మీద ఉందని గుర్తించాం.

**శ్రామిక వర్గాల ఆత్మ స్థైర్యం కాపాడాలి:**

మన అపార మానవ సంపదనుల విపత్తుల నుంచి కాపాడుకుంటూ, ఆర్థిక పురోగమనాన్ని కొనసాగించాలి. ముఖ్యంగా ఉద్యోగ, శ్రామిక, కార్షక, కార్మిక వర్గాల మానసిక స్థైర్యాన్ని కాపాడాల్సి ఉంది. ప్రమాదాలను పసిగడుతూ, సంక్షోభాలను సమర్థవంతంగా ఎదుర్కొనే శిక్షణలు తీసుకుంటూ, ఆరోగ్య భద్రతలను కాపాడే వ్యవస్థలను ప్రతి సంస్థ/కార్యాలయం/పరిశ్రమ/వ్యాపార/వర్తక వర్గాలు వెంటనే నెలకొల్పాలి. క్షేత్ర స్థాయిలో జరిగే ప్రమాదాలను నివారించడం, వృత్తి సంబంధ వ్యాధులను అరికట్టడం, గాయపడిన వారికి సత్వర చికిత్సలు అందించడం, భవిష్యత్తు భద్రతా చర్యలను చేపట్టడం గూర్చిన అవగాహన చేపట్టాలి.

**శ్రామికుల శ్రేయస్సు ప్రధానం కావాలి:**

28 ఏప్రిల్ రోజున విధుల్లో ప్రాణాలర్పించిన శ్రామిక సోదరులకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించే వేదికగా 'ప్రపంచ కార్యక్షేత్రంలో భద్రత, ఆరోగ్య దినం–2024' ఉపయోగపడేలా కార్యక్రమాలను రూపొందించాలి. ఆధునిక శాస్త్రసాంకేతిక విప్లవం వల్ల ఉత్పన్నమైన నానో టెక్నాలజీ, బయోటెక్నాలజీ లాంటి ప్రక్రియలు క్షేత్రస్థాయిలో పలు ప్రమాదాలకు దారితీస్తున్నాయి. సిబ్బందిలో పెరిగిన పని భారం, ఉద్యోగాల్లో కోతతో పని ఒత్తిడి, పని క్షేత్రంలో శుచి శుభ్రత కొరవడడం లాంటి కారణాలతో ఆరోగ్యం గాల్లో దీపం అవుతున్నది. ఉద్యోగాలు, ఉపాధులు కోల్పోవడం/వేతనాల్లో కోతల వల్ల స్వయం ఉపాధులు/అవుట్ సోర్సింగ్/తాత్కాలిక కాంట్రాక్టులు పుట్టుకు రావడంతో క్షేత్రస్థాయి అనారోగ్యాలు/అభద్రతలు పెరిగాయి. రసాయన పరిశ్రమల్లో విధులు నిర్వహించే సిబ్బంది ఆరోగ్యం అతి ప్రమాదకరం అవుతున్నది. శ్రామికులే ప్రగతిరథ కందెనలని, శ్రామిక శక్తితోనే బహుముఖీన అభివృద్ధి సాధ్యపడుతుందని మరువరాదు.

విధి నిర్వహణలో ప్రమాదాలు, అకాల మరణాలు నివారించదగినవే. ప్రభుత్వాలు, స్వచ్ఛంధ సంస్థలు, పరిశ్రమల యాజమాన్యాలు, కార్మిక సంఘాలు, సభ్య సమాజం చేయి చేయి కలిపి ఆరోగ్య భారతాన్ని, సంపూర్ణ భద్రత వలయాలను నిర్మిద్దాం.

# ప్రవాస భారతీయులపై ప్రేమ లేని ప్రభుత్వాలు

ప్రతి ఏటా ఏప్రిల్ 28 న ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యాప్తంగా 'అంతర్జాతీయ కార్మికుల స్మారక దినోత్సవం' (ఇంటర్నేషనల్ వర్కర్స్ మెమోరియల్ డే) జరుపుకుంటారు. విధి నిర్వహణలో చనిపోయిన, గాయపడిన, వికలాంగులైన, అనారోగ్యానికి గురైన కార్మికుల స్మారకార్థం జరిపే ఈ కార్యక్రమాన్ని గత కొన్నేళ్లుగా తెలంగాణ గల్ఫ్ కార్మిక సంఘాలు ఈ సందర్భాన్ని 'గల్ఫ్ అమరుల దినోత్సవం' (గల్ఫ్ మార్టియర్స్ డే) గా నిర్వహిస్తున్నారు. దేశ సరిహద్దులు దాటి అరబ్ గల్ఫ్ దేశాలలో సేవలందిస్తున్న వలస కార్మికులు భారతదేశానికి అపారమైన విదేశీ మారకద్రవ్యం ఆర్జించి పెడుతున్నారు. దేశ సరిహద్దుల్లో సేవలందిస్తున్న భారత సైనికుల మాదిరిగా వలస కార్మికులు కూడా దేశాభివృద్ధికి పాటుపడుతున్నారు. గల్ఫ్ దేశాలకు వలస వెళ్లే వారు 95% ఒంటరిగానే వెళుతున్నారు. తక్కువ వేతనం వలన కుటుంబాన్ని వెంట తీసుకెళ్ళలేరు. కార్మికులు తమ భార్యా బిడ్డలను, తల్లి దండ్రులను, కుటుంబాన్ని, కన్న ఊరును, దేశాన్ని వదిలి విదేశాల్లో ఒంటరిగా జీవిస్తున్నారు. వారి కుటుంబ సభ్యులు కూడా ఎడబాటుతో బాధపడు తున్నారు.బతుకు తెరువు కోసం ఎడారి బాట పట్టిన 15 లక్షల మంది తెలంగాణ గల్ఫ్ వలస కార్మికుల, వారి కుటుంబాలవి దుర్భర జీవితాలు. వలస వెళ్లిన అభాగ్యులు ఎందరో వివిధ కారణాలలో గల్ఫ్ దేశాలలో అసువులు బాస్తున్నారు. ఆరు గల్ఫ్ దేశాలలో 89 లక్షల మంది భారతీయులు నివసిస్తుండగా ఇందులో సగటున రోజుకు పదిహేను మంది ఎన్నారైలు మృత్యువాత పడుతున్నారు. ఇంటర్నేషనల్ జర్నల్ ఆఫ్ కమ్యూనిటీ మెడిసిన్ అండ్ పబ్లిక్ హెల్త్ 2018లో విడుదల చేసిన నివేదిక ప్రకారం ఎన్నారైలు ఎక్కువగా హృదయ సంబంధిత సమస్యల కారణంగా మరణిస్తున్నారు. పగలు ఎండలో.. రాత్రి ఏసీ వాతావరణంలో నివసించడం, శారీరక, మానసిక ఒత్తిడి, జీవన శైలి, నిద్ర లేమి, ఆహారపు అలవాట్లు, స్మార్ట్ ఫోన్ అధిక వినియోగం, ఆరోగ్య రక్షణకు తగిన చర్యలు తీసుకోకపోవడం లాంటి కారణాలు ఆకస్మిక మరణాలకు కారణాలని కొందరి అభిప్రాయం.గల్ఫ్ దేశాల్లో భారతీయుల బలవన్మరణాలు పెరుగుతున్నాయి. మానసిక, వ్యక్తిగత సమస్యలు, అప్పులు, కలలు కల్లలవడం, పనిలో ఒత్తిడి, అధమ స్థాయిలో జీవన పరిస్థితులు, సరిఅయిన వేతనాలు లేకపోవడం, భౌతిక దోపిడీ, మోసం, ద్రవ్యోల్బణం, ప్రియమైన కుటుంబ సభ్యులకు దూరంగా ఉండటం, ఒంటరితనం, సమస్యలను భావాలను పంచుకోవడానికి ఒక సర్కిల్ లేకపోవడం, వైవాహిక జీవితానికి దూరం, నిరాశ, మద్యానికి బానిన అవడము లాంటి కారణాలతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు.2014 నుండి 2019 వరకు ఆరు సంవత్సరాల కాలంలో ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 33,930 మంది ప్రవాస భారతీయులు మృతి చెందారని ప్రభుత్వం 20 నవంబర్ 2019 న లోక్ సభకు తెలిపింది. ఆరేళ్లలో సౌదీ అరేబియా (15,022), యుఏఈ (9,473), కువైట్ (3,580), ఓమాన్ (3,009), ఖతార్ (1,611), బహరేన్ (1,235) మంది ఎన్నారైలు చనిపోయినట్లు రికార్డులు స్పష్టం చేస్తున్నాయి. విదేశాలలో ప్రమాదాల్లో మరణించిన భారతీయుల వివరాలను 3 డిసెంబర్ 2021 న ప్రభుత్వం లోక్ సభ లో వెల్లడించింది. గత మూడేళ్లలో 63 దేశాలలో 2,384 మంది ఎన్నారైలు ప్రమాదాలలో మృతి చెందారు. సౌదీ అరేబియా (683), యుఏఈ (370), కువైట్ (195), ఓమాన్ (94), ఖతార్ (60), బహరేన్ (44) ఆరు గల్ఫ్ దేశాలలో 1,446 మంది ప్రమాదాలలో మృతి చెందారు. ప్రపంచవ్యాప్తంగా జరిగిన భారతీయుల ప్రమాద మరణాలలో గల్ఫ్ లోనే 61 శాతం సంభవించాయి. ఇదిలా ఉండగా గత మూడేళ్లలో నేపాల్ (227), ఫిలిప్పీన్స్ (153), మలేసియా (76), సింగపూర్ (55) మంది ప్రమాదాల్లో మృతి చెందారు. విదేశాల్లో 468 ప్రమాద పరిహార కేసులు పెండింగ్ లో ఉన్నాయి. కువైట్ (142), ఓమాన్ (127), సౌదీ అరేబియా (85), ఖతార్ (41), యుఏఈ (24) కేసులు పెండింగ్ లో ఉన్నాయి. విదేశాలలో కోవిడ్ వలన 4,048 మంది ఎన్నారైలు మృతి చెందారని ప్రభుత్వం 3 డిసెంబర్ 2021 న లోక్ సభ కు తెలిపింది. సౌదీ అరేబియా (1,154), యుఏఈ (894), కువైట్ (668), ఓమాన్ (551), బహరేన్ (200), ఖతార్ (109) ఆరు అరబ్ గల్ఫ్ దేశాలలో 3,576 మంది కోవిడ్ తో చనిపోయారు. అన్ని దేశాల మొత్తం మరణాలలో పోలిస్తే గల్ఫ్ లోనే 88 శాతం మంది కోవిడ్ తో మృతి చెందారు. 2015 నుండి 2019 వరకు అయిదు సంవత్సరాల కాలంలో 125 దేశాలలో మృతి చెందిన 21,930 మంది మృతదేహాల శవపేటికలను భారత్ కు తెప్పించామని ప్రభుత్వం 5 ఫిబ్రవరి 2020 న లోక్ సభకు తెలిపింది. వీటిలో అత్యధికం గల్ఫ్ దేశాలలో సంభవించడం గమనార్హం.శంషాబాద్ విమానాశ్రయం పోలీస్ స్టేషన్ రికార్డుల ప్రకారం.. ప్రతి సంవత్సరం దాదాపు 200 శవపేటికలు గల్ఫ్ దేశాల నుండి తెలంగాణకు చేరుతున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన 2 జూన్ 2014 నుండి ఏప్రిల్ 2022 వరకు దాదాపు ఎనిమిదేళ్ల కాలంలో సుమారు 1,600 మంది తెలంగాణ వలస కార్మికుల శవపేటికలు రాష్ట్రానికి చేరుకున్నాయి. శవపేటికల కోసం నెలల తరబడి ఎదిరి చూడాల్సి వస్తున్నది. కొందరిని అక్కడే ఖననం చేస్తున్నారు. గల్ఫ్ దేశాల ఆసుపత్రుల మార్చురీ (శవాగారం) లలో వందలాది భారతీయుల మృతదేహాలు దిక్కులేక మగ్గుతున్నాయి.ఇదిలా ఉండగా... మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ. ఒక లక్ష చొప్పున ఎక్స్ గ్రేషియా (మృతధన సహాయం) ప్రకటిస్తూ 9 మే 2008 నాడు జీఓ నెం. 266 ను జారీ చేసింది. తర్వాతి కాలంలో గల్ఫ్ దేశాలలో వివిధ కారణాలతో చనిపోయిన పేద కార్మికులకు కూడా ఆర్థిక సహాయం చేయడం ప్రారంభమైంది. కొంత మందికి ఎక్స్ గ్రేషియా అందింది.

తెలంగాణ రాష్ట్రానికి చెందిన 15 లక్షల మంది కార్మికులు గల్ఫ్ దేశాలలో నివసిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ప్రవాస భారతీయుల పాత్ర ముఖ్యంగా... గల్ఫ్ దేశాలలోని వలస కార్మికుల పాత్ర మరువలేనిది. గల్ఫ్ బాధితులను ఆదుకోవడం కోసం ప్రభుత్వం 500 కోట్ల నిధులు ఏర్పాటు చేయాలని, గల్ఫ్ మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా చెల్లించాలని, ఎన్నారై పాలసీ (ప్రవాసీ విధానం) ఏర్పాటు చేయాలని, ఆరోగ్య బీమా, జీవిత బీమా, ప్రమాద బీమా, పెన్షన్ లాంటి సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టాలని గల్ఫ్ కార్మికులు డిమాండ్ చేస్తున్నారు.





రామ కిష్టయ్య సంగన భట్ల...

# వలస బాటలో యువత..

మన దేశంలో యువత పెరుగుదల రేటు శాతంకు, ఉపాధి అవకాశాల పెరుగుదల రేటుకు మధ్య చాలా వ్యత్యాసం ఉన్నది. అందువల్లే మన యువత విదేశీ బాట పట్టాల్సిన పరిస్థితి వస్తోంది.దీంతో యువతపై ఆధారపడవలసి వస్తున్న వృద్ధతరం భీతిల్లుతోంది. అందుకే యువతను మన దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేలా చేయడమే పరిష్కారం. ఏ ప్రభుత్వానికైనా యువతకు ఉద్యోగాల కల్పన, పని అవకాశాలు కల్పించడమే ప్రథమ ప్రాధాన్యతగా ఉండాలి. ప్రపంచ బ్యాంకు ప్రకారం భారతదేశం జనాభా నిధిని సద్వినియోగం చేసుకోవడం లేదు. పేరుకేమో యంగ్ ఇండియా అయితే, ఈ యంగ్ యువత విదేశాల పాలవుతున్నది. జనాభాలో యువత ఎక్కువగా ఉంటే జనాభా నిధి అని అంటారు. మనదేశంలో చాలామందికి భూమిగానీ, పెట్టుబడులు గానీ, స్థిరాస్తులు గానీ లేవు. 90 శాతం ప్రజలకు వారి శ్రమే వారి జీవనాధారం. అతి తక్కువ ఆదాయాలతో ఉద్యోగ భద్రత లాంటివి లేని అభద్రతాభావంతో బ్రతుకు లాగుతున్న యువత... ఈ దేశంలో మనకు ఏముందిలే, ఎక్కడికో పోయి బ్రతుకుదాములే అనుకుంటూ, ఈ దేశ ఉత్పత్తి ప్రక్రియలో తమను ఉపయోగించుకునే వారే లేరని తీవ్ర నిరాశతో ఉన్నది.2014 ఎన్నికల్లో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన మాట ఏమైందో గానీ ఉన్న ఉద్యోగాలు పోయాయి. మన దేశ జీడీపీలో కుటుంబాల అప్పులు 2022–2023లో 40 శాతానికి చేరుకున్నది. ప్రజల పొదుపు శాతం మాత్రం ఐదు శాతానికి పడిపోయింది. ఇంత తక్కువ స్థాయిలో పొదుపు ఉండడం గత 47 సంవత్సరాల కాలంలో ఎప్పుడు లేదని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తెలియజేస్తున్నది. 2011–12, 2019–20 మధ్య కాలంలో సగటున దేశ ప్రజల పొదుపు జీడీపీలో 7.6 శాతంగా ఉండేది. ప్రజల ఆదాయాలు క్రమంగా తగ్గిపోవడం వలన పెరుగుతున్న వినియోగ వ్యయం ఆదాయాల స్తబ్దత వలన మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు చుక్కలు అంటుతుండడం వలన పేదల వాటా జీడీపీలో క్రమంగా తగ్గిపోతున్నది. ఐక్యరాజ్యసమితి ఫుడ్ అండ్ అగ్రికల్చర్ ఆర్గనైజేషన్ వారి ప్రకారం 34 వంతు ప్రజలు పోషక ఆహార లోపంతో ఉన్నందువలన గత్యంతరం లేక మన పాలకులు 80 కోట్ల మందికి ఉచితంగా రేషన్ బియ్యం, 50 కోట్ల మందికి ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాల్సి వస్తోంది.

మన యువతకు మన దేశంలోనే ఉద్యోగాలు దొరకకపోవడం వల్లనే కదా విదేశాలకు పరుగులు తీస్తున్నారు. మన పాలకులు మాత్రం ఓట్ల కోసం కోట్లు కోట్లు అప్పులు చేసి ఉచితాలపై రాయితీలపై సబ్సిడీలపై వ్యయం చేస్తున్నారు ఐక్యరాజ్య సమితి ప్రపంచ వలస రిపోర్టు 2022 ప్రకారం 1990 నుండి 2020 వరకు మన దేశం నుంచి 1.80 కోట్ల మంది వలసపోయారు. 2020 నాటికి ఒక్క అమెరికాలోనే 27 లక్షల మంది మనవారు స్థిరపడ్డారు. అమెరికాలో 45 లక్షల మంది, 25 లక్షలు, సౌదీలో 34 లక్షల మంది భారతీయులు స్థిరపడ్డారు, వీరు అధికంగా ఆయిల్ నిక్షేపాలున్న యునైటెడ్ అరబ్ దేశాల్లో పనిచేస్తున్నారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ప్రకారం 3.2 కోట్ల మంది భారతీయులు విదేశాలకు వెళ్లిపోయి ఓవర్సీస్ ఇండియన్స్గా ఉన్నారు. ప్రతి సంవత్సరం 25 లక్షల మంది భారతీయులు విదేశాలకు వలస పోతున్నారు. ప్రపంచంలోనే ఇది అతిపెద్ద వలస అని చెప్పాల్సి ఉంటుంది. ఇలాంటప్పుడు దేశ ఆర్థిక అభివృద్ధి ఎలా జరుగుతుంది?సాధారణంగా తమ పిల్లలను బాగా చదివించగలిగితే తమ కుటుంబాలు బాగుపడతాయని తల్లిదండ్రులు భావిస్తారు. అయితే వారి ఆదాయ స్థాయి అంతంత మాత్రమే. అటువంటప్పుడు ప్రభుత్వాలే యువతకు కావలసిన సౌకర్యాలపై అంటే విద్య వైద్యం సాంకేతిక పరిజ్ఞానం తదితర వాటిపై ఖర్చుపెట్టి వీరిని దేశాభివృద్ధికి ఉపయోగించుకోవాలి. 2040 నాటికి మన జనాభాలో 59 శాతం మంది యువకులే ఉంటారు. మీరు మన దేశ అభివృద్ధికే కాకుండా ప్రపంచ దేశాల అభివృద్ధికి కూడా తోడ్పడుతూ, ప్రపంచానికే మెరిసే స్టార్స్ లాగా ఉంటారు. అయితే వారికి కావాల్సిన విద్య, వైద్య, ఆహారం తదితర వాటిపై ఖర్చు చేసే వారేరి. ఇండియా ఎంప్లాయిమెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం భారతదేశంలో పని చేసే వయసు వారు (15–59) 2011లో 61 శాతం ఉండగా 2021 నాటికి 64 శాతానికి పెరిగింది. మన యువతలో ప్రతి సంవత్సరం 8 మిలియన్ల మంది ఉద్యోగాల కోసం ఎగబడుతున్నారు. అయితే ఆర్థిక కార్యకలాపాలలో వీరి శాతం 2011లో 52 శాతంగా ఉండగా, 2021 నాటికి 37 శాతానికి పడిపోయింది. 2022 లో నిరుద్యోగ యువత మొత్తం నిరుద్యోగులలో 82.9 శాతం అని ఈ నివేదిక తెలియజేసింది.జనాభాలో పనిచేసే వయసులో ఉన్న వారి శాతం పెరుగుతుంటే యువశక్తి పెరుగుదలకు చిహ్నం. ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునేది దేశాన్ని మునుముందు నడిపించేది యువతే. అటువంటిది వారే నిరాశ నిస్పృహలతో పని పాట లేకుండా ఉంటే ఈ దేశానికి దిక్కెవరు? పాలకులు నిరుద్యోగ యువతను నిర్లక్ష్యం చేస్తున్నందున యువత జాతి నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. మన పాలకులు వ్యవహరించే విధానాల వలన కోట్లకొలది యువతీ యువకులు నిరాశ నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారు. దీనివల్ల కుటుంబం సమాజం దేశం అశాంతికి గురవుతోంది. యువతలో నూతన ఉత్సాహం నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించే అలాంటి విధాన కార్యక్రమాలు రూపొందించి చేపడితే, పాలకులు త్రికరణ శుద్ధిగా యువతీ యువకులను అధునాతన ప్రపంచంలో మమేకం చేయగలిగితే, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంతో కాలాన్ని మించిన వేగంతో యువత పరిగెత్తగలదు. డిగ్రీ, పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన యువత వ్యవసాయ కూలీలుగా పనిచేస్తున్న వైనం పాలకులు ఎందుకు పట్టించుకోవడం లేదో అర్థం కావడం లేదు. జనాభా నిధిగా ఉన్న యువతను మన దేశ ఆర్థిక అభివృద్ధిలో క్రియాశీలకంగా పాలుపంచుకునే విధంగా చేయనిదే ప్రపంచ దేశాలలో మనదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కావడం అసంభవం.

# మధ్యప్రాచ్యంలో మంటలు..

ఉక్రెయిన్, రష్యా యుద్ధం కొనసాగుతుండగానే, పాలస్తీనాపై హమాస్ ఉగ్రవాదుల దాడి, అందుకు ప్రతీకారంగా ఇజ్రాయిల్ సైన్యం పాలస్తీనా సామాన్య ప్రజలపై విరుచుకుపడడంతో మధ్య ఆసియా ప్రాంతం శాంతిభద్రతల సమస్యతో కొట్టుమిట్టాడుతోంది. ఇజ్రాయిల్పై ఇరాన్ క్షిపణులతో దాడి, ఇజ్రాయెల్ ప్రతి దాడి చేయడంతో మధ్య ప్రాచ్యంలో యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. సిరియా రాజధాని డెమోస్కస్లో ఇరాన్ రాయబార కార్యాలయంపై ఇజ్రాయిల్ దాడి చేసి, ఇరాన్కు చెందిన మిలిటరీ అధికారులను హతమార్చడంతో, 230 క్షిపణిలను ఇజ్రాయిల్పై ప్రయోగించి ప్రతీకారాన్ని తీర్చుకున్నది. అత్యున్నత ప్రమాణాలతో తీర్చిదిద్దిన ఇజ్రాయిల్ రక్షణ వ్యవస్థలకు అమెరికా, బ్రిటన్, ఫ్రాన్స్ దేశాల అందించిన రక్షణ వ్యవస్థలు తోడ్పడడంతో ఇరాన్ ఉపయోగించిన క్షిపణులను మధ్యలోనే ఇజ్రాయిల్ పేల్చేసింది. తమ దేశంపై ఇరాన్ దాడి చేసినందుకు ప్రతీకారం తప్పదని ఇజ్రాయిల్ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు ప్రకటించడం ప్రపంచాన్ని ఆందోళన కలిగించే విషయమే. అయితే, అమెరికా సహాయ సహకారాలు లేకుండా ఇజ్రాయిల్ ఇరాన్పై దాడి చేయదు. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని, ఇరాన్పై ఇజ్రాయిల్ చేసే దాడిలో అమెరికా పాల్గొంటే తాను ఇరాన్ వైపు ఉంటానని రష్యా ప్రకటించడం మరింత ఆందోళన కలిగించే విషయం. ఇజ్రాయిల్ అమెరికా కలిసి ప్రతి దాడి చేస్తాయనే ఉద్దేశంతోనే ఇరాన్ ముందుగానే అమెరికాతో ఈ విషయం ప్రస్తావించి, అమెరికా తటస్థంగా ఉండేటట్లు దౌత్య నీతిని ప్రదర్శించింది. ఈ విషయంలో రష్యాతో ఇరాన్ చర్చలు జరిపి, తమకు సహాయంగా ఉండాలని ముందుస్తు హామీని పొందింది. ఒకవేళ మధ్యప్రాచ్యంలో తన ఆర్థిక, రాజకీయ, రక్షణ ప్రయోజనాలకు భంగం వాటిల్లే పరిస్థితులు ఉద్భవిస్తే, అమెరికా మాటతప్పి, ఇజ్రాయిల్కు సహాయ సహకారాలు అందిస్తుంది. కానీ ఉక్రెయిన్తో తీవ్రంగా పోరు సలుపుతున్న రష్యా ఇరాన్కు సహాయంగా యుద్ధంలో దిగే పరిస్థితి కనిపించడం లేదు. ఇరాన్, ఇజ్రాయిల్ మధ్య నెలకొన్న సంఘర్షణలో గల్ఫ్ దేశాలు, ఇతర ముస్లిం దేశాలు ఇరాన్కు సహాయంగా నిలబడే ప్రసక్తే లేదు. హైతీ, హిజ్బుల్ మొజాహిద్దీన్ తీవ్రవాద గ్రూపులను ప్రోత్సహించి, ఐరోపా ఖండం నుండి వచ్చే షిప్పులను అటకాయించి, అంతర్జాతీయ వ్యాపారాన్ని అడ్డుకొని, ఇస్లామిక్ దేశాల్లో తన పలుకుబడిని పెంచుకోవాలని ఇరాన్ తలపోస్తున్నదని, ఇరానేతర ముస్లిం దేశాలు భావించడం ఇజ్రాయిల్కు ఒకింత లాభం చేకూర్చే విషయమే. పైగా ఇస్లాం ప్రపంచంలో షియా– సున్ని తెగల మధ్య పోరు ఎప్పటికీ కొనసాగుతూనే ఉంటుంది. ఇరాన్ షియా ముస్లిం ఆరాధన పద్ధతిలో ఉండే దేశం. టర్కీ, జోర్డాన్, ఈజిప్ట్ సౌదీ వంటి దేశాలు సున్ని ఆరాధనా పద్ధతులను అనుసరిస్తాయనేది గమనార్హం.

## కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి పెళ్లిరోజు వేడుకలు..



పరకాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): పరకాల పట్టణ బిఆర్ఎస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు శ్రీమతి శ్రీ గంటా కళావతి దంపతుల వివాహ మహోత్సవ కార్యక్రమంను కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి దంపతులు ఇరువురికి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పరకాల బిఆర్ఎస్ నాయకులు మహిళా మండలి సభ్యులు పరకాల మీడియా మిత్రులు గంట కళావతి దంపతులకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

## ఈ నెల 28న విజయ సంకల్ప ప్రజా గర్జన యాత్ర

### బిజెపి పార్లమెంట్ అభ్యర్థి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్కా రఘునందన్ రెడ్డి



నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి):భారతీయ జనతా పార్టీ పార్లమెంట్ నియోజకవర్గం విజయ సంకల్ప ప్రజా గర్జన యాత్ర ఈనెల 28 ఆదివారం ఉదయం 6 గంటలకు అచ్చంపేట అసెంబ్లీ సెగ్మెంట్ లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన మద్ది మడుగు శ్రీ వబ్బతి ఆంజనేయస్వామి దేవాలయంలో బీజేపీ పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థి పోతుగంటి భారత్ ప్రసాద్ పూజలు నిర్వహించి విజయ సంకల్ప ప్రజా గర్జనను స్థానిక ఎంపీ పోతుగంటి రాములు, బీసీ జాతీయ కమిషన్ మాజీ సభ్యులు బిజెపి సీనియర్ నాయకులు టీ. ఆచారి ప్రారంభిస్తారని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ జక్కా రఘునందన్ రెడ్డి శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు ఎలనేని సుధాకర్ రావు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కట్ట సుధాకర్ రెడ్డి వనపర్తి జెడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి తోపాటు పలువురు రాష్ట్ర నాయకులు పలువురు పాల్గొంటారు. మద్దిమడుగు నుండి ప్రారంభమయ్యే విజయ సంకల్ప ప్రజా గర్జన కార్యక్రమం మే 11 వరకు నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు గ్రామాలలో కొనసాగుతుందని అన్నారు ఈ యాత్ర కొనసాగే ప్రాంతాలలో బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు

## బీ ఆర్ ఎస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం ఏర్పాటు



ఖమ్మం ,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): ఈ రోజు ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ తుమ్మల నాగేశ్వరరావు హాజరై ప్రసంగించారు..

ఈ సందర్భం గా తుమ్మల మాట్లాడుతూ ఈ పార్లమెంటు ఎన్నికల్లో మన ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి శ్రీ రామసహాయం రఘురాం రెడ్డి నీ అదిత్యక మెజార్టీ ప్రజలు గెలిపించాలని ఆయన ఖమ్మం నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు..ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,జిల్లా అధ్యక్షులు పువ్వాలా దుర్గాప్రసాద్ , నగర అధ్యక్షులు జావెద్ ,రాయల నాగేశ్వరావు ,బాలసాని లక్ష్మీనారాయణ ,సాదు రమేష్ రెడ్డి ,గుత్తా వెంకటేశ్వరరావు,నల్లమల్ల వెంకటేశ్వరావు ,బాలగంగాధర్ తిలక్ , అబ్దుల్ రషీద్,దొబ్బల సౌజన్య,చావా నారాయణరావు, కార్పొరేటర్లు మలీదు జగన్ గారు,కమర్తపు మురళి,లకావత్ సైదులు, మలిదు వెంకటేశ్వర్లు,రావురి సైదుబాబు, కమతం రామకృష్ణ తదితర ముఖ్య నాయకులు డివిజన్ నాయకులు పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు...

## సివిల్స్ లో ర్యాంకర్ సాధించిన యశ్వంత్ నాయక్ ను అభినందించిన ఎంపీడీవో




వెల్దండ ఏప్రిల్ 27 (వుద యం ప్రతినిధి) మండల పరిధిలోని పోచమ్మ గడ్డకు తండాకు చెందిన వద్యా వత్ యశ్వంత్ నాయక్ ఇండియన్ సివిల్స్ లో 627 ర్యాంకు సాధించిన సందర్భంగా శనివారం తండాలో నిర్వహించిన అభినందన సభలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యపాల్ రెడ్డి మండల పంచాయతీ అధికారి మీ సునీత గారు పంచాయతీరాజ్ మినిస్ట్రీయల్ ఉద్యోగుల సంఘం నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షుడు తుమ్మల రేవంత్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి సురేందర్ రెడ్డి గిరి ఫయాజ్ శ్రీనివాస్ పాల్గొని యశ్వంత్ నాయక్ కు శాలువాలు కప్పి అభినందించారు

# ఓటమి భయంతోనే రిజర్వేషన్లపై కాంగ్రెస్ వక్రభ్యాసం

### బిజెపి జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్



నారాయణపేట జిల్లా ఏప్రిల్ 27( వుదయం ప్రతినిధి) రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ నాయకులు తప్పుడు ప్రచారం నిర్వహిస్తు ఓటమి భయంతో బిజెపి అగ్రనేతల మాటలను వక్రీకరిస్తున్నారు అని నారాయణపేట జిల్లా బిజెపి అధికార ప్రతినిధి రఘువీర్ యాదవ్ మండిపడ్డారు.బిజెపి అధినాయకుల మాటలను అడ్డదారి పట్టించి ఓటర్లను ఏ మార్చులానుకోడం కాంగ్రెస్ నాయకుల అవివెకానికి నిదర్శనమని అన్నారు.బిజెపి అగ్ర నాయకుడు కేంద్ర హోం శాఖ మంత్రి తెలంగాణలో పర్యటన సందర్భంగా రాజ్యాంగ విరుద్ధంగా గతంలో కాంగ్రెస్ అమలు చేసిన మతపర రిజర్వేషన్లను రద్దు చేస్తామని చెప్పారు కానీ దానిని వక్రీకరిస్తు రిజర్వేషన్ ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లను బిజెపి రద్దు చేయబోతుందని జిల్లాలో కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టి మాట్లాడడం చాలా విచారకరం అన్నారు.ఇపాటి వరకు ఏ వర్గానికి రిజర్వేషన్లు తగ్గించకుండా అగ్రవర్ణాల వారికి రిజర్వేషన్లు కేంద్ర ప్రభుత్వం ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేస్తున్నారని అన్నారు.దానిని గుర్తించి ఎస్సీలు బిజెపిని ఆదరిస్తున్నారన్న విషయాన్ని కాంగ్రెస్ గుర్తించుకోవాలి అన్నారు. కానీ ఉమ్మడి జిల్లా కేంద్రంలో ప్రెస్ మీట్ పెట్టిన వక్రభాష్యం చెబితే ప్రజలు నమ్మరని గాలి హర్షవర్ధన్ రెడ్డి తదితరులు గుర్తిస్తే మంచిదని అన్నారు. లేక పోతే దానికి తగు మూల్యం చెల్లించవలసి ఉంటుంది అని హెచ్చరించారు.. హిందూ సమాజంలో అణగారిన వర్గాలకు ముఖ్యంగా ఎస్సీ ఎస్టీ వర్గాలకు రాజ్యాంగ రూపొందించినప్పటి ఏర్పడిన రిజర్వేషన్లను ఏమాత్రం తగ్గించబోమని. వాటికి వాటి ప్రమాదం వచ్చే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగానికి వ్యతిరేకంగా మైనారిటీలకు ఇచ్చిన రిజర్వేషన్లు మాత్రమే ఎత్తివేస్తామని వచ్చే బిజెపి నాయకత్వం స్పష్టంగా ప్రజలకు చెప్పినది. మైనార్టీల ప్రయోజనాలను బిజెపి మాత్రమే సబ్కా సాథ్ సబ్కా వికాస్ సబ్ నినాదాలతో రక్షించబోతుందని, కాంగ్రెసు వారిని ఓటు బ్యాంకుగా మాత్రమే చూస్తుందని బిజెపి వారిని మిగతా అందరితో సమానంగా చూసి సమాన అవకాశాలను మాత్రము తప్పకుండా కలుగజేస్తుందని

## అధికారులు పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఎన్నికల విధులు నిర్వహించాలి ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్





మహబూబాబాద్, ,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): జిల్లా ప్రతినిధిమహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికలలోని (7) అసెంబ్లీ సెగ్మెంట్ లలో ఎటువంటి లోటుపాట్లు అవాంతరాలు, పెండింగ్ లేకుండా ఎన్నికలు సజావుగా జరిగేలా చూడాలని ఎన్నికల పరిశీలకులు రచిత్ రాజ్ అధికారులకు సూచించారు.శనివారం జిల్లా కలెక్టరేట్ లోని ప్రధాన సమావేశ మందిరంలో రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన ఎన్నికల అబ్జర్వర్లు రచిత్ రాజ్, చరణ్ జిత్ సింగ్, ఉమాకాంత దృపాటీ, మహబూబాబాద్ ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ తో కలిసి పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని 7 అసెంబ్లీ సెగ్మెంట్స్ ఎ. ఆర్.ఓ లతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పార్లమెంట్ పరిధిలోని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు తమ తమ నియోజక వర్గాల పోలింగ్ కేంద్రాల వివరాలు, మౌలిక సదుపాయాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల వివరాలు, హోమ్ ఓటింగ్, 12డి ఫారాల వివరాలు, సువిధ,సీ విజిల్, 1950 కాల్సెంటర్ కంప్లైంట్స్, డిస్పోస్, బందోబస్తు, నగదు, మద్యం, జప్తు ల వివరాలపై అబ్జర్వర్లకు వివరణ ఇచ్చారు.ఈ సందర్భంగా జనరల్ అబ్జర్వర్ రచిత్ రాజ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా అధికారులు, సిబ్బంది ఎటువంటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికలకు సంబంధించిన ప్రతి నివేదికలను, వివరాలను పూర్తి పారదర్శకంగా, ఖచ్చితత్వంతో ఉండేలా చూసుకోవాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని, ఏదైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు.పోలీస్ అబ్జర్వర్ చరణ్ జిత్ సింగ్ మాట్లాడుతూ సీ.విజిల్ లో ఏవైనా ఫిర్యాదులు పెండింగులో ఉంటే వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు, చెక్ పోస్ట్ ల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.వ్యయ పరిశీలకులు ఉమాకాంత దృపాటీ మాట్లాడుతూ ఎఫ్.ఎస్.టి, ఎస్.ఎస్.టి సిబ్బంది చెక్ పోస్టులలో ఎన్నికల కమిషన్ ఆదేశాలకనుగుణంగా పనిచేయాలని, చెక్ పోస్ట్ కేంద్రాల వద్ద వేసవికాలం దృష్ట్యా సరిపడా వాటర్, కుర్చీలు ఉండేలా చూసుకోవాలని, జప్తు చేసిన వాటి వివరాలను, నివేదికలను ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు.అనంతరం రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన అన్ని చర్యలు చేపట్టామని, పోలింగ్ కేంద్రాలలో మౌలిక అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక అధికారులతో అన్ని పనులు పూర్తి చేశామని, ఓటరు శాతం పెంపునకు నియోజకవర్గాల వారీగా ప్రత్యేక అవగాహన కార్యక్రమాలైన స్వీప్ రన్, రంగోళీ, ఓటరు ప్రచార రథం,18 సంవత్సరాలు నిండిన యువత ఓటు హక్కు వినియోగించుకునేందుకు వినూత్న అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, ఇతర నియోజకవర్గ జిల్లాల కలెక్టర్లు, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని చెక్ పోస్టులలో, పోలింగ్ కేంద్రాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు చిత్రా మిశ్రా, ప్రతీక్ జైన్, లెనిన్ వత్సల్ టొప్పో, శ్రీజ,ఎం.డేవిడ్, ఆర్డీఓ లు,అదనపు ఎస్పీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 138 వ మేడే ను జయప్రదం చేయండి

### –ఐఎఫ్ టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు పిలుపు



కొత్తగూడ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి ):138వ 'మే'డే ను జయప్రదం చేయాలని (ఐఎఫ్ టీయూ) ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు పిలుపునిచ్చారు.శనివారం రోజున మండలంలోని ముస్మి గ్రామం లో 138 వ "మేడే" ను జయప్రదం చేయాలనీ కోరుతూ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఐఎఫ్ టీయూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు మాట్లాడుతూ 138 వ మేడే ను గ్రామ గ్రామాన ప్రతి కార్మికులు అధిక సంఖ్యలో హాజరై ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఎన్నో త్యాగాలు, పోరాటాలు చేసి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, ఉపాధి హామి పథకం ను రద్దు చేయాలనీ చూస్తున్న బీజేపీ దాని మిత్రపక్షాలను ఓడించాలని,నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని, కార్మిక చట్టాల పునరుద్ధరణకై దేశంలోని బిజెపి ప్రభుత్వాన్ని ఓడించాలని దేశాన్ని రాజ్యాంగాన్ని ప్రజలను రక్షించుకోవాడానికి ఐక్య పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో ఐలబోయిన మహేందర్ సురేష్ గ్రామపంచాయతీ కార్మికులు సంజీవరావు జీవన్ లక్ష్మి ఉప్పమ్మ తదితరులు పాల్గొన్నారు

## బిజెపి పార్లమెంటరీ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపుకై ఇంటింటి ప్రచారం.



పరకాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ): పరకాల నియోజకవర్గ నడి కూడా మండలం వరికోల్ గ్రామంలో వరంగల్ పార్లమెంటు అభ్యర్థి అరూరి రమేష్ గెలుపుకై గ్రామంలో గడపగడపకూ డోర్ పోస్టర్ లతో ప్రచారం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కట్టగాని శ్రీకాంత్ గౌడ్ హాజరై ప్రచారంలో భాగంగా మాట్లాడుతూవరంగల్ పార్లమెంట్ స్థానం బిజెపి పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని బూత్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకానికి ప్రతి ఇంటికి చేరవేసేలా ప్రతి కార్యకర్త కంకణబద్ధంగా పనిచేయాలని సూచించారు. అలాగే ప్రతి బూతులో 370 ఓటు తగ్గకుండా, బిజెపికి 60 శాతం ఓట్లు వేయించే విధంగా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యాక్షులు కట్టగాని శ్రీకాంత్ గౌడ్ 7వ బూత్ తాళ్ళపెల్లి హరిక్రిష్ణ గౌడ్ , కో–ఆర్డినేటర్ బోల్ల చంద్రకుమార్, 5వ బూత్ జవాజి శ్రీకాంత్, గ్రామ శక్తికేంద్ర ఇంచార్జి జవాజి రమేష్, జవాజి రాజ్ కుమార్ బోల్ల అఖిల్ రాజు అదేపు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు..

## సి ఆర్ డి సంస్థ ఆధ్వర్యంలో భూపరీక్ష



నిర్మల్ జిల్లా తానూర్ మండలం. ఏప్రిల్ 27 (వుదయం విలేఖరి) లోని ఎల్వి గ్రామంలోసి అర్ఆ డీ సంస్థ ధ్వర్యంలో మట్టి పరీక్ష కొరకు రైతుల పొలం లోని మట్టిని సేకరించడం. జరిగింది.రసాయన ఎరువుల వాడకం విచ్చల విడిగా వాడటం వల్ల నేలలో పోషకల సమతుల్యత లోపిస్తుందని.పంటకు కావాల్సిన పోషకాలు మట్టిలో ఏవి ఉన్నావో తెలుసుకొవటం. కొరకు సి ఆర్ డి సంస్థ ద్వారా ఉచితంగా చేయించడం జరుగుతుందని ప్రతినిది దత్తు కాస చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎల్వి గ్రామ రైతులు సి ఆర్ డి సంస్థ ప్రతినిధి కాసా దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు.

ఖమ్మం ఏప్రిల్ 27( వుదయం ప్రతినిధి):బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎమ్మెల్సీ, జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిలుగా హాజరైన మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ , ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు , రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బీ ఆర్ ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు , ఆర్ జె సి కృష్ణ , కొండబాల కోటేశ్వర రావు , తదితరులు.ఈ సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పార్టీ జెండాను ఎగరవేశారు. జై తెలంగాణ.. జై బీ ఆర్ ఎస్ అంటు నినాదాలతో హోరెత్తించారు. అనంతరం తెలంగాణ తల్లి చిత్రపటానికి, ఆచార్య జయశంకర్ సార్ విగ్రహాన్నికి నాయకులు, శ్రేణులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈవేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తెలంగాణ ఉద్యమకారులు, అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## మట్టిలో మాణిక్యం పృథ్వీరాజ్.. జేఈఈ మెయిన్స్ ఫలితాలలో 316 ర్యాంక్..



రాయపర్తి ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): చదువుకు పేదరికం అడ్డు కాదని నిరూపించే విధంగా మట్టిలోని మాణిక్యం కొండా పృధ్వీరాజ్ జై మెయిన్స్ ఫలితాలలో 316ర్యాంకుసాధించిఅందరినిఆకట్టుకున్నాడు.వివరాల్లోకెళ్తే రాయపర్తి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కొండా భాస్కర్ కోమల దంపతుల కుమారుడు పృథ్వీరాజ్ హనుమకొండలోని శివాని జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ను పూర్తి చేసుకున్నాడు. ఎంపీసీబీ భాగంలో 1000 మార్కులకు గాను 980 మార్కులు సాధించి ఇంటర్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచాడు దీంతోపాటు చేయి మెయిన్స్ ఫలితాలలో 316 ర్యాంకు సాధించి అందరిని ఆకట్టుకున్నాడు. శివాని జూనియర్ కళాశాలలో జై ఫలితాలలో పృధ్వీరాజ్ కు అత్యున్నతమైన ర్యాంకు సాధించాడు. తన తండ్రి ఓ ప్రైవేట్ స్కూల్ బస్ డ్రైవర్ గా కష్టపడి తన కుమారుడు పృథ్వీరాజును చదివిస్తున్నాడు వారి కష్టానికి పృథ్వీరాజ్ జై మెయిన్స్ ఫలితాలలో ఉత్తమ ర్యాంకు సాధించి అందరిమన్ననలనుపొందుతున్నాడు. జై మెన్స్ ఫలితాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పృథ్వీరాజ్ కు శివాని జూనియర్ కళాశాల యాజమాన్యం అధ్యాపకులు అభినందనలు తెలియజేశారు పుట్టిన ఊరు కొత్తూరు గ్రామానికి చెందిన భాస్కర్ కుమారుడు పృథ్వీరాజ్ ను గ్రామస్తులు తల్లిదండ్రులు అభినందన తెలియజేశారు.భవిష్యత్తులో మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని పలువురు కోరుకుంటున్నారు..

## పార్లమెంటు ఎన్నికలలో డాక్టర్ మల్లురవిని గెలిపించాలి.

### యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము.



కొల్లాపూర్ ఏప్రిల్ 27 (వుద యం ప్రతినిధి) కోడేరుప్రాంత ప్రజల ఆశాజ్యోతి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ గత పది సంవత్సరాలుగా ప్రజాసేవకు ప్రజల సమస్యలపై పోరాటాలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి కి అండగా ఉంటూ పార్లమెంటు ఎన్నికల్లో ఆయనను గెలిపించాలని యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదెల రాము కోరారు శనివారం మండల కేంద్రంలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయం సాధించడం ఖాయమని ఇచ్చిన హామీలను అమలు చేసే బాధ్యత డాక్టర్ మల్లురవి తీసుకుంటారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం వల్ల అనేకమంది పేదలకు దక్కవలసిన సంక్షేమ పథకాలు దళారులకు చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ఆరు గ్యారంటీలను అమలు చేయడం జరుగుతుందని జిల్లాలో ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున కొన్ని పథకాలు ఆలస్యమయ్యాయని పార్లమెంటు ఎన్నికల్లో అనంతరం వాటిని కూడా అమలు చేస్తామని తెలిపారు. సుదీర్ఘ రాజకీయ అనుభవం పార్టీ అభివృద్ధికి నిరంతరం పనిచేసిన డాక్టర్ మల్లు రవి విజయంతో గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు ఈ కార్యక్రమంలో తాలూకా అధ్యక్షులు ఉదయ్ యాదవ్ మండల అధ్యక్షులు పుట్టా రాము వర్కింగ్ ప్రెసిడెంట్ కిరణ్ నాయకులు రాజు ఆది కిరణ్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికలు వేల మమ్మరంగా వాహనాల తనిఖీలు చేపట్టిన పోలీసులు

**నిబంధనలు ఉల్లంఘించితే చర్యలు తప్పవు**
**గూడూరు సీఐ. కె. బాబురావు**





కొత్తగూడ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి ):పార్లమెంట్ ఎన్నికలు సమిపిస్తున్న వేల నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తప్పవని గూడూరు సీఐ.కె. బాబురావు అన్నారు.శనివారం రోజున మండల కేంద్రం లో గూడూరు సీఐ కె. బాబురావు, కొత్తగూడ ఎస్సై వి. దిలీప్, గంగారం ఎస్సై బి. రవికుమార్ పోలీస్ బృందం ఆధ్వర్యంలో విస్తృతంగా వాహనాల తనిఖీ చేపట్టారు.ఎన్నికల కోడ్ అమలు నేపథ్యంలో పోలీసులు తనిఖీలను ముమ్మరం చేశారు. ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచారు. చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి 24 గంటల పాటు బందోబస్తు నిర్వహిస్తున్నారు. మండలంలో వాహనాల తనిఖీలను పోలీసులు మరింత ముమ్మరం చేశారు.ఈ సందర్భంగా గూడూరు సీఐ కె. బాబురావు మాట్లాడుతూ,పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కోడ్ అమలులో వున్నందునా తనిఖీలను ముమ్మరం చేస్తున్నామని ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం ఇతరత్రా తరలించే వారిపై నిఘాను పెంచామని చెక్‌పోస్టులను ఏర్పాటు చేసి బందోబస్తు నిర్వహిస్తున్నామని అన్నారు.నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేని వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని, నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండ వాహనాలు నడిపితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.నెంబర్ ప్లేట్, సరైన పత్రాలు లేకుండ పట్టుబడ్డ వాహనాలను సీజ్ చేసి వారిపై కేసులు నమోదు చేయడం జరిగిందని అన్నారు.వాహనాలు తనిఖీ చేస్తుండగా చేస్తుండగా ఎలాంటి ధ్రువపత్రములు లేకుండా ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనబడితే ఆపి తనిఖీ చేయగా తన బ్యాగులో ?1,37,700/- రూపాయలు దొరకడం జరిగిందనీ అట్టి వ్యక్తిని విచారించగా అతను రోడ్లకంటి.అనిల్ రెడ్డి /తండ్రి యాదవ రెడ్డి , 38 సంవత్సరములు ,వృత్తి వ్యాపారం, గ్రామం /ఎ%శీ%చగూడెం అని చెప్పడం జరిగిందనీ, పట్టుబడ్డ రూపాయలను పంచనామా చేసి ములుగు కలెక్ట్ గ్రీవెన్స్ సెల్ కి పంపించడం జరిగిందనీ తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడ, గంగారాం పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# తూనిక ఆకు సేకరణ ధర పెంపు

**-కాంట్రాక్టర్లకు,తునికాకూ రేటు పెంపుదల పోరాట కమిటీ లకు మధ్య కుదిరిన ఒప్పందం**



కొత్తగూడ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి ):తునికాకు సేకరణ ధర పెంపుదల కోసం కాంట్రాక్టర్లకు,పోరాట కమిటీ ప్రతినిధులకు మధ్య కొత్తగూడ మండల కేంద్రంలోని పాలడుగు క్రిష్ణ భవన్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో కాంట్రాక్టర్లకు-తునికాకు ధర పెంపుదల పోరాట కమిటీ నాయకులకు మధ్య చర్చలు జరిగి ఒప్పందం జరిగింది.1, 27-4-2024 సంవత్సరానికి తునికాకు సేకరణకు సంబంధించి శనివారం కొత్తగూడ మండల కేంద్రంలోని న్యూడెమోక్రసీ కార్యాలయంలో ప్రజలు, ప్రజాప్రతినిధుల సమక్షంలో తునికాకు సేకరణ రేటు పెంపుదల కమిటి - తునికాకు కాంట్రాక్టర్ల మధ్య చర్చలు జరిగి ఈ క్రింది ఒప్పందం కుదుర్చుకోవటం జరిగింది.2, 2023 వ సంవత్సరానికి 50 తునికాకుల కట్ట రేటు రూ.3-01 పైలు ఉండగా ఈ సంవత్సరం 0.02 పైసలు పెంచటం జరిగింది. ఈ సంఎవరం ప్రభుత్వరేటు కట్టకు 3.00 రూ.లు ఉండగా అదనంగా 3పైసలు పెంచి కట్టధర 3.03 పైసలు కూలీలకు చెల్లించే విధంగా ఒప్పందం జరిగింది.3, కల్లేదార్ల కమీషన్, హ్యాండ్లింగ్ చార్జిలు గత సంబరం అమలులోవున్న రూ-302.50 లకు అదనంగా 10% పెంచటం జరిగింది. అనగా ఈ సంవత్సరం రేటు 332.75 పైసలుగా నిర్ణయించుకోవటం జరిగింది.4. ఇందులో (332-75) కల్లేదారుల కమీషన్ 157, పల్టా, కుచ్చాలు 79.86 భర్తీకి రూ. 95.83 లుగా కేటాయించటం జరిగింది.5. తునికాకు సేకరణ సమయంలో ప్రమాదానికి గురైన వారికి కాంట్రాక్టర్స్ ప్రథమ చికిత్స చేయించాలి. మెరుగైన వైద్యం కోసం వాహన సదుపాయం కల్పించాలి .ఇన్సూరెన్స్ అమలు అయ్యేవిధంగా కాంట్రాక్టర్స్ మరియు ప్రతినిధులు కృషి చేయాలి.మర్రిగూడ ఏ,మర్రిగూడ బి ,పందెం ఏ , పందెం బి ,చింతగూడ ,కొత్తగూడ, పూనుగొండ్ల, 8 మట్టెవాడ యూనిట్లకు పై ఎగ్రిమెంట్ అమలు జరుగుతుంది.ఈ చర్చలలో కాంట్రాక్టర్ల ప్రతినిధులు గజ్జి కొమురెళ్ళి,చిట్టిబాబు,మల్లయ్య పోరాట కమిటీ తరపున సిపిఐ ఎం ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, జిల్లా నాయకులు బూర్క వెంకటయ్య, సూర్యం, తుడుం దెబ్బ నాయకులు బూర్క యాదగిరి, ఆగబోయిన రవి,సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి,సిపిఐ ఎం ఎల్ ప్రతిఘటన నాయకులు యస్కే సైదులుతో పాటు వివిధ పార్టీల, సంస్థల నాయకులు యాదగిరి యుగేందర్,పసునూరి రాజమల్లు,గజ్జి సోమయ్య, ఈరెళ్ళి మల్లేశం,సందీప్,మల్లెల రాము తదితరులు పాల్గొన్నారు.

# పోరాట వారసత్వం, త్యాగాల చరిత్ర కలిగిన న్యూడెమోక్రసీ అభ్యర్థి మోకాళ్ల మురళీ క్రిష్ణను గెలిపించండి

**-న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య**





కొత్తగూడ ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి ):ప్రజా పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని బొంద పెట్టడానికి నరేంద్ర మోడీ బిజెపి ప్రభుత్వం చూస్తున్నదని, ఉపాధి హామీ చట్టానికి బడ్జెట్లో ఈ పథకానికి నిధుల కోత కొనసాగిస్తున్నదని సిపిఐ ఎమ్మెల్ న్యూ డెమోక్రసీ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఈరోజు పాకాల కొత్తగూడా మండలం లడాయిగడ్డ సమీపంలో ఉపాధి హామీ పని స్థలం వద్ద కూలీలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. మోడీ ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేసయ చూస్తున్నదని, తమ మతోన్మాద ఫాసిస్టు విధానాలని అమలు చేస్తూ దేశాన్ని అతలాకుతలం చేస్తున్నదని ఆయన అన్నారు.పబ్లిక్ రంగాన్ని ప్రయివేటు పెట్టుబడిదారులకు తెగనమ్ముతూ దేశాన్ని అప్పులకుప్పగా మార్చిన బిజెపిని, దాని మిత్రులను ఈ ఎన్నికల్లో ఓడించాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పార్లమెంటు నియోజకవర్గ అభ్యర్థిగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తరఫున పోటీ చేస్తున్న మోకాళ్ళ మురళీకృష్ణను గెలిపించాలని ఆయన కోరారు. పోరాట వారసత్వం, త్యాగాల చరిత్ర కలిగిన న్యూడెమోక్రసీ పీడిత ప్రజల కోసం అనేక ఉద్యమాలు నిర్వహించిందని, లక్షలాది ఎకరాల పోడు భూముల సాధన తో పాటు ప్రజల జీవన విధానాల మెరుగుదల కోసం రాజీలేని పోరాటాలు చేసిందని ఆయన గుర్తు చేశారు. అలాంటి పోరాట చరిత్ర కలిగిన పార్టీ తరఫున పోటీ చేస్తున్న మురళీకృష్ణ ప్రజా ఉద్యమాలలో రాటుదేలిన వాడని, అనేక నిర్బంధాలను చిత్రహింసలను ఎదుర్కొని నిలబడ్డ కమ్యూనిస్టు నాయకుడని ఆయన అన్నారు. మురళీకృష్ణ కు ఓటు వేయడం ద్వారా ప్రజా ఉద్యమాలకు మద్దతును అందించాలని, పాలకవర్గాలచే కోల్పోతున్న పౌర హక్కులను పరిరక్షించుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యూ ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు ఏఐకేఎంఎస్ మండల నాయకులు పిట్టల దేవేందర్,పీవైఎల్ నాయకులు పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు..

# ప్రత్యేక పాలనలో పారిశుధ్యం అస్తవ్యస్తం

**-పరిశుభ్రత కనిపించని గ్రామాలు**
**-డ్రైనేజీల్లో మురుగు దుర్వాసన**
**-ఈగలు దోమలతో విష జ్వరాలు**
**-పట్టించుకోని ప్రత్యేక అధికారులు**





లింగాల ,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఐదు నెలలు గడుస్తున్నా గ్రామ మండల కేంద్రాల్లో ఆయా కాలనీలో ముళ్ళ పొదలు డ్రైనేజీలు మురుగు నిండి దుర్వాసనతో దోమలు ఈగలు ఇళ్లలోకి వ్యాపించి,వాటి ద్వారా ప్రజలకు మలేరియా టైఫాయిడ్ తదితర విష జ్వరాలతో ఆస్పత్రులకు వెళ్లాల్సిన దుస్థితి నెలకొందని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామ పట్టణాల్లో మురుగు చెత్త తదితర వాటిని తొలగించి, పారిశుధ్యనికి ప్రాముఖ్యత ఇచ్చింది. కానీ గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం నాలుగు నెలలు అయిపోయినందున,ఈ ప్రభుత్వం గ్రామాల్లో పారిశుధ్యన్ని,త్రాగునూరు విద్యుత్ తదితర మౌలిక వసతులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు గ్రామ మండలాల్లో ప్రత్యేక అధికారులను నియమించింది. గ్రామాల కార్యదర్శిలు,ప్రత్యేక అధికారులు సమన్వయం పాటించి పారిశుధ్యం త్రాగునీరు తదితర సమస్యలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ సమన్వయంగా ముందుకు వెళ్లాల్సిన బాధ్యత వారిపైన ఉంది. కానీ ఈ అధికారులు మాత్రం మౌలిక వసతుల పైన శ్రద్ధ చూపకపోవడం ఎంతవరకు సమంజసం అని ఆయా గ్రామాల ప్రజలు వాపోతున్నారు. లింగాల మండల కేంద్రంలో 14 వార్డు కాలనీలు ఉన్నాయి. ఈ కాలేజీలో చూసిన చెత్తాచెదారం,డ్రైనేజీల్లో మురుగుతూ నిండిపోవడంతో వాటి దుర్వాసన రోడ్డుపై ప్రక్కన నడిచి పాదాచారులకు ముక్కు మూసుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని వాపోతున్నారు. ముఖ్యంగా 12 13 వార్డు కాలనీలో డ్రైనేజీల్లో చట్టాచగారం పేరుకుపోవడంతో మురుగునీరు పారకుండా నిల్వ ఉండడంతో దుర్వాసన వెదజల్లుతుందని ఆయా కాలనీ ప్రజలు వాపోతున్నారు. అబ్బాయి పెల్లి దారిలో హనుమాన్ టెంపుల్ దగ్గర డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు,బాటిల్లతో నిండిపోవడంతో మురుగునీరు పూర్తిగా నిలిచిపోయిందని వాపోతున్నారు. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శులు సంబంధిత ప్రత్యేక అధికారులు వెంటనే స్పందించి డ్రైనేజీ కాలువలు మురుగు, చెత్త చెదారాన్ని తొలగించాల్సిన అవసరం ఉందని మండల ప్రజలు వాపోతున్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీ తో గెలిపించండి...

## : కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు







కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27,(వుదయం ప్రతినిధి ),పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమాన్ నుండి సప్తపది గార్డెన్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. బైక్ ర్యాలీలో మల్కాజ్గిరి నియోజికవర్గం కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ ఇన్చార్జి కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, స్థానిక మేయర్ కొలన్ నీలాగోపాల్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ గోపాల్ రెడ్డి, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు. అనంతరం సప్తపది గార్డెన్స్ లో నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి ఎన్నికల సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో మల్కాజ్ గిరి కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు .ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి అధ్యక్షులు కోలన్ రాజశేఖర్ రెడ్డి,సీనియర్ కాంగ్రెస్ నాయకులు , మైనారిటీ నాయకులు, ఎస్ సి సెల్ నాయకులు, ఎస్ టీ సెల్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, వివిధ సామాజిక వర్గాల నాయకులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలి





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి):పార్లమెంట్ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి కిరణ్ ఖరే అన్నారు.శనివారం జిల్లా పోలిసు కార్యాలయంలో జిల్లా పరిధిలోని డీఎస్పీలు, సిఐ లు, ఎసై లతో ఎస్పి నేర సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా మావోయిస్టు ప్రభావిత ప్రాంత గ్రామాల్లోని ప్రజలు నిర్భయంగా ఓటు వేసే వాతావరణం కల్పించాలని, ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని తెలిపారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీసులపై క్రమశిక్షణ చర్యలు తప్పవని పేర్కొన్నారు. అలాగే లాంగ్ పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలన్నారు. నేర విచారణలో జాప్యం వహిస్తే సహించేది లేదని తెలిపారు. ప్రతి కేసులో సమగ్ర దర్యాప్తును చేపట్టి నేరస్తులకు శిక్ష పడే విధంగా కృషి చేసి, భాదితులకు న్యాయం చేకూర్చాలని, గంజాయి లాంటి మత్తు పదార్థాలను రవాణా చేసే వారితో పాటు సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేసి కఠినంగా వ్యవహరించాలని తెలిపారు. జూదం, బెట్టింగు లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి ఆయా వ్యక్తులపై చట్ట ప్రకారం కేసుల నమోదు చేయాలని అన్నారు.సైబర్ క్రైమ్స్ బారిన పడకుండా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేసి ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. రౌడీషీటర్లు మరియు పాత నేరస్తుల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఏర్పాటు చేసుకుని వారికి కౌన్సిలింగ్ నిర్వహించాలని ఆదేశించారు. ప్రజా జీవనానికి ఇబ్బందులు కలిగించే విధంగా ప్రవర్తించే వ్యక్తుల పట్ల కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి, కాటారం, వర్టికల్, సైబర్ క్రైమ్ డీఎస్పీలు సంపత్ రావు, రామ్మోహన్ రెడ్డి నారాయణ నాయక్, సుభాష్ బాబు, జిల్లా పరిధిలోని సిఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# కాకతీయ ఐఏఎస్ అకాడమీ ఆధ్వర్యంలో ఉచిత సివిల్ సర్వీస్ శిక్షణ....

హైదరాబాద్,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): కాకతీయ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ ప్రముఖ పోటీ పరీక్షల నిపుణులు అమర్నాథ్ గారి ఆధ్వర్యంలో 50 మంది అన్ని వర్గాలకి చెందిన నిరుపేద విద్యార్థులకు ఉచిత శిక్షణ తరగతులు ఈనెల 29న ప్రారంభం కానున్నాయి.

కావున ఉమ్మడి నల్గొండ జిల్లా విద్యార్థిని విద్యార్థులు ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కాకతీయ ఐఏఎస్ అకాడమీ డైరెక్టర్ అమర్నాథ్ గారు అన్నారు.కావున జిల్లా లోని విద్యార్థులు అందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని అకాడమీ కోఆర్డినేటర్ డాక్టర్ మాడుగుల నరసింహ ఒక ప్రకటన లో తెలిపారు.మరింత సమాచారం కోసం 9160571483 ,9182399858 ఈ నెంబర్ కాల్ చేసి గాని నేరుగా ఆర్టీసీ క్రాస్ రోడ్ గాంధీనగర్ హైదరాబాద్ ఆఫీసుకు వచ్చి సంప్రదించగలరు.

# నేడే వరంగల్ లో మాజీ సీఎం కెసిఆర్ రోడ్ షో ను విజయవంతం చేయాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్**




రాయపర్తి ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):మండల బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో 39 గ్రామాల పార్టీ ఇంచార్జి లు, పార్టీ ముఖ్య నాయకులు ఈ సమీక్షా సమావేశం రాబోయే వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి మారేపల్లి సుధీర్ కుమార్ ఎన్నికల ప్రచారంలో భాగంగా నేడే సాయంత్రం 5:00 గంటలకు వరంగల్ లో మాజీ సీఎం కేసీఆర్ బస్సు యాత్ర రోడ్డు షో ఉన్నందున రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు రాయపర్తి మండలం నుండి భారీ ఎత్తున పార్టీ కార్యకర్తలు పాల్గొని కార్యక్రమంన్ని విజయవంతం చేయాలనీ సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో నియోజకవర్గం పార్టీ ఇంచార్జి లు మాజీ స్పీకర్ మధు సుధన్ చారి, వెంట్టు శ్రీనివాస్, రాయపర్తి మండల పార్టీ ఎన్నికల ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నర్సింహా నాయక్, ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, జిల్లా పార్టీ నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, మండల రైతు బంద్ అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షుడు ఎండీ నయీమ్, వివిధ గ్రామాల పార్టీ ఇంచార్జి లు, పార్టీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, కమిషనింగ్ రూం లను తనిఖీలు చేసి, భద్రత ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



వైరా ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి):::లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని వైరా సాంఘీక సంక్షేమ బాలికల పాఠశాల, జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన వైరా సెగ్నెంట్ ఇవిఎం స్ట్రాంగ్ రూం, కమీషనింగ్ రూం లను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోట్టే, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు తనిఖీ చేసి భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. తదనంతరం అధికారులకు తగు సూచనలు చేశారు.

## వాహనం ఢీకొని జింక మృతి



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ గ్రామ శివారులో రోడ్డు దాటుతుండగా ఎదురుగా వచ్చిన వాహనం ఢీకొని జింక మృతి చెందింది సంఘటన స్థలానికి అటవీ శాఖ అధికారులు చేరుకొని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు

## చింత చెట్టు పైనుండి పడి వ్యక్తి మృతి...



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో విలీన గ్రామమైన ఎకిన్ పూర్ గ్రామంలో శనివారం చింత చెట్టు పై నుండి పడి ఓ వ్యక్తి మృతి చెందాడు మృతుడి వయస్సు సుమారు 65 సంవత్సరాలు ఉంటుంది ఆయనకు ముగ్గురు కూతుళు ఒక కుమారుడు ఉన్నాడు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకుని మృతికి గల కారణాలను సేకరిస్తున్నారు వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది

## ఖమ్మం పార్లమెంట్ స్థానంలో నలుగురు అభ్యర్థుల నామినేషన్ పత్రాల తిరస్కరణ




ఖమ్మం, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి)::: లోక్ సభ సాధారణ ఎన్నికలలో 17-ఖమ్మం పార్లమెంటు స్థానంలో 4 గురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించడం జరిగిందని ఖమ్మం పార్లమెంట్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ శుక్రవారం తెలిపారు. నాల్గవ విడతలో పోలింగ్ జరుగనున్న ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గంలో ఏప్రిల్ 18 నుంచి ఏప్రిల్ 25 వరకు 45 మంది అభ్యర్థులు 72 సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారని రిటర్నింగ్ అధికారి తెలిపారు. ఏప్రిల్ 26న శుక్రవారం రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఖమ్మం పార్లమెంట్ స్థానానికి నమోదైన నామినేషన్ పత్రాలను పరిశీలించి భారత ఎన్నికల కమీషన్ నిర్దేశించిన నిబంధనల ప్రకారం అన్ని వివరాలు పూర్తిగా సమర్పించిన 41 మంది అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఆమోదించామని, వివరాలు అసంపూర్తిగా ఉండి, ఈసి నిబంధనలు పాటించని కారణంగా 4 గురు అభ్యర్థుల నామినేషన్ పత్రాలను తిరస్కరించినట్లు ఖమ్మం పార్లమెంటు ఎన్నికల రిటర్నింగ్ అధికారి వి.పి. గౌతమ్ తెలిపారు.

## ఎన్నికల నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు : కలెక్టర్ శశాంక

రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): ఎఆర్ఓలు,నోడల్ అధికారులు, పోలీసు అధికారులతో సమావేశమైన ఎలక్షన్ అబ్జర్వర్లు చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గ స్థానానికి ఎన్నికల నిర్వహణ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా పకడ్బందీ చర్యలు చేపట్టామని రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. లోక్ సభ ఎన్నికలను పురస్కరించుకుని చేవేళ్ళకు నియమితులైన ఎన్నికల సాధారణ పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా, వ్యయ పరిశీలకులు రాజీవ్ చావ్రా, పోలీస్ అబ్జర్వర్ రాజీవ్ చావ్రాలు శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో చేవేళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల కలెక్టర్లు, ఎఆర్ఓలు, పోలీస్ అధికారులు, నోడల్ ఆఫీసర్లతో భేటీ అయ్యారు. రిటర్నింగ్ అధికారి, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక, వికారాబాద్ కలెక్టర్ నారాయణరెడ్డి తదితరులు పరిశీలకులతో భేటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో ఎన్నికల నియమావళి అమలు, పోలింగ్, కౌంటింగ్ నిర్వహణకు చేపట్టిన చర్యల గురించి రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక అబ్జర్వర్లకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో రంగారెడ్డి జిల్లాలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ల, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలతో పాటు, వికారాబాద్ జిల్లాలోని పరిగి, వికారాబాద్, తాండూర్ అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయని వివరించారు. ఎన్నికల నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా అన్ని చర్యలు తీసుకున్నామని, సంబంధిత కమిటీలను నియమించి పకడ్బందీ పర్యవేక్షణ చేస్తున్నామని అన్నారు. అభ్యర్థులు, ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని లెక్కించేందుకు ఏర్పాటు చేసిన కమిటీలు ఇప్పటికే క్షేత్రస్థాయి నుండి అన్ని విధాలుగా పరిశీలన జరుపుతున్నాయని తెలిపారు. ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేయకుండా నగదు, మద్యం, ఇతర వస్తువుల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామన్నారు. ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు నిరంతరం సోదాలు నిర్వహిస్తున్నాయని, పట్టుబడిన నగదుకు సంబంధించి ఆధారాలు కలిగి ఉన్న వారికి గ్రీవెన్స్ కమిటీ ద్వారా పరిశీలన జరిపించి నగదును తిరిగి అందజేస్తున్నామని తెలిపారు. ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించేందుకు వీలుగా ఐడిఓసిలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని, సి.విజిల్, 1950 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా కూడా ఫిర్యాదులు వస్తున్నాయని అన్నారు. ఫిర్యాదులు అందిన వెంటనే ఎఫ్.ఎస్.టీ, ఎస్.ఎస్.టీ బృందాలు తక్షణం స్పందించేలా చర్యలు తీసుకున్నామని వివరించారు. ఈవీఎంల మొదటి ర్యాండమైజెషన్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పోలింగ్ సిబ్బందికి సైతం మొదటి విడత శిక్షణ తరగతులు పూర్తి చేశామని కలెక్టర్ తెలిపారు. మే 1, 2 వ తేదీలలో రెండవ దఫా శిక్షణ ఇవ్వడం జరుగుతుందని అన్నారు. సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు గుర్తించి అదనపు బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. అర్హులైన ఓటర్లు అందరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, 85 ఏళ్ళు పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు, దివ్యంగ ఓటర్లకు ముందస్తుగానే 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. ఇంటి నుండి ఓటు వేసేందుకు దరఖాస్తు చేసుకున్న వారి ఓటును సేకరించేందుకు వీలుగా పోలింగ్ బృందాలను నియమించామని, ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ స్నేహ, వికారాబాద్ అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, ఉమా హారతి, ఎఆర్ఓలు, నోడల్ అధికారులు, డిసిపిలు, పోలీసు అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ షోను విజయవంతం చేయాలి..

### చల్లా ధర్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే..



పరకాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా నెడు (ఆదివారం) రోజున హనుమకొండలో సాయంత్రం 05:00 గంటలకు లిరోడ్ షోలి కార్యక్రమం ఏర్పాటుచేయడం జరిగింది. ఈ రోడ్ షో కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి లిశ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావులి పాల్గొననున్నారు. కావున పరకాల నియోజకవర్గ పరకాల మున్సిపాలిటీపరకాల నడికూడ ఆత్మకూరు గీసుకొండ, దామెర సంగెం మరియు జి డబ్ల్యు ఎం సి 15,16,17 డివిజన్ల పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు,పార్టీ అభిమానులు సాయంత్రం 05:00 గంటలలోపు హనుమకొండ చౌరస్తాకి చేరుకొని రోడ్ షో కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు.

## మంథని నియోజకవర్గం లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి)మంథని నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు, శుక్రవారం రాత్రి మంథని మండలములోని సూరయ్యపల్లె గ్రామములో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ మౌనిక నూతన గృహ ప్రవేశానికి హాజరై, వారికి శుభాకాంక్షలు తెలిపారు అదే గ్రామంలో మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బండం రాజిరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు మరోవైపు,మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బండం రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆతుకూరి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహనికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి భరోసా ఇచ్చారు, శనివారం మంథాని పట్టణంలో పర్యటించిన మంత్రి మంథని పట్టణానికి చెందిన మంతెన రాకేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు, అక్బర్ ఖాన్ ,కట్కూ0 అశోక్, విన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేమనూరు శేఖర్ రెడ్డి, మంచినీళ్ల దుర్గయ్య, ఆక్రర్ ఖురేషి, మానేం మహేష్,గుడాల శ్రీనివాస్, కామెడీ శ్రీనివాస్ రెడ్డి,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

### గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన విద్యాసాగర్ రావు సంజయ్ దావ వసంత సురేష్

జగిత్యాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) భారత రాష్ట్ర సమితి పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం జగిత్యాల జిల్లా భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయంలో గులాబీ జెండాను ఆవిష్కరించి తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులు అర్పించిన కోరుట్ల నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు జగిత్యాల నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ యం సంజయ్ కుమార్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్ కేడీసీసీ జిల్లా మెంబర్ రాంచందర్ రావు భారత రాష్ట్ర సమితి పార్టీ జగిత్యాల పట్టణ అధ్యక్షులు గట్టు సతీష్ బీర్పూర్ మండల్ అధ్యక్షులు నారపాక రమేష్ స్థానిక కౌన్సిలర్ శ్రీలత రామ్ మోహన్ రావు పట్టణ ప్రధాన కార్యదర్శి ఆనందరావు నాయకులు సమిండ్ల శ్రీనివాస్



శ్రీరామ్ బిక్షపతి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

# కారు గెలుపుతోనే హక్కుల మనుగడ

### రోడ్ షో లో మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర రావు















నాగర్ కర్నూల్ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) రాబోయే పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపిస్తేనే హక్కుల సాధన సాధ్యమవుతుందని మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు అన్నారు శనివారం రాత్రి పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజయాన్ని బస్సు యాత్ర రోడ్ షో ఉయ్యాలవాడ గ్రామానికి చేరుకుంది ఈ సందర్భంగా వేలాదిమంది నాయకులు కార్యకర్తలు బస్సు యాత్రకు ఘన స్వాగతం పలికారు అనంతరం జిల్లా కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్ ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 14 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఉద్యమ సాగించి రాష్ట్రాన్ని సాధించుకున్నామని 10 సంవత్సరాల పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అధికారంలో ఉండి సస్యశ్యామలం చేయడంతో పాటు అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పథకాలను ప్రవేశపెట్టి వలసలను నివారించి సుభిక్ష పాలమూరు జిల్లాగా రూపొందించడం జరిగిందని వివరించారు. అడ్డగోలు హామీలతో ప్రజలను మోసం చేసి గత శాసనసభ ఎన్నికల్లో ఒకటిన్నర శాతం ఓట్ల తేడాతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలల పాటు దుర్మార్గపు పాలన సాగిస్తున్నారని గత ప్రభుత్వం అమలు చేసిన పథకాలను కూడా అమలు చేయకుండా ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా రేవంత్ రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం నిర్వహించేందుకు పార్లమెంటు ఎన్నికలలో విద్యావేత్త అయిన డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ ను గెలిపించవలసిన బాధ్యత పార్లమెంటు పరిధిలోని ప్రజలకు ఉందని అన్నారు. కాంగ్రెస్ దుర్మార్గపు పాలనలో రైతుబంధు అందడం లేదని మహిళలకు 2500 పంపిణీ లేదని రెండు లక్షల రుణమాఫీ లేదని విద్యార్థులకు స్కూటీ రాలేదని రైతు భరోసా బోగస్ గా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి మంత్రులు అబద్ధపు హామీలను ప్రకటిస్తూ ముందుకు సాగుతుందని ఐదు నెలల పాలనలో 225 మంది రైతులు విద్యుత్ కోత విద్యుత్ షాక్ తో పాటు పాముకాటుతో ఆర్థిక ఇబ్బందుల్లో ఆత్మహత్యలు చేసుకున్నారని మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల మెడలువంచేందుకు పార్లమెంట్ ఎన్నికలలో బిఆర్ఎస్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ ఈ రాష్ట్రానికి అక్కరకు రాని చుట్టమని ఇదేగా చేశారు పార్లమెంటు ఎన్నికల ముందు 100 హామీలు ఇచ్చి ఏ ఒక్కటి అమలు చేయలేదని పది సంవత్సరాల మోడీ పాలనలో సామాన్యుడి జీవితం విచ్ఛిన్నం అయ్యిందని మండిపడ్డారు. చట్ట ప్రకారం ప్రతి జిల్లాకు ఒక నవోదయ పాఠశాల మంజూరు చేయవలసి ఉండగా తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా ఒక్క నవోదయ పాఠశాలను కూడా మంజూరు చేయలేదని దేశంలో 157 మెడికల్ కళాశాలలో మంజూరు చేస్తే తెలంగాణకు ఒకటి కూడా మంజూరు చేయలేదని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హోదా కల్పించలేదని తనపై రైతు మోటార్లకు మీటర్లు పెట్టాలని ఒత్తిడి తెస్తే తెగించి మీటర్లు పెట్టేదేలేదని హెచ్చరించడం జరిగిందని తెలిపారు బేటీ పడవో, బేటీ బచావో అనే నినాదం కాగితాలకే పరిమితమైందని అన్నారు సబ్కా వికాస్ డిజిటల్ ఇండియా మేక్ ఇన్ ఇండియా వికాసతు భారత్ తెలంగాణ బుల్లెట్ ట్రైన్లు ఏమైనా ప్రశ్నించారు ఈ సభలో పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఎంతో ఉజ్వల ఉద్యోగ భవిష్యత్తు ఉన్నప్పటికీ ఈ ప్రాంతంలోని ప్రజలకు సేవలు అందించేందుకు రాజకీయాల్లోకి రావడం జరిగిందని తెలిపారు. ప్రజలంతా తనను నడిగడ్డ నుండి పార్లమెంటుకు పంపిస్తే ఈ ప్రాంత ప్రజల సమస్యలను పరిష్కరించడంతోపాటు నాగర్కర్నూల్ పార్లమెంటు నియోజకవర్గం ప్రపంచ పటంలో ఉండే విధంగా తీర్చి దిద్దుతానని హామీ ఇచ్చారు. పార్టీ శ్రేణులంతా కొదమసింహ సైనికుల్లా పనిచేసే పార్లమెంటుకు పంపించాలని కోరారు రాబోయే పార్లమెంటు ఎన్నికలు ఆశయానికి రేవంత్ రెడ్డి అహంకారానికి జరిగే ఎన్నికలుగా ఆయన అభివర్ణించారు పార్లమెంటులో నిరుద్యోగ సమస్యను రైతు కూలీల సమస్యలను విద్యార్థుల సమస్యలను అన్ని వర్గాల ప్రజల సమస్యలను ప్రస్తావించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు ఈ సభలో సీనియర్ నాయకులు మాజీ మంత్రి డాక్టర్ నాగం జనార్ధన్ రెడ్డి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మర్రి జనార్దన్ రెడ్డి బిరం హర్షవర్ధన్ రెడ్డి గువ్వల బాలరాజు జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేలు కృష్ణమోహన్ రెడ్డి విజయుడు పార్టీ ముఖ్య నేత చల్లా వెంకటరామిరెడ్డి తదితరులతో పాటు వేలాదిమంది నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఫిర్యాదులు, సూచనలకై పరిశీలకులను సంప్రదించవచ్చు

### రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక



రంగారెడ్డి జిల్లా ,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి):చేవెళ్ల పార్లమెంటు నియోజక వర్గం పరిధిలోని ఎన్నికల అంశాలకు సంబంధించి ప్రజలు, ప్రజాప్రతినిధులు, ఆయా పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల పరిశీలకులకు ఫిర్యాదులు, సూచనలు చేయవచ్చని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక సూచించారు. సాధారణ పరిశీలకులుగా రాజేందర్ కుమార్ కటారియా ఐఎఎస్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. చేవెళ్ల పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలోని ఎన్నికల సంబంధిత అంశాలపై ఫిర్యాదులు చేయదలచిన వారు జనరల్ అబ్జర్వర్ ను సెల్ నెంబర్ 7032666271 ద్వారా సంప్రదించవచ్చని, సూచించారు. అదేవిధంగా, పోలీసు పరిశీలకులుగా కాలు రామ్ రావత్, ఐపిఎస్ వ్యవహరిస్తున్నారని, సెల్ నెంబర్ 7032666272, ద్వారా సంప్రదించవచ్చని తెలిపారు. వ్యయ పరిశీలకులుగా, రాజీవ్ చావ్రా,ఐ.ఆర్.ఎస్, పి. సెంథిల్ కుమార్, ఐఆర్ఎస్, వ్యవహరిస్తున్నారని, రాజీవ్ చావ్రా సెల్ నెంబర్ 7032666274, పి. సెంథిల్ కుమార్ సెల్ నెంబర్ 7032666273 ద్వారా వ్యయ అబ్జర్వర్ లను సంప్రదించవవచ్చని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేంత వరకు అబ్జర్వర్లు పార్లమెంటు నియోజకవర్గంలో అందుబాటులో ఉండి ఎన్నికల సంబంధిత అంశాలను పరిశీలిస్తారని, సెలవు దినాలలో మినహాయించి మిగితా అన్ని రోజులలో నిర్ణీత సమయాలలో పరిశీలకులను సంప్రదించవచ్చని అన్నారు. ఎన్నికల పరిశీలకులకు స్వాగతం పలికిన కలెక్టర్ కాగా, పార్లమెంటు ఎన్నికల సందర్భంగా చేవెళ్ల లోక్ నభ నియోజకవర్గ సాధారణ ఎన్నికల పరిశీలకులు రాజేందర్ కుమార్ కటారియా ఐఎఎస్ పోలీస్ పరిశీలకులు కాలు రామ్ రావత్, ఐపిఎస్, వ్యయం పరిశీలకులు, రాజీవ్ చావ్రా,ఐ.ఆర్ఎస్ లకు రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్ శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ భవనమునకు చేరుకున్న అబ్జర్వకు పూల బొకేలు అందించి స్వాగతం పలికారు.

## ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని కలిసిన డా.కోట రాంబాబు



ఖమ్మం లోని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఖమ్మం జిల్లా పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రామసహాయం రఘురాం రెడ్డి ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు మధిర నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

# ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు...



కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో ఘనంగా జరిగాయి. జిల్లా కార్యాలయంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు పార్టీ పతాకాన్ని ఎగురవేసారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించి సుదీర్ఘ పోరాటం అనంతరం గమ్యాన్ని ముద్దాడిన తెలంగాణ రాష్ట్ర సమితి. ఇటీవల భారత రాష్ట్ర సమితిగా పేరు మార్చుకుని మరో వసంతంలోకి అడుగుపెట్టిందని, బిఅర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు అభిమానులకు, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే కేపి వివేకానంద, కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పోరేటర్లు, కౌన్సిలర్లు, డివిజన్ ప్రెసిడెంట్స్, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకురాలు, పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జెండా ఊపి కాంగ్రెస్ ప్రచార రథాల ప్రారంభం...

**- ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్**
**- కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ప్రచారం నిర్వహించే ప్రచార రథాలను కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సిఎస్ఆర్ ఫౌండేషన్ అధినేత చెన్నమనేని శ్రీనివాస్ రావు సారధ్యంలో ఏర్పాటు చేసిన ప్రచార రథాలను ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లు జెండా ఊపి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి ఎమ్మెల్యే అట్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు చెన్నమనేని శ్రీనివాస్ రావు జంగిలి వెంకటి కాటిపల్లి శ్రీనివాసరెడ్డి కొమిరెడ్డి లింగారెడ్డి కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు రిజ్వాన్ కౌన్సిలర్లు ఎంబరి నాగభూషణం వోర్తా లక్ష్మీనారాయణ పేస్ చైర్మన్ ఎలిశెట్టి ఎలిశెట్టి నాయకులు ఎంబెరి సత్యనారాయణ పుప్పాల ప్రభాకర్ కరుణాకర్ హమీద్ శోగ్రాభి అక్బర్ శివ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## బయ్యారం హైవే రోడ్డుపై అడ్డంగా పడిన చెట్టును తొలగించిన బయ్యారం ప్రెస్ క్లబ్ సభ్యులు





బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 27: బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు సంకపల్లి సుమన్ రెడ్డి ఆధ్వర్యంలో బయ్యారం–మహబూబాబాద్ ప్రధాన రహదారిపై పాకాల యేరు వద్ద భారీ వృక్షం ఆదివారం గాలి వాన బీభత్సానికి రోడ్డుకు అడ్డంగా పడటంతో దాన్ని ఇన్ని రోజులు గడుస్తున్న ఎవరు తొలగించలేదు, అది గమనించిన ప్రెస్ క్లబ్ సభ్యులు ఈరోజు స్వచ్ఛందంగా ఆ చెట్టును,చెట్టు కొమ్మలను తొలగించి రోడ్డుకు అడ్డం లేకుండా ట్రాఫిక్ ఇబ్బంది లేకుండా తొలగించడం జరిగింది,ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు నాయిని ఇంద్రారెడ్డి, మంద నవీన్,నీలారపు సంపత్,చంద్ర మౌళి తదితరులు పాల్గొన్నారు,ఈ సేవలను గుర్తించిన వాహనదారులు ప్రెస్ క్లబ్ సేవలను అభినందించారు.

## పోలీసుల తనిఖీలకు సహకరించిన మంత్రి శ్రీధర్ బాబు





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పోలీసులు నిర్వహించే తనిఖీల్లో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు పూర్తిగా సహకరించారు శుక్రవారం ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు హైదరాబాద్ నుండి మంథని ప్రాంతానికి వస్తున్న క్రమంలో పెద్దపెల్లి జిల్లా సరిహద్దుల్లోని దుబ్బపల్లి చెక్ పోస్ట్ వద్ద పోలీసులు మంత్రి శ్రీధర్ బాబు వాహనాన్ని ఆపి తనిఖీలు నిర్వహిస్తుండగా శ్రీధర్ బాబు పోలీసుల తనిఖీలకు పూర్తిగా సహకరించారు.

# నోటా అవసరం ఎందుకు వచ్చింది?



ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నచ్చకపోయినట్లు అయితే.. ఓటరు తన ఓటు వేయడానికి ఆసక్తి చూపడు. ఈ క్రమంలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా నోటా ఆప్షన్ తీసుకురావాలని కేంద్ర ఎన్నికల సంఘం 2009లో సుప్రీంకోర్టుకు తెలియజేసింది.

అనంతరం నోటాను ప్రవేశపెట్టాలని పౌర హక్కుల సంస్థ సుప్రీంకోర్టులో పిల్ దాఖలు చేసింది. సుప్రీంకోర్టు నోటా ఆప్షన్ను తీసుకురావాలని 2013లో తీర్పు చెప్పింది.

# బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గణనీయమైన అభివృద్ధి...

**- డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్,**
**- బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్.**





కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 27,(వుదయం ప్రతినిధి ),మల్కాజ్గిరి పార్లమెంట్ బిఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపుకై ఎమ్మెల్యే కేపీ వివేకానంద ఆదేశాల మేరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ 9, 10, 8వ డివిజన్ లో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, ఎన్ఎంసి బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్, కార్పొరేటర్లు రజిత రవికాంత్, మేకల వెంకటేష్, కాసాని సుధాకర్ ముదిరాజ్, రవి కిరణ్,జ్యోతి నర్సింహా రెడ్డి, పైడి మాధవి, సుజాత, బాలాజీ నాయక్, పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వాకర్స్, ఇంటింటి ప్రచారంలో పాల్గొని బీఆర్ఎస్ పార్టీ మల్కాజిగిరి ఎంపి అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డిని మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బిఅర్ఎస్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రవి కంత్, చంద్రగిరి సతీష్, చందు ముదిరాజ్, సంద్ర వెంకటేష్, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, నాయకులు గోపాల్ కృష్ణ ముదిరాజ్, దశరథ్, అజయ్ చౌదరి, స్వామి, దివాకర్ రెడ్డి, గౌస్, దూసకాంటి వెంకటేష్, కుమార్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు ప్రవీణ్, బైండ్ల నగేష్,మేకల మధుసూదన్, బొబ్బా శ్రీనివాస్, ఆవుల ఎల్లయ్య, స్టాలిన్ రెడ్డి, డివిజన్ మహిళా అధ్యక్షురాలు కృష్ణ మంజరి, మహిళా నాయకులు కల్పనా, రోజా, రాణి, యువకులు మెహబూబ్, ప్రవీణ్, ఉమా శంకర్, సన్నీ మార్నింగ్ వాకర్, అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సభా ప్రాంగణ పరిశీలన....

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు**



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణంలో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మే 1వ తేదీన జరగనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ వేదికను శనివారం ప్రభుత్వ విప్ ధర్మపురి నియోజకవర్గ శాసనసభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లతో కలిసి పరిశీలించారు కోరుట్ల పట్టణ శివారు పెద్ద గుండు సమీపాన గల ప్రభుత్వ పశు వైద్య కళాశాల ఎదురుగా జాతీయ రహదారి పక్కన గల మైదానంలో సభా వేదికను ఏర్పాటు చేయనున్నట్లు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా విలేకరులకు తెలిపారు నిజామాబాద్ పార్లమెంటు అభ్యర్థిగా ధర్మపురి అరవింద్ ఐదు సంవత్సరాల తన పదవీకాలంలో ఏ ఒక్క రోజైనా కోరుట్ల నియోజకవర్గ అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్ని నిధులు తీసుకువచ్చారో ఎలాంటి అభివృద్ధి చేశారో చెప్పాలన్నారు కేవలం దేవుని పేరు చెప్పి ఓట్లు అడగడం సరైనది కాదన్నారు దేవుడు గుడిలో ఉండాలి భక్తి గుండెల్లో ఉండాలని గత కొద్ది రోజుల క్రితం నిజామాబాద్ లో జరిగిన భారీ బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభాముఖంగా తెలియజేయడం జరిగిందన్నారు కావున ప్రతి ఒక్కరూ దేవుని పేరు చెప్పి ఓట్ల అడగడం మానివేయాలన్నారు మే 1న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభ ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై సభను విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు ఈకార్యక్రమంలో ప్రభుత్వ విప్ ధర్మపురి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువాడి కృష్ణారావు చెన్నమనేని శ్రీనివాస్ రావు జంగిలి వెంకటి తాటి పెల్లి శ్రీనివాస్ రెడ్డి కొమిరెడ్డి లింగారెడ్డి కోరుట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి యూత్ కాంగ్రెస్ కోరుట్ల పట్టణ అధ్యక్షుడు రిజ్వాన్ కౌన్సిలర్లు ఎంబేరి నాగభూషణం మోర్తాడ్ లక్ష్మీనారాయణ పేస్ చైర్మన్ రెడ్డి ఎలిశెట్టి భూమారెడ్డి నాయకులు ఎంబేరి సత్యనారాయణ పుప్పాల ప్రభాకర్ కర్ణాకర్ హమీద్ సోగ్రాభి అక్బర్ బలిజ శివ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మంథని నియోజకవర్గం లో పలు కార్యక్రమాలలో పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు





జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): మంథని నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఐటి శాఖ మంత్రి శ్రీధర్ బాబు పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు, శుక్రవారం రాత్రి మంథని మండలములోని సూరయ్యపల్లె గ్రామములో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు వ్యక్తిగత సహాయకులు ఆకుల చంద్రశేఖర్ మౌనిక నూతన గృహ ప్రవేశానికి హాజరై, వారికి శుభాకాంక్షలు తెలిపారు అదే గ్రామంలో మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బండం రాజిరెడ్డి కుమారుని వివాహ రిసెప్షన్ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలిపారు మరోవైపు,మహాదేవపూర్ మండలంలోని అన్నారం గ్రామ మాజీ సర్పంచ్ బండం రాజిరెడ్డి అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన ఆతుకూరి మల్లయ్య రోడ్డు ప్రమాదంలో మరణించగా వారి పార్థివ దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులనీ పరామర్శించి భరోసా ఇచ్చారు, శనివారం మంథని పట్టణంలో పర్యటించిన మంత్రి మంథని పట్టణానికి చెందిన మంతెన రాకేష్ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి మతిన్ ఖాన్, మహదేవపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎర్రవెల్లి విలాస్ రావు, అక్బర్ ఖాన్ ,కట్కూ0 అశోక్, విన్నపరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, వేమనూరు శేఖర్ రెడ్డి, మంచినీళ్ల దుర్గయ్య, అశ్రర్ ఖురేషి, మానేం మహేష్,గుడాల శ్రీనివాస్, కామెడీ శ్రీనివాస్ రెడ్డి,తోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



ఖానాపురం ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి: మండలంలోని ధర్మరావుపేట గ్రామ శివారు బాలుతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకుడు బానోతు వీరన్నలక్ష్మీ దంపతుల కుమార్తె వివాహ రిసెప్షన్ కు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి హాజరై నూతన వధూవరులు రమ్యరాజుపై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు మహాలక్ష్మి వెంకటనరసయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, నాయకులు మేడిద మల్లయ్య, మంగయ్యనాయక్, హరి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్, ఎన్నికల పరిశీలకులు



సత్తుపల్లి ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): లోకసభ సాధారణ ఎన్నికలను పురస్కరించుకుని శనివారం సత్తుపల్లి మండలం మేడిశెట్టివారిపాలెం క్రాస్ రోడ్ బి. గంగారం వద్ద ఏర్పాటుచేసిన ఇంటర్ స్టేట్ బోర్డర్ చెక్ పోస్ట్ ను ఎన్నికల సాధారణ పరిశీలకులు డా. సంజయ్ జి కోల్టే, ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ లు తనిఖీలు నిర్వహించారు. తదనంతరం అక్కడ విధి నిర్వహణ చేస్తున్న అధికారులకు తగు సూచనలు చేశారు.

## కెసిఆర్ రోడ్డు షో కు వాహనాలలో తరలిన, గులాబీ నేతలు



వెల్దండ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని ప్రచార నిమిత్తం నాగర్ కర్నూల్ లో శనివారం నిర్వహించిన బీ ఆర్ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి వెల్దండ మండల కేంద్రం నుండి మోహనాల్లో తరలి వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగర్ కర్నూల్ పార్లమెంట్ టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపు ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు బీ ఆర్ఎస్ నాయకులు కొమ్ము గోని వెంకటయ్య గౌడ్,, శేఖర్ ముదిరాజ్, చల్ల మధుసూదన్ రెడ్డి, జంగిలి నిరంజన్, జంగిలి యాదగిరి,, హనుమంతు నాయక్, తిరుమల్ రావు, ప్రసాద్, హనుమంతు, ధన్సింగ్,, తో పాటు గ్రామాల నాయకులు బీ ఆర్ఎస్ జిందాబాద్ అనుకుంటూ నినాదాలు ఇస్తూ మురళి వెళ్లారు

## కిసాన్ మోర్చా పార్లమెంట్ స్థాయి సమావేశం...



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) ఆర్మూర్ పట్టణ కేంద్రంలో శనివారం నిర్వహించిన నిజామాబాద్ పార్లమెంటు స్థాయి కిసాన్ మోర్చా సమావేశంలో పాల్గొన్న జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పార్టీ గెలుపు కోసం సైనికుల్లా కృషి చేయాలని అలాగే దేశంలో నరేంద్ర మోడీని మూడోసారి ప్రధానమంత్రి చేసి నిజామాబాద్ పార్లమెంటు భారతీయ జనతా పార్టీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ కమలం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని రైతులను కోరారు

## ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి: ఎంపీడీవో శశికళ



జన్నారం,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి) మండలంలోని ఉపాధి హామీ కూలీలకు అన్ని వసతులు కల్పించాలని ఎంపీడీవో శశికళ అన్నారు.శనివారం రోజున మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు,ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్ల లతో ఉపాధి హామీ పనులపై సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి పని జరిగే ప్రదేశంలో నీడ వసతి,మంచి నీటి వసతి మెడికల్ కిట్లను తప్పకుండా అందుబాటులో ఉంచాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో రెండు వందల మందికి తగ్గకుండా కూలీలతో పనులు చేయాలని ఆదేశించారు.ప్రతి గ్రామంలో తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలని,ఒకవేళ ఏమైనా సమస్య ఏర్పడితే వెంటనే ప్రత్యన్మాయ ఏర్పాట్ల ద్వారా తాగునీరు అందించాలని, ఆయా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ,నర్సరీ నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని పేర్కొన్నారు.అనంతరం వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో మెడికల్ కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ శశికళ,ఎంపిఓ రమేష్,ఏపీఓ రవీందర్,ఈసీ విలాస్,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు,టెక్నికల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## ఇంటి ఇంటి ప్రచారం విజయవంతం చేద్దాం

**– బీజేపీ జిల్లా అధ్యక్షులు రామచంద్రరెడ్డి**



గద్వాల ఏప్రిల్ 27 (వు దయం ప్రతినిధి): ఏప్రిల్ 28,29,30 న రాష్ట్రవ్యాప్తంగా ఇంటింటి ప్రచారం 2 వ విడత ప్రారంభమవుతుంది కావున జోగులాంబ గద్వాల జిల్లా లో పోలింగ్ బూత్ అధ్యక్షులు, కోఆర్డినేటర్లు, బి ఎల్ ఏ. ముగ్గురు కలిసి ప్రతి పోలింగ్ బూతులలో పెద్ద సంఖ్యలలో పాల్గొని ప్రతిరోజు ఉదయం 3 గంటలు, సాయంత్రం 3 గంటలు ప్రతి ఇంటికి తిరిగి ప్రధాని నరేంద్ర మోడీ ని మూడవసారి ప్రధాని గా, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ ని ఎంపీగా గెలిపిద్దామని జిల్లా అధ్యక్షుడు అన్నారు. కావున పోలింగ్ బూత్ అధ్యక్షుల నుండి రాష్ట్ర నాయకుల వరకు ప్రతి ఒక్కరు రేపు ఉదయం 8 గంటలకు ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మైనార్టీ మోర్చా అధ్యక్షులు అప్సర్ భాష, జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ ఎక్బోటే, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, అసెంబ్లీ పోటీ చేసిన అభ్యర్థి శివారెడ్డి, మండల అధ్యక్షులు నాగప్ప , జిల్లా కార్యవర్గ సభ్యులు వీరేశ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భీమవరం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం...

**– మంత్రి పొన్నం ప్రభాకర్...**
**– ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్...**
**– కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు...**

కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) భీమారం మండల కేంద్రంలో శనివారం కరీంనగర్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కు మద్దతుగా ప్రచారం నిర్వహించి అనంతరం విరామ సమయంలో రేణుక ఎల్లమ్మ తల్లి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు అనంతరం సరదాగా తాటి ముంజలు తింటూ గౌడ కులస్తులతో సరదాగా గడిపిన మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి వెలిచార రాజేందర్రావు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు గౌడ కులస్తులు తదితరులు పాల్గొన్నారు

# జిల్లాలో వచ్చే ఐదు రోజులు 45 డిగ్రీలకు ఉష్ణోగ్రతలు

**– ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్**



గద్వాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): జిల్లాలో వచ్చే ఐదు రోజులు తీవ్రమైన వడగాలులతో పాటు ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయిలో 45 డిగ్రీలకు చేరుకునే ప్రమాదం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు అవసరమైతే తప్ప ఎండలో బయటకు వెళ్ళరాదు అన్నారు. అత్యవసరంగా వెళ్లాల్సి వస్తే తలకు టోపీలు, రుమాలు పెట్టుకోవాలని, గొడుగులు సైతం వినియోగించాలన్నారు. శరీరంలో నీటి శాతం తగ్గకుండా రోజుకు కనీసం ప్రతి ఒక్కరూ ఐదు లీటర్ల మంచినీటిని తాగాలని సూచించారు. వేసవిలో అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయకూడదని, ఒకవేళ వెళ్లాల్సి వచ్చిన తెల్లవారుజామున బయలుదేరేలా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. నలుపు, ముదురు రంగు, మందంగా ఉండే దుస్తులు కాకుండా తెలుపు, లేత రంగు, వదులుగా ఉండే దుస్తులు ధరించాలి అన్నారు. కాఫీలు, టీలను ఎక్కువ వేడి సమయంలో తాగరాదని, మజ్జిగ, కొబ్బరి బోండాలు తాగడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని తెలిపారు. చిన్నారులు ఎండలో ఆడుకోవడానికి వెళ్లకుండా తల్లిదండ్రులు వారిని కనిపెట్టుకొని ఉండాలన్నారు. ఎవరైనా వడదెబ్బకు గురైతే వారి శరీరాన్ని చల్లటి తడిగుడ్డతో శరీర ఉష్ణోగ్రత 101 డిగ్రీల కంటే తక్కువ స్థాయికి వచ్చేవరకు తుడుస్తూ ఉండాలన్నారు. వడదెబ్బకు గురైన వారిని చికిత్స నిమిత్తం సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని పేర్కొన్నారు. వీరికి చికిత్స అందించేందుకు అవసరమైన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది అప్రమత్తంగా ఉండేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఉపాధి హామీ పనులకు వెళ్లే కూలీలకు నీడ కల్పించడమే కాక తాగునీరు, ప్రథమ చికిత్స కి ట్లు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. వృద్ధులు ఎండతో ఇబ్బంది పడకుండా నీడ పట్టునే ఉండేలా చూసుకోవాలని వివరించారు.

# 114 క్వింటాల పిడిఎస్ రైస్ ను పట్టుకున్న శాంతి నగర్ పోలీసులు



గద్వాల ఏప్రిల్27 (వుదయం ప్రతినిధి): శాంతి నగర్ పట్టణము లో ఒక ఇంట్లో అక్రమంగా పి డి ఎస్. బియ్యం నిల్వ ఉంచినట్లు పోలీస్ లకు నమ్మదగిన సమచారం రాగ శాంతి నగర్ పోలీసులు రైడ్ చేసి 221 సంచులలో 114 క్వింటాల (62 క్వింటాలు రైస్ , 52 క్వింటాలు నూకలు ) పిడిఎస్. రైస్ ను గుర్తించి సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. శాంతి నగర్ పట్టణము లోని కోయిల దిన్నే రోడ్డు నందు ఒక ఇంట్లో ప్రభుత్వం పేదలకు పంచే పి డి ఎస్. బియ్యం ఉన్నట్లు నమ్మదగిన సమచారం రాగా శాంతి నగర్ సి. ఐ. కె. ఎస్ రత్నం ఆధ్వర్యంలో ఎస్సై సంతోష్ తన సిబ్బంది తో కలిసి ఆ ఇంటి పై రైడ్ చేసి పి డి ఎస్. బియ్యం ను గుర్తించడం జరిగింది. వాటిని పరిశీలించగా 117 సంచులలో 62 క్వింటాలు పి డి ఎస్. బియ్యం ను, 104 సంచులలో 52 క్వింటాల పి డి ఎస్. బియ్యం నూకలు (మొత్తం 221 సంచులు, 114 క్వింటాలు) ఉన్నట్లు గుర్తించి ఇంటి యజమాని తెలుగు భాస్కర్ తండ్రి లేట్ ఆంజనేయులు, వయస్సు -38 సం "లు, వృత్తి- పిండి గిర్ని శాంతి నగర్ గా గుర్తించి అట్టి రైస్ ను సీజ్ చేసి నిందితుడి పై శాంతి నగర్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో పిడిఎస్ రైస్ అక్రమ రవాణా పై పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో నిఘా ఉంచడం జరిగిందని, పి డి ఎస్. రైస్ అక్రమ రవాణా నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతో పాటు అందుకు కారణమైన వారి పై కఠిన చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. అలాగే ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకెళ్లారాధని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.

## కాంగ్రెస్,బిజెపి అభ్యర్థుల గెలుపుకు పరోక్షంగా ఆర్ఎస్పీ మద్దతు

**– అందుకే బీఎస్పీ పై భౌతిక దాడులు**
**– బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు ఆకేపోగు రాంబాబు.**



అలంపూర్ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్,బిజెపి అభ్యర్థుల గెలుపుకు పరోక్షంగా ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ మద్దతు ఇస్తున్నారని బహుజన్ సమాజ్ పార్టీ జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఆకేపోగు రాంబాబు అన్నారు. శనివారం ఇటిక్యాల మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చౌరస్తాలో ఆయన ముఖ్య నాయకులతో కలిసి మాట్లాడారు. బహుజన్ సమాజ్ పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి బీసమొల్లా యెసేపు నామినేషన్ తిరస్కరణ చేయడానికి చివరి నిమిషం వరకు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆయన అనుచరులు ప్రయత్నించారని విమర్శించారు. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ కంటే ఎక్కువగా నియంతలా ప్రవీణ్ కుమార్ వ్యవహరిస్తున్నారని అన్నారు. చిల్లర రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. మీకు చేతనైతే ప్రజాక్షేత్రంలో పోరాడాలన్నారు. ప్రజాక్షేత్రంలో పోరాడే ధైర్యం లేక బహుజన్ సమాజ్ పార్టీపై భౌతిక దాడులు చేస్తున్నారని తీవ్రంగా మండిపడ్డారు. మహనీయుల ఆశయాలకు అనుగుణంగా ఏర్పడిన పార్టీని రాష్ట్రంలో లేకుండా చేయడమే ప్రవీణ్ కుమార్ ఏకైక లక్ష్యమని అన్నారు. కాంగ్రెస్,బిజెపి అభ్యర్థుల నామినేషన్ తిరస్కరణ చేయడానికి ప్రవీణ్ ఎందుకు ప్రయత్నించ లేదని ప్రశ్నించారు. ప్రవీణ్ అండ్ కో బ్యాచ్ ని ఎదిరించి నాగర్ కర్నూల్ పార్లమెంటులో ఏనుగు గుర్తు ఉండేటట్లు పార్టీ నాయకులు కృషి చేయడం జరిగిందన్నారు. పార్టీ అభ్యర్థికి మద్దతు తెలుపుతూ పార్లమెంటు ఎన్నికల్లో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసన్న, రంజిత్ కుమార్, కోళ్ల శంకర్, రంగన్న, హానోక్, నల్లన్న, పెంటన్న, ఎసన్న, బోయ కృష్ణయ్య, బోయ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా మెప్మా ఆర్పీలతో స్వీప్ కార్యక్రమం పై అవగాహన సదస్సు

**– మున్సిపల్ కమిషనర్ నరసింహ.**



పరకాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): పురపాలక సంఘం పరకాల యందు స్వీప్ కార్యాక్రమము పై మెప్మా ఆర్.పి.లతో మున్సిపల్ కమిషనర్ కె.నరసింహ తో అవగాహన కార్యాక్రము ఏర్పాటు చేయడం జరిగినది. మే 13తేదిన సోమ వారం రోజున పోలింగ్ ఉన్నందున లోక్ సభ ఎన్నికలలో భాగంగా పరకాల పట్టణ ప్రజలందరు తమ యొక్క ఓటు హక్కును ప్రతి ఒక్కరు వినియోగించుకునే విధంగా పరకాల పట్టణంలోని 22 వార్డులలో ఏప్రిల్ 29వ తేదీ సోమ వారం నుండి మే 4వ తేదీ శని వారం వరకు స్వయం సహాయక సంఘాల సభ్యులకు ఓటింగ్ శాతాన్ని పెంచే విధంగా స్వీప్ గురించి అవగాహణ కార్యాక్రమం ఏర్పాటు చేసి ఓటు కలిగిన ప్రతి ఒక్కరూ వారి యొక్క ఓటును వినియోగించుకునే విధంగా అవగాహన కల్పించాలని ఆర్.పి.లకు సూచనలు జారీ చేసినారు. పట్టణ ప్రజలందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొనే క్రమంలో పోల్ డే రోజున పోలింగ్ కేంద్రాల వద్ద ఓటరు మహాశయులు సేద తీరే విధంగా వారికి నీడను కల్పించడము, మంచి నీటి వసతులు ఏర్పాటు చేయడం, వృద్ధులకు, విభిన్న ప్రతిభావంతులకు, గర్భిని స్త్రీలకు వీల్ చైర్లను అందుబాటులో ఉంచి వారి సహాయర్థం వాలంటీర్లను ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టడం జరుగుతుంది

## తెలంగాణ గొంతుకై.. ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటాం

**– ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి**



గద్వాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): 2001లో ఉన్న శూన్యం లాంటి వాతావరణంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం బీఆర్ఎస్ను కేసీఆర్ ఏర్పాటు చేశారని టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ నడిపిన తెలంగాణ ఉద్యమం దేశంలోని అనేక రాష్ట్రాలకు, పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో ప్రజాస్వామిక ఉద్యమాలకు ఒక దిక్సూచిగా, ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో తెలంగాణ తల్లికి నివాళులర్పించి అనంతరం ఎమ్మెల్యే జెండా ఆవిష్కరణ చేసారు. అనంతరం అయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల సహకారంతోనే రాష్ట్రం సహకారమయిందని, పార్టీ తరపున ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేమన్నారు. సమైక్యవాద శక్తుల కుట్రలను ఛేదించి తెలంగాణ ప్రజల గొంతుకను అన్ని చట్టసభల్లో టీఆర్ఎస్ (బీఆర్ఎస్) వినిపించిందని అన్నారు. సాధించుకున్న తెలంగాణకు సరైన నాయకత్వం కేసీఆర్దే అని 2014లో తమ పార్టీకి ప్రజలు అవకాశం ఇచ్చారని తెలిపారు. తొమ్మిదిన్నర సంవత్సరాల పరిపాలనలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు, అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేశామని వెల్లడించారు. తెలంగాణలో సాధించిన ప్రగతిని ఇతర ప్రాంతాలకు విస్తరించాలన్న ఒక సదుద్దేశంతో పార్టీ పేరును భారత రాష్ట్ర సమితిగా మార్చి జాతీయ పార్టీగా రూపాంతరం చెందిందని తెలిపారు. మహారాష్ట్ర, కర్ణాటక, ఒరిస్సా వంటి రాష్ట్రాల్లో బీఆర్ఎస్కు అద్భుతమైన స్పందన లభించిందని వెల్లడించారు. అయితే దురదృష్టవశాత్తు తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అనుకూల ఫలితాలు రాలేదని తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ తలపెట్టిన ఏ పనినైనా వదలకుండా ముందుకు తీసుకుపోయిన చరిత్ర గత రెండున్నర దశాబ్దాలలో ప్రజలందరికీ తెలుసన్నారు. బోధించు, సమీకరించు, పోరాడు అనే అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ఒంటపట్టించుకుని ముందుకు నడుస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలందరికీ, తమకు మద్దతుగా నిలబడిన తెలంగాణ ప్రజలందరికీ ధన్యవాదాలు తెలిపారు. విజయాలకు పొంగిపోము, అపజయాలకు కృంగిపోమనేలా తమ ప్రస్థానం సాగుతుందని, భవిష్యత్తులోనూ ప్రజల కోసం మాట్లాడుతూనే ఉంటాం.. కొట్లాడుతూనే ఉంటామని స్పష్టం చేశారు. తెలంగాణకు ఒక గొంతుక ఉండటం అవసరమని, తెలంగాణకంటూ ఉన్న ఒక ఇంటి పార్టీ బీఆర్ఎస్ అని వెల్లడించారు. తెలంగాణకు స్వీయ రాజకీయ అస్తిత్వమే శ్రీరామరక్ష అన్న జయశంకర్ సార్ మాటలు ఎప్పటికీ వాస్తవంగా నిలుస్తాయన్నారు. తెలంగాణ ప్రజల కోసం, వారి ఆకాంక్షల కోసం పోరాడిన గులాబీ దండుకు, ప్రాణాలు అర్పించి తెలంగాణ ఉద్యమం కోసం పోరాడిన వందలాదిమంది తెలంగాణ అమరవీరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరికీ రుణపడి ఉంటామని, కేసీఆర్ చూపిస్తున్న బాటలో మరోసారి పూనరంకితం అవుతామని ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి : మోత్కూర్ మండల కేంద్రంలో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేసిన మండల పార్టీ అధ్యక్షులు పొన్నె బోయిన రమేష్. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ లు కొణతం యాకూబ్ రెడ్డి తీపిరెడ్డిమెగా రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి గిరగాని శ్రీను జంగ శ్రీను మాజీ ఎంపీటీసీ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మా నిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్ జిల్లా నాయకులు డబ్బేటి శైలజ కూరెళ్ల పరమేష్ సింగిల్ విండో డైరెక్టర్స్ సామపద్మా రెడ్డి పురుగుల మల్లయ్య గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రి పెల్లి చంద్రయ్య యూత్ అధ్యక్షులు కంచర్ల క్రాంతి కుమార్ రెడ్డి ఎస్సీ సెల్ అధ్యక్షులు చెడిపల్లి రఘుపతి మున్సిపాలిటీ మహిళా అధ్యక్షురాలు ఇంద్రజ్యోతి మండల మహిళా అధ్యక్షురాలు మల్లం అనిత సోషల్ మీడియా కోఆర్డినేటర్ పొన్నె బోయిన మచ్చగిరి మండల మరియు మున్సిపాలిటీ నాయకులు అవిశెట్టి స్వామి అనందాస్ విద్యాసాగర్ కలవల శోభన్ బాబు లక్ష్మణ్ బందెల శ్రీను దండ్ల కళ్యాణ్ కనుకు రాజు మురిగాల వెంకన్న నకిరేకంటి శ్రీను బత్తిని ప్రభాకర్ కూరెళ్ల నాగరాజు కూరెళ్ల రమేష్ నల్లబోగుల సతీష్ చెడిపల్లి ఆనంద్ చుక్క అశోక్ కొంపెల్లి రమేష్ వడ్డేపల్లి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవంలో పాల్గొన్న ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



యాదాద్రి భువనగిరి / ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి : మోత్కూరు మున్సిపాలిటీ పరిధిలోని కొండగడప గ్రామంలో బొడ్రాయి నాభి శిల విగ్రహ ప్రతిష్టాపన మహెూత్సవం సందర్భంగా దేవతామూర్తులను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసిన భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి పైల్ల సోమిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వంగాల సత్యనారాయణ , కౌన్సిలర్లు ఎర్రవెల్లి మల్లమ్మ యాదయ్య , లెంకల వెంకన్న వేణు సుజాత, మున్సిపల్ వైస్ చైర్మన్ బొల్లె పల్లి వెంకటయ్య కౌన్సిలర్ కురెళ్ళ కుమార్, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కారుపోతుల వెంకన్న , సీనియర్ నాయకులు డా.గుర్రం లక్ష్మీ నర్సింహ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు గుండ గోని రామచంద్ర, గణగాని నర్సింహ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి కృష్ణ, బయ్యని రాజు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నేతలు



రాయపర్తి ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి ): మండలం, సూర్య తండా గ్రామ పార్టీ అధ్యక్షులు మునవత్ భాషా నాయక్ కుమారుడుని వివాహ%శీ% నెల్లికుదురు మండలం, రాతిరామ్ తండా లో నూతన వధూవరులును మునవత్ వెంకన్న - యమున లను పాలకుర్తి నియోజకవర్గం శాసన సభ్యురాలు మామిడాల యశస్విని రెడ్డి ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు తొరూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ అమ్యా నాయక్ మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోపాలకుర్తి సోమనాథ ఆలయ చైర్మన్ క్రిష్ణమాచార్యులు, ప్యాక్స డైరక్టర్ కుంట రమేష్ మండల నాయకులు ఈరెడ్డీ నరసింహ రెడ్డీ, ఏసీ రెడ్డీ శ్రీనివాస్ రెడ్డీ, సమ్మయ్య, మునవథ్ రవి , భాస్కర్, కళ్యాణ్, రామవత్ శ్రీనివాస్, కిరణ్, రమేష్ మునావత్ మాంజ నాయక్, మునవత్ శ్రీనివాస్,రఘు తదితరులు పాల్గొన్నారు.

## నోటా ఓటు లెక్కించబడుతుందా?




నోటాకు పోలైన ఓట్లను అధికారులు లెక్కిస్తారు. అయితే.. ఈ ఓట్లను అదనపు ఓట్లుగా పరిగణిస్తారు. ఎన్నికల నియమావళి ప్రకారం 100 ఓట్లలో 99 నోటాకు పడి.. ఒక అభ్యర్థికి ఒక ఓటు వస్తే ఆ అభ్యర్థినే విజేతగా పరిగణిస్తారు. మిగిలిన ఓట్లు చెల్లనివిగా ప్రకటిస్తారు. అసెంబ్లీ లేదా లోక్‌సభ నియోజకవర్గాల అభ్యర్థులందరికీ డిపాజిట్లు గల్లంతైతే ఎక్కువ ఓట్లు సాధించిన అభ్యర్థిని కూడా విజేతగా ప్రకటిస్తారు.

# మాటలకే పరిమితమైన కాంగ్రెస్....

- కేంద్ర ప్రభుత్వం చేస్తున్న పథకాల వివరిస్తూ ప్రచారంలో దూసుకుపోతున్న బిజెపి...
- గ్యారెంటీ లేని 6 గ్యారెంటీలను నమ్మకండి...
- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ బోగ శ్రావణి

జగిత్యాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) జగిత్యాల రూరల్ మండలం జాబితాపూర్ వెల్దుర్తి గ్రామాలలో స్థానిక గ్రామస్తులు మహిళలతో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ బోగ శ్రావణి సమావేశమయ్యారు ఈసందర్భంగా అమే మాట్లాడుతూ మాటలకే కాంగ్రెస్ ప్రభుత్వం పరిమితమైందని 6 గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రభుత్వంపై ధ్వజమెత్తింది రైతులకు బోనస్ ఎక్కడ పోయిందని వివాహానికి తులం బంగారం ఎక్కడుందని మండిపడ్డారు 6 గ్యారంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ప్రజలు గ్రహించాలని మోసం చేస్తున్న పార్టీని గెలిపించకుండా కేంద్ర ప్రభుత్వం అభివృద్ధి చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ నిజామాబాద్ పార్లమెంటు ఎంపీ అభ్యర్థి ధర్మపురి అరవింద్ ను ఎంపీగా అత్యధిక మెజార్టీతో మరోసారి గెలిపించాలని కోరారు ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం మహిళల అభివృద్ధి సంక్షేమం కోసం ఎన్నో కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్నదన్ని అన్ని రంగాలలోనూ మహిళల సాధికారత కోసం మహిళలు స్వయంగా నిలదొక్కుకోవడం కోసం విశేషమైన కృషి చేస్తున్నది మహిళా స్వయం సహకార బృందాల సభ్యులకు ఆర్థికంగా పరిపుష్టం చేయడానికి చిత్తశుద్ధితో కష్టపడుతున్నది కేంద్ర ప్రభుత్వం నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని మహిళా సంఘాల ద్వారా మహిళలకు గత ఐదేళ్లలో 6,382 కోట్ల రూపాయల రుణాల అందించడం జరిగిందనీ ప్రతి పేదింటి మహిళలకు సొంత ఇల్లు ఉండాలన్నది బీజేపీ ప్రభుత్వా లక్ష్యం ఆ లక్ష్యం కోసం ఇప్పటిదాకా ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా దేశ వ్యాప్తంగా దాదాపు నాలుగు కోట్ల పేద కుటుంబాలకు సొంత ఇంటిని అందించిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందన్నారు ఈకార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు నలువాల తిరుపతి అరిగేల శ్రీకాంత్ శెట్టి రవి కుసరి మహేష్ బొక్కల కిషన్ సంతోష్ బోగ నరేష్ రాగి నరేష్ బొమ్మెన శ్రీనివాస్ బిజెపి సీనియర్ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు





## ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం



పెద్దవంగర, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు దిశగా బీఆర్ఎస్ పార్టీ స్థాపించి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు అహర్నిశలు కృషిచేసిన మహా నాయకుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ అని బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఈదురు ఐలయ్య, మాజీ పాలకుర్తి దేవస్థానం చైర్మన్ వెనుకదాసుల రామచంద్రయ్య శర్మ అన్నారు. శనివారం బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మండల పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ పరిశీలకులు మెట్టు శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. మాజీ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు నాయకత్వంలో నేడు వరంగల్ లో జరగబోయే కెసిఆర్ రోడ్ షో ను పెద్దవంగర మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు ప్రజలు భారీ ఎత్తున హాజరై విజయవంతం చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి రావు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాం సంజయ్, మండల పార్టీ నాయకులు శ్రీరాం సుధీర్ ,సుదగాని మనోహర్, కనుకుంట్ల వెంకన్న, గ్రామ పార్టీ అధ్యక్షులు నీలం సోమయ్య,కృష్ణమూర్తి, కేశవబోయిన కుమార్, బానోత్ శ్రీను, మాజీ సర్పంచులు వేముల రఘు, చింతల భాస్కర్, గుగులోత్ పటేల్ నాయక్,ధరావత్ రాజేందర్,మాజీ ఎంపిటిసిలు పసులేటి వెంకట్రామయ్య, సుదగాని రామ్మూర్తి, జాటోత్ వెంకన్న, మాజీ ఉప సర్పంచ్ మొర్రి గాడుదుల శ్రీనివాస్, మండల మైనార్టీ నాయకులు షర్ఫోద్దిన్, కుందూరు వెంకన్న,గిరగాని రవి, మాంకాళి యాకయ్య, జాటోత్ శంకర్, సుభాష్, తదితరులు పాల్గొన్నారు.

## మేడే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం: మేడేను జయప్రదం చేయండి. ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు కటికరెడ్డి బుచ్చన్న యాదవ్



కరీంనగర్, ఏప్రిల్27(వుదయం ప్రతినిధి): మే డే స్ఫూర్తితో కార్మిక రక్షణ కోసం కార్మికులు పోరాడాలని ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు కనకిరెడ్డి బుచ్చన్న యాదవ్ పిలుపునిచ్చారు.శనివారం రోజున స్థానిక బద్ధం ఎల్లారెడ్డి భవన్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మేడే వాల్ పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బుచ్చన్న యాదవ్ మాట్లాడుతూ 1886 మే 1న అమెరికా నగరంలోని హే మార్కెట్లో సమ్మె చేయాలని నిర్ణయించిన ప్రపంచ కార్మిక సంఘాల సమాఖ్య సోషలిస్ట్ మరియు కార్మిక సంఘాల సమ్మె ఏ మార్కెట్ లో 8 గంటల పని దినముకై కదం తొక్కిన కార్మికుల పై పెట్టుబడిదారులు వారి గుండాలు పోలీసులు జరిపిన తుపాకీ తూటల్లో చనిపోయారు అని వారి రక్తం తడిసి ఎగిరేసిన జెండానే ఎర్రజెండా అని కార్మికుల రక్తంతో ఆవిర్భవించింది కేవలం ఎర్రజెండా మాత్రమేనని అన్నారు. ప్రపంచ కార్మికులారా ఏకంకండి పోరాడితే పోయేదేమీ లేదు బానిస సంకెళ్లు తప్ప అని కార్మికుల ఐక్యత వర్ధిల్లాలి అనే నినాదంతో ముందుకు సాగుతుంది ఏఐటీయూసీ అన్నారు. కార్మిక హక్కులు కాపాడాలంటే పెట్టుబడిదారుల పాలనను అంతం చేద్దాం బిజెపిని ఓడిద్దాం దేశ రాజ్యాంగాన్ని కాపాడుకుందాం అని వారు పేర్కొన్నారు. దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మిక వర్గంపై రైతులపై దాడి చేయడం మొదలుపెట్టారని పోరాడి సాధించుకున్న 44 రకాల చట్టాలను పెట్టుబడుదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ నాలుగు కోడులు గా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారని మూడు నల్ల చట్టాలు తెచ్చి అటు రైతులకు అన్యాయం చేశారని తీవ్రంగా విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గతంలో సుప్రీంకోర్టు చెప్పడం జరిగిందని సుప్రీంకోర్టు తీర్పులు నరేంద్ర మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదని కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లు చేయడం వల్ల కంపెనీలలో కార్మికులు యూనియన్లు పెట్టుకోకుండా పెట్టుబడిదారులకు యజమాన్యాలకు అనుకూలంగా కార్మిక చట్టాలను అమలు చేసుకున్నారని ఉద్యోగ భద్రత, ఈఎస్ఐ,పిఎఫ్, బోనస్ ఇతరత్రా కార్మికులకు సంబంధించిన అన్ని హక్కులు కోల్పోవాల్సి వస్తుందని ఎనిమిది గంటల పరిధిలో పని విధానం పోయి 12 గంటల పని విధానం అమల్లోకి వస్తుందని దీని ద్వారా కార్మికులు బానిసలుగా మారే ప్రమాదం ఉందని తెలిపారు . దేశంలో మోడీ వచ్చిన తర్వాత కార్మిక వర్గాన్ని అనగదొక్కాడని దీనికి వ్యతిరేకంగా కార్మిక లోకం ఓటు ఆయుధంతో బిజెపిని ఓడించాలని ఆయన పిలుపు నిచ్చారు. మేడే దినోత్సవాన్ని వాడవాడలా కార్మిక లోకం పండగల చేసుకోవాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు జక్కుల ఆగయ్య, ఓర్సు కొమురయ్య కేంసారం శ్రీనివాస్,ఎస్కే సుల్తాన్, దానవేణి రమేష్ , మేకల కుమార్, సంపత్, సురేందర్ రెడ్డి, నడిగడ్డ సంపత్, పింగి రవి, అల్లపు బాలయ్య,బొంతల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ కూలీలకు సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలి: వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్



కరీంనగర్, ఏప్రిల్27(వుదయం ప్రతినిధి): ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొయ్యడ సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని మార్చి, ఏప్రిల్, మే నెలలకు ప్రత్యేకంగా సమ్మర్ అలవెన్స్ చెల్లించాలని అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా విపరీతమైన ఎండలు కొడుతున్న ఉపాధి హామీ పని ప్రదేశాలలో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో అధికారులు విఫలం అయ్యారని అన్నారు. ఉపాధి పనుల్లో కూలీల సంఖ్య పెంచాలనే ఆలోచన తప్ప వారికి పని దగ్గర నీడ సౌకర్యం, మంచినీటి వసతి కల్పించడం లేదని, అలాగే పని ప్రదేశాలు దూరంగా ఉంటే రవాణా సౌకర్యం కల్పించాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఉపాధి పనులు కల్పించడంతో పాటు కూలీలకు పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని, వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉపాధి కూలీలకు మార్చి నెలలో 30 శాతం, ఏప్రిల్ నెలలో 35 శాతం మే నెలలో 40శాతం సమ్మర్ అలవెన్స్ వెంటనే చెల్లించాలని సృజన్ కుమార్ డిమాండ్ చేశారు.

## అప్పుడు ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా: బైడెన్

ఒకానొక సమయంలో సూసైడ్ చేసుకోవాలనుకున్నానని అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. '1972లో ఓ కారు ప్రమాదంలో నా మొదటి భార్య, కుమార్తె మరణించారు. దాంతో మద్యానికి పూర్తిగా బానిసైపోయాను. నదిలోకి దూకాలన్న పిచ్చి ఆలోచనలు వచ్చేవి. కానీ నా ఇద్దరు కుమారులు గుర్తొచ్చి ఆగిపోయేవాడిని' అని వెల్లడించారు. 1977లో జిల్ బైడెన్‌ను పెళ్లి చేసుకున్న జో, అప్పటి నుంచి ఆమెతో వైవాహిక బంధంలో కొనసాగుతున్నారు.

## జైనాలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతరకు

- ప్రభుత్వ విప్ అడ్లూరికి ఆహ్వానం



ధర్మపురి ఏప్రిల్ 27(వుదయం విలేకరి): మండలంలోని జైన గ్రామంలో నిర్వహించే శ్రీ రామలింగేశ్వర స్వామివార్షకోత్సవ జాతర, శివపర్వాతుల కళ్యాణ మహొత్సవంకు రావలసిందిగా కోరుతూ శనివారం ధర్మపురి క్యాంపు కార్యాలయంలో ప్రభుత్వవిప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కుంట సుధాకర్,ఆలయ కమిటీ సభ్యులు కలిసి ఆహ్వానించారు.

## స్పీకర్ ఫార్మాట్ లో రాజీనామా ఇచ్చేందుకు హరీష్ రావు సిద్ధం.రేవంత్ రెడ్డి సిద్ధమా

- హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

కరీంనగర్,ఏప్రిల్27(వుదయం ప్రతినిధి): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పిన ప్రకారం ఆగస్టు 15 తేదీలోపు 6 గ్యారంటీలు అమలు చేస్తే సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఏ పద్ధతిలో రాజీనామా చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నారని, హామీలు అమలు చేయకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని రాజీనామా చేయించడానికి సిద్ధమా అని హుజురాబాద్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సవాల్ విసిరారు. శనివారం కరీంనగర్ లోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశం మాట్లాడారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంత్రి కాగానే అహంకారం పెరిగిందని, మంత్రి హొదాలో కాకుండా మూరు?డిలా మాట్లాడుతున్నారని అన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో సబ్జెక్టు లేని సన్నాసి ఎవరన్నా ఉన్నారంటే అది కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఒక జోకర్ బ్రోకర్ తాగుబోతు అని అన్నారు. హౌలా పనులు హవాలా దందాలకు కెరఫ్ అడ్రస్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి అని అన్నారు. ఎన్నికల సందర్భంగా రేవంత్ రెడ్డి వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని ఇచ్చిన మాటను తప్పారని మరోసారి ఆగస్టు 15 లోపు చేస్తామని చెప్పడంతో ప్రజల తరఫున హరీష్ రావు నిలబడి ఆగస్టు 15లోగా గ్యారెంటీలు అమలు చేస్తే రాజీనామాకు సిద్ధమని అమర వీరుల స్తూపం వద్ద రాజీనామా లేక ఇచ్చారని అమలు చేయకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేస్తా చేయడానికి సిద్ధమా అని సవాల్ విసరడంలో తప్పేమిటని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి నిజంగా ఆరు గ్యారంటీలు అమలు చేసే సత్తా ఉంటే సవాళ్లు ఎందుకు స్వీకరించలేదో చెప్పాలన్నారు. రైతులకు రుణమాఫీ, రైతు భరోసా, రైతుబంధు పేరిట ముఖ్యమంత్రి మోసం చేశారని, మిగిలిన గ్యారెంటీ ల విషయంలో కూడా ఆడపడుచులతోపాటు నిరుద్యోగులను తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి తన వద్ద 22 మంది ఎమ్మెల్యేలు ఉన్నారని కెసిఆర్ తో మాట్లాడితే తానే ముఖ్యమంత్రి అవుతానని ఒక వ్యక్తితో స్వయంగా తనకే రాయబారం పంపారని అన్నారు. అయినప్పటికీ ఆయన మాటలను పట్టించుకోలేదని ఆయన పూటకో మాట మాట్లాడతారని తెలిసి ఆ మాటను పరిగణలోకి తీసుకోలేదు అన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మానసిక పరిస్థితి సరిగా లేదని ఆయనను ఆసుపత్రిలో చూపించాలన్నారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెడితేనే మిగిలిన గ్యారంటీలు అమలు అవుతాయి అన్నారు. హరీష్ రావు ను చూసి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పనిచేయడం నేర్చుకోవాలని హితువు పలికారు. బీఆర్ఎస్ నాయకులంతా పార్టీతోపాటు ప్రజలకు ముమ్మాటికి పని మనుషులమేనని ఆయన అన్నారు. మరి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ ఓనరా చెప్పాలన్నారు. ఆర్ అండ్ బి శాఖ మంత్రిగా ఉండి కెసిఆర్ అమలు చేసిన రోడ్లను రద్దు చేస్తూ రావడమేనా



అభివృద్ధి అంటే అని ఆయాన ప్రశ్నించారు. ఈ విలేకరుల సమావేశంలో టెస్కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు , చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకర రవిశంకర్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ బండ శ్రీనివాస్, కే డి సి సి వైస్ చైర్మన్ పింగిల్ రమేష్, జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, హుజురాబాద్ఏ యం పి పి –సురేందర్ రెడ్డి పి ఏ సి ఎస్ కొండల్ రెడ్డి బి ఆర్ ఎస్ నాయకులు రవీందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన మండల వ్యవసాయ అధికారి



మెదక్, ( 2024 ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి ) : రామాయంపేట మండలం కోనాపూర్ ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని మండల వ్యవసాయ అధికారి రాజ్ నారాయణ సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుకు కనీస మద్దతు ధర అందించాలని ఉద్దేశంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ అవకాశాన్ని రైతులందరూ తప్పనిసరిగా వినియోగించుకోవాలని రైతులను కోరారు. వాతావరణ శాఖ అంచనాల ప్రకారం రాబోవు మూడు నుండి నాలుగు రోజుల్లో వర్షాలు పడే అవకాశం ఉన్నందున వరి కొనుకోళ్లను వేగవంతం చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని త్వరితగతిన రైస్ మిల్లుల్లకు చేరవేయాలని ప్రాథమిక సహకార సంఘం అధికారులను ఆదేశించారు.

ఇప్పటివరకు ప్రాథమిక సహకార సంఘం కోనాపూర్ ద్వారా 6000 క్వింటాళ్ల వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని కొనుగోలు చేసిన రైతుల వివరాలను ఆన్లైన్లో వెంటవెంటనే నమోదు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం సీఈఓ మల్లారెడ్డి, కోనాపూర్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## కాళోజీ గ్రంథాలయంలో కొనసాగుతున్న అన్నదానం

బెల్లంపల్లి, ఎప్రిల్27 (వుదయం ప్రతినిధి): బెల్లంపల్లి పట్టణంలోని కాళోజీ గ్రంథాలయంలో ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగాల కొరకు సంసిద్ధం అవుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు ఉచిత భోజన కార్యక్రమాం శనివారం నాటికి 13వ రోజుకు చేరుకుంది. తోడే పద్మారెడ్డి,వెంకట కృష్ణరెడ్డి సహయ సహకారలతో మాజీ కౌన్సిలర్ కీ??శే?? డా??వంశీ కృష్ణ రెడ్డి జ్ఞాపకార్థంగా అమ్మ ఒడి ఏన్ జి ఓ అన్నదాత ప్రాజెక్ట్ బెల్లంపల్లి బ్రాంచి అద్వర్యంలో అన్నదాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు హనుమాండ్ల మధుకర్, అమ్మఒడి అన్నదాత ప్రాజెక్ట్ బ్రాంచి



మేనేజర్,హనుమాండ్ల సువర్ణ,అమూల్య,కుడికాల తేజ ఆశ్వీనీ,దాసరి లక్ష్మణ్, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలి

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 27( వుదయం ప్రతినిధి): ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి అన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజల భద్రతపై, భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించారు. నారాయణపేట జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ఆదేశాల మేరకు నారాయణపేట రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో సమస్యత్మక గ్రామాలైన కొల్లంపల్లి, లింగంపల్లి గ్రామాలలో కేంద్రం సాయుధ పోలీసు బలగాలచే ఫ్లాగ్ మార్చ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా హెడ్ కానిస్టేబుల్ తిమ్మారెడ్డి మాట్లాడుతూ లోక్ సభ ఎన్నికల సందర్భంగా సమస్యాత్మక గ్రామాలలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రజల భద్రతకు భరోసా కల్పించడానికి కేంద్ర సాయుధ బలగాలచే కవాతు నిర్వహించడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుధ బలగాలు, సర్వ పోలీసులు తదితరులు పాల్గొన్నార

## ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయం

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



జయశంకర్ భూపాలపల్లి ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): ట్రైనీ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ సేవలు అభినందనీయమని, తన శిక్షణాకాలంలో అంకితభావంతో పనిచేశారని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో ఉమా శంకర్ ప్రసాద్ శిక్షణ ముగిసిన సందర్భంగా ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ట్రైనీ కలెక్టర్ గా ఉమా శంకర్ ప్రసాద్ అన్ని శాఖల అధికారులతో కలిసి మెలిసి పనిచేసి వారి నుంచి ఆయా శాఖల పనితీరును క్షుణ్ణంగా తెలుసుకున్నారని అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా గుర్తింపు పొందాలని ఆయన ఆకాంక్షించారు. తనకు అప్పగించిన ప్రతి బాధ్యతను సమర్ధవంతంగా నిర్వర్తించారని కలెక్టర్ ప్రశంసించారు. ప్రతి టాస్క్ ఎంతో అంకితభావంతో పకడ్బందీగా నిర్వహించారని తెలిపారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ మాట్లాడుతూ తన శిక్షణ కాలంలో జిల్లా కలెక్టర్ తో పాటు, అన్ని శాఖల అధికారుల సహకారం చాలా అనుభవాలు నిచ్చినట్లు పేర్కొన్నారు. శిక్షణలో తెలుసుకున్న అంశాలు మున్ముందు తనకు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. ఈ సందర్భంగా ట్రైనీ కలెక్టర్ ను శాలువాలు, జ్ఞాపికలతో కలెక్టర్ భవేశ్ మిశ్రా, అదనపు కలెక్టర్ వేంకటేశ్వర్లు, జిల్లా అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ శామ్యూల్, సిపిఓ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిఆర్డీఓ నరేష్, జిల్లా వైద్యాకారి మధుసూదన్ బిసి సంక్షేమ అధికారి శైలజ, ఎస్సి అభివృద్ధి అధికారి సునీత, డిపిఆర్ఓ శ్రీనివాస్, మత్స్య శాఖ అధికారి. అవినాష్, ఆర్డిఓ మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

# పకడ్బందీగా పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్లు పూర్తి చేయాలి





- ఎమ్మార్వో రాఘవేంద్రరావు.

లక్షెట్టిపేట ఏప్రిల్ 27: (వుదయం విలేఖరి): పకడ్బందీగా పార్లమెంటు ఎన్నికల ఏర్పాట్లు చేయాలని స్థానిక ఎమ్మార్వో రాఘవేంద్రరావు ఆదేశించారు. శనివారం మండల పరిషత్ మీటింగ్ హాల్ లో సెక్టోరియల్ అధికారులు తో తహశీల్దారు ఎన్నికల మీటింగ్ నిర్వహించారు. . ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ.......ఎన్నికల దృష్ట్యా తీసుకోవలసిన జాగ్రత్తలు చేయ వలసిన పనులన్నీ ఎమ్మార్వో వివరించారు. విటర్ ఇన్ఫర్మేషన్ స్లిప్పుల పంపిణీ గురించి వివరించారు. ఎన్నికలు మే 13 న కావున ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్నాయి కావున ఓటర్లకు నీడ కొరకు టెంట్, అందరికీ త్రాగు నీరు ఏర్పాటు చేయాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మెడికల్ సిబ్బంది కూడా ఫస్ట్ ఎయిడ్ కిట్ తో పాటు ఓఆర్ఎస్ పాకెట్స్ ను అందుబాటులో ఉంచుకోవాలని మెడికల్ సిబ్బందిని ఆదేశించారు. అనంతరం స్థానిక ఎస్సై చంద్రకుమార్ శాంతి భద్రతల పరి రక్షణ గురించి వివరించారు. అనంతరం ఎంపిడిఓ సరోజ ఎన్నికల రోజున అన్ని ఏర్పాట్లను చేయాలని మండలంలోని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు మధుసూదన్, మండల పరిషత్ అభివృధి అభికారులు, నాగ చైతన్య,డీఈఈ మనిష్ రావు,ఏఈ గౌతం, సూపర్వైసర్లు, పంచాయతీ సెక్రీటరీలు, బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు 15 నుంచి రైతులకు రెండు లక్షలు ఏకకాలంలో రుణమాఫీ

- పాకాల సరస్సు చివరి ఆయకట్టు వరకు నీటిని అందిస్తున్నాం.
- ఎంపీ అభ్యర్థి బలరాంనాయక్ గెలిపె లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలి.
- త్వరలోనే కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆర్ గ్యారంటీలను నెరవేరుస్తాం.
- ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి.







ఖానాపురం ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి: కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన విధంగా రైతులకు ఏకకాలంలో ఆగస్టు 15 నుంచి 2 లక్షల వరకు పంట రుణాలను కాంగ్రెస్ ప్రభుత్వం మాఫీ చేస్తుందని నియోజకవర్గ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రజలకు రైతులకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. మండల కేంద్రంలోని రెడ్డి పెద్ద రంగారెడ్డి గార్డెన్లోని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు శాఖమూరి హరిబాబు, బ్లాక్ అధ్యక్షుడు ఎడ్ల జగన్మోహన్ రెడ్డి అధ్యక్షతన మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి సన్నాహక సమావేశం ఏర్పాటు చేసి ముఖ్య అతిథులుగా పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్, ఎమ్మెల్యే దొంతి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన తల్లి సోనియాగాంధీ రుణాన్ని తీర్చుకునే టైం వచ్చిందని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థికి ఓటు వేసి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి రుణం తీర్చుకోవాలని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలుపుతూ, దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటే ప్రజలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేరుతాయని మీ ఓటు ద్వారా ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. పాకాల సరస్సు చివరి ఆయకట్టు రైతుల పంట పొలాలకు నీటిని సమృద్ధిగా అందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనాని తెలుపుతూ, వేసవికాలంలో రైతులు పండించిన వరి ధాన్యమును ప్రభుత్వ మద్దతు ధరతో ధాన్యము కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు చేస్తామని రైతులకు తెలుపుతూ,మే నెల 13న జరిగే పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి చేతి గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని మండల ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎమ్మెల్యే తెలిపారు. సమావేశాన్ని ఉద్దేశించి పార్లమెంటు అభ్యర్థి పోరిక మాట్లాడుతూ ప్రజలకు ఇందిరమ్మ పాలనలోనె ప్రతి కుటుంబానికి లబ్ధి జరిగిందని తెలుపుతూ ఇందిరమ్మ పాలనలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు రైతులకు ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని తెలుపుతూ దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంటేనే ప్రతి పేదోడికి లబ్ధి చేకూరుతుందని తెలుపుతూ ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా ఎన్ హెచ్ 365 జాతీయ రహదారిని నేను గతంలో ఎంపీగా ఉన్నప్పుడే జాతీయ రహదారిని ఏర్పాటు చేశానని తెలుపుతూ నన్ను మీరు గెలిపిస్తే ఎమ్మెల్యే దొంతితో కలిసి నియోజకవర్గంను మండలాలను గ్రామాలను తండాలని ఎంతో అభివృద్ధి చేసి చూపిస్తానని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి దేశంలో ఇప్పటికే సుమారుగా 120 ఎంపీ స్థానాలను కైవసం చేసుకున్నట్లు తెలుపుతూ మీరు నన్ను అత్యధిక మెజార్టీతో ఎంపీగా గెలిపిస్తే మీ ఎమ్మెల్యే దొంతిని మంత్రిగా చేసే బాధ్యత నాదని ప్రజలకు నాయకులకు కార్యకర్తలకు ఎంపీ అభ్యర్థి తెలిపారు. ఎమ్మెల్యే,ఎంపీ అభ్యర్థి సమక్షంలో పలువురు బిఆర్ఎస్ పార్టీకి చెందినవారు కాంగ్రెస్ పార్టీలో చేరి కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఇట్టి కార్యక్రమాన్ని స్థానిక ఎస్ఐ సిహెచ్ రఘుపతి దగ్గరుండి జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఎలాంటి అంతరాయ%శీ% కలగకుండా ఎస్ఐ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు ఇంచార్జ్ కోఆర్డినేటర్ డాక్టర్ పులి అనిల్, పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దేవేందర్ రావు, జిల్లా ఓపీసీఎల్ అధ్యక్షుడు ఓర్స్ తిరుపతి, జిల్లా నాయకురాలు ఓర్సు భాగ్యలక్ష్మిబిక్షపతి, దేవినేని జ్యోతివేణుగోపాల్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, ఎంపీటీసీలు బలుగూరి విజాకర్ రావు, మూడు పూల్ సింగ్, మండల ప్రధాన కార్యదర్శి పొడుపుగంటి మధుసూదన్ రావు, మండల మహిళా అధ్యక్షురాలు మందాలపు పార్వతి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షుడు వల్లే శ్రీనివాస్, మండల కిసాన్ సెల్ అధ్యక్షుడు చెడిపాక ఉపేందర్, కిసాన్ సెల్ ఉపాధ్యక్షుడు పల్నాటి శ్రీనివాస్, ఎస్టీ సెల్ అధ్యక్షుడు భూక్య భానుప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు వేములపల్లి వెంకట ప్రసాదరావు, మండవ ప్రసాదరావు, ముఖ్య నాయకులు బిక్కి మురళి, పరుచూరి రత్నాకర్ రావు, గిరగాని నరసయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బిక్షంరెడ్డి, లాల్ సాబ్, నవీన్, నరసింహా నాయక్, కుమార్, రాజు, కమాలుద్దీన్, మోహన్ నాయక్, కార్యకర్తలు అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ దే పై చేయి




శాయంపేట, ఏప్రిల్ 23 (వుదయం ప్రతినిధి): రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులదే ఘనవిజయమని గడిపే విజయ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం 10 సంవత్సరాల కాలంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేసిందని అన్నారు. రైతులకు రుణమాఫీ చేసిందని అన్నారు. 24 గంటలు విద్యుత్ సరఫరా చేసిందని గుర్తు చేశారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ వంటి అనేక పథకాలను అమలు చేసిందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం లో రైతులు చాలా సంతోషంగా పంటలు పండించారని తెలిపారు. రైతులకు గిట్టుబాటు ధర కల్పించిందని అన్నారు. చనిపోయిన రైతులకు రైతు బీమా పేరుతో 5 లక్షలు చెల్లించిందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో కుంటలు, చెరువులు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు పండించిన పంటలకు నీళ్ల లేక ఎడారిలా మారుతున్నాయని అన్నారు. రైతులు సుఖంగా ఉండాలంటే, పంటలు పండాలంటే బిఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి సుధీర్ కుమార్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆయనను గెలిపిస్తే తెలంగాణ తల్లి రుణం తీర్చుకున్నట్లు అవుతుందని అన్నారు. ఆయన వ్యక్తిత్వం కలిగిన మంచి మనిషి అని అన్నారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తి అని అన్నారు. తెలంగాణ సమాజం బిఆర్ఎస్ వైపు ఉందని మరోసారి గుర్తు చేశారు. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నవాళ్లు అన్ని రకాలుగా అనుభవించి వారి స్వార్థ ప్రయోజనాల కోసం పార్టీ మారుతున్నారని అన్నారు. అలాంటి స్వార్థపరులు పార్టీ మారిన బిఆర్ఎస్ పార్టీకి డోకా లేదని అన్నారు. సమావేశంలో నాయకులు పాపయ్య, మోహన్, సంతోష్, రాజేందర్ పాల్గొన్నారు.

# పోలీసుల వినూత్న కార్యక్రమం



శాయంపేట, ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): శాయంపేట పోలీసులు వినూత్న కార్యక్రమం చేపట్టారు. యువత, పిల్లలు చెడు అలవాట్లకు పాల్పడ కూడదనే వాల్ పోస్టర్లని ప్రతి గ్రామంలో అతికించారు. ఎండని లెక్కచేయకుండా ఆ పోస్టర్లని అంటించడం, ప్రచారం చేయడం చూసి పలువురు పోలీసులకు ప్రశంసలు కురిపిస్తున్నారు. కల్తీ కల్లు తాగడం, గంజాయి వంటి మత్తు పదార్థాలను తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తున్నారు. ముఖ్యంగా చదువుకునే యువత మత్తు పదార్థాలకు బానిసై తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని పోలీసులు హితవు పలుకుతున్నారు.

# ఆడవాళ్లను గౌరవించడం నేర్చుకోవాలి

- నామినేషన్ పండగను నాశనం చేసిన ఎంఎల్ఏ.
- క్యాండిల్ ర్యాలీకి అర్థం ఉండాలి.
- కడప రౌడీయిజాన్ని తీసుకువస్తే చూస్తూ ఊరుకోం.
- మీడియాతో పులివర్తి సుధారెడ్డి.




తిరుపతి జిల్లా,చంద్రగిరి, ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి): నియోజకవర్గం లో పండుగ వాతావరణంలో జరగాల్సిన నామినేషన్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి నాశనం చేశారని టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధారెడ్డి అన్నారు. శనివారం తిరుపతి రూరల్ మండలం, రఘునాథ్ రిసార్ట్స్ లోని వారి స్వగృహంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొన్న నామినేషన్ గొడవలు, నిన్న తిరుచానూరులో క్యాండిల్ ర్యాలీ గురించి నిజాలు తెలియాజేయాలని మీడియా ముందుకు వచ్చాను. నామినేషన్ పండుగ లాంటింది.. దాన్ని ఎమ్మెల్యే నాశనం చేశారు. గత 10 రోజులు నుంచి వైసీపీ నుంచి నాయకులు, కార్యకర్తలు భారీ స్థాయిలో టీడీపీలో చేరుతున్నారు. చూసి ఓర్వలేక దాడుల కుట్రకు ఎమ్మెల్యే తెరలేపారు. ముహుర్తం మార్చుకోలేక 25న నామినేషన్ పెట్టుకున్నాం. ప్లాన్ ప్రకారం దాడులు చేసే అవకాశం ఉందని అప్రమత్తంగా ఉండాలని ముందు రోజు పత్రికా ప్రకటన (ప్రెస్ నోట్ ) ఇచ్చాం. అయినా కూడా ప్లాన్ ప్రకారం నామినేషన్ రోజు ఆర్డీవో కార్యాలయం ఎదుట టీడీపీ జెండాలను కింద వేసి తొక్కారు. రాళ్లు తెచ్చుకుని మా కార్యకర్తలపై దాడులకు తెగబడ్డారు. రెండు వర్గాలు ఉంటేనే ఘర్షణ జరుగుతుంది. అలాంటప్పుడు ఇరు వర్గాలపై కేసులు పెట్టాలి. కానీ ఎలక్షన్ అధికారులు ఏకపక్షంగా వ్యవహరించి మా కార్యకర్తలపై కేసులు పెట్టారు. కొడుకును కూడా కొట్టించి సానుభూతి రాజకీయాలు చేయగల వ్యక్తి ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి.. నా కోడలి కారు పైకి దాడికి వెళ్లారు. ఎమ్మెల్యే ఆడవాళ్లకు గౌరవం ఇవ్వరని తెలుసు. నామినేషన్ ముగిసిన తర్వాత గౌరవంగా వెళ్లిపోవాలి.. అక్కడే ఉండి రెచ్చగొట్టారని పులివర్తి సుధారెడ్డి ఆరోపించారు. తిరుచానూరులో ర్యాలీ ఎందుకు చేసారో అర్థం కాలేదు. క్యాండిల్ పట్టుకుంటే డబ్బులు ఇస్తామని చెపితే వెళ్లామని మహిళలు చెప్పారు. గంజాయి మత్తులో చిన్న బిడ్డను చిదిమేసిన మానవ మృగాలు పై క్యాండిల్ ర్యాలీ ఎందుకు చేయలేదు ? స్కూల్ విద్యార్థినికి గంజాయి అలవాటు చేస్తే క్యాండిల్ ర్యాలీ గుర్తు రాలేదా? ఇసుక గోతిలో పడి ఓ విద్యార్థి మృతి చెందితే నో క్యాండిల్ ర్యాలీ.. ఎమ్మెల్యే కు బిడ్డల తల్లుల కడుపుకోత ఖచ్చితంగా కొడుతుంది. ప్రజలు అన్ని గమనిస్తున్నారు.. ఎమ్మెల్యే హూందా గా నడుచుకోవాలి. ఒంగోలు లో రంజాన్ రోజు , నామినేషన్ రోజు గొడవలు పెట్టారు. 10 ఏళ్లుగా ఎమ్మెల్యే రౌడీయిజాన్ని చంద్రగిరి చూస్తూనే ఉంది. ఇక ఎన్ని వేషాలు వేసినా పనికాదు.. దొంగ ఓట్లు గురించి మాట్లాడండి. ఒంగోలుకు మీరు నాన్ లోకల్ అన్న విషయాన్ని మర్చిపోవద్దు. నా భర్త పులివర్తి నాని స్వగ్రామం పాకాల మండలం, పులివర్తివారిపల్లి. ముందు మీ లోపాలను మీరు సరిదిద్దుకోండి. వేలు ఎత్తి చూపడానికి పులివర్తి కుటుంబంలో లోపాలు దొరకవని పులివర్తి సుధారెడ్డి స్పష్టం చేశారు. ఎమ్మెల్యే ముఖ్యంగా కుల రాజకీయాలు మొదలు పెట్టారు. మా బలం, బలగం నా రెడ్డి సామాజిక వర్గం. మీకు ఓట్లు వేసి నష్టపోయిన విషయాన్ని మా రెడ్డి కులస్తులు తెలుసుకున్నారు. ఒక రెడ్డి నైనా స్పెషల్ కాంట్రాక్టర్ ను చేశారా? మంచి పదవులు కట్టబెట్టావా? తుడా ఛైర్మన్, బోర్డు మెంబర్, ఎంపీపీ, స్పెషల్ క్లాస్ కాంట్రాక్టర్లు అందరూ మీ కుటుంబ సభ్యులే.. వయసు, అనుభవం, ఓనమాలు తెలియని వారికి ఇన్ని పదవులా...? మిమ్మల్ని ఆప్యాయంగా అభిమానించే ఒక్క రెడ్డి కుటుంబం మీ వెంట లేకుండా పోయింది. కుప్రపాకం మాజీ సర్పంచ్ బుజ్జిరెడ్డి ఎన్నోసార్లు మా వద్దకు వచ్చి వైసీపీలో నష్టపోయానని చెప్పారు. ఆయన ఫోటోతో మాపై బ్లూ మీడియాలో కథనాలు రాయిస్తున్నావు. వైస్ ఎంపీపీ మాధవరెడ్డి అన్యాయం జరిగిందని ఎన్నో సార్లు మా వద్ద మొరపెట్టుకున్నారు. భయం వదిలి మావైపు రండీ అండగా ఉంటాం. నామినేషన్ రోజు ఎమ్మెల్యే ట్రాప్ లో ఇరుక్కోవడం ఇష్టం లేక వైసీపీ నేతలు కొందరు వెనక్కి వెళ్లిపోయారు. 10 మంది ముందుకు వస్తే 90 మంది వెనక్కి వెళ్లిపోయారు. మేము కూడా కేసులు పెడితే బలైపోయేది కార్యకర్తలే.. మొదట ఆడవాళ్లను గౌరవించడం నేర్చుకోండి.. ఈ సంస్కృతి మంచిది కాదని పులివర్తి సుధారెడ్డి హితవు పలికారు.

# మల్లు రవిని భారీ మెజారిటీతో గెలిపించాలి

- కాంగ్రెస్ పార్టీ లో చేరిన మాజీ సర్పంచ్ లు
- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్ నాయక్



వెల్దండ ఏప్రిల్ 27 (వుద యం ప్రతినిధి) నాగర్ కర్నూల్ పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లురవి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని వెల్దండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ నాయక్ పేర్కొన్నారు శనివారం కల్వకుర్తి పట్టణంలో కల్వకుర్తి, వెల్దండ మండలాలకు సంబంధిం చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమా వేశం కేసీఆర్ గార్డెన్లో ఏర్పాటు చేశారు. ఈ సమా వేశానికి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి హాజర య్యారు. వెల్దండ మండ లానికి చెందిన మాజీ సర్పంచులు రాములు భక్యా నాయక్, బీఆర్ఎస్ నాయకులు వజీర్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కాంగ్రెస్ కండవా కప్పి సాద రంగా పార్టీలోకి ఆహ్వా నించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజారిటీతో గెలిపిం చడానికి కార్యకర్తలు కృషి చేయాలని అన్నా రు. రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ఆయన సూచించారు.

# ఇంటిగ్రేటెడ్ బి ఏ బి ఎడ్ ఎంట్రెన్స్ ఎగ్జామ్ నోటిఫికేషన్ ను సద్వినియోగం చేసుకోవాలి

- ప్రిన్సిపాల్ డా. జై కిషన్ ఓజా.



లక్షెట్టిపేట్ ఏప్రిల్ 27 : (వుదయం విలేకరి): ప్రతిష్టాత్మకమైన ఐఐటీ, ఎన్ ఐ టీ లతో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట్ లో 2024-25 విద్యా సంవత్సరానికి నాలుగు ఏండ్ల ఇంటిగ్రేటెడ్ బీ ఏ, బీ ఎడ్ కోర్సులో అడ్మిషన్ కై ఎన్ సీ ఈ టీ అర్హత పరీక్ష నోటిఫికేషన్ జారీ అయ్యిందని అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా పేర్కొన్నారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఎన్ టీ ఏ నిర్వహించే ఆన్లైన్ కంప్యూటర్ బేస్డ్ అర్హత పరీక్ష రాయడానికి ఈ నెల 30 లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. ఈ ఎంట్రన్స్ ఎగ్జామ్ లో అర్హత సాధించిన విద్యార్థులకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ బీ ఏ బీ ఎడ్ కోర్సులో అడ్మిషన్ పొందడానికి అర్హత ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కేవలం మన ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ఎన్ ఐ టీ వరంగల్, మను యూనివర్సిటీ లో మాత్రమే ఇట్టి కోర్సు అందుబాటులో ఉందన్నారు.

పూర్తి వివరాలకై www.ncet.samarth.ac.in లో గాని లేదా ప్రిన్సిపాల్ కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

# మతిస్థిమితం లేని మహిళను కుటుంబ సభ్యులకు అప్పగించిన బ్లూ కోర్టు సిబ్బంది



జన్నారం,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి) మతిస్థిమితం కోల్పోయి తిరుగుతున్న మహిళను గుర్తించిన బ్లూ కోర్టు సిబ్బంది కుటుంబ సభ్యులకు క్షేమంగా అప్పగించారు. వివరాల్లోకి వెళితే...మహారాష్ట్ర లోని హైమదాబాద్ కు చెందిన సురవేంజ్ లక్ష్మి తన బంధువుల ఇంటికి శుక్రవారం రోజున జరిగిన గృహప్రవేశ కార్యక్రమానికి వచ్చి మతిస్థిమితం కోల్పోయిన ఆమె శనివారం రోజున ఉదయం జన్నారం లొని తన భంధువుల ఇంటినుండి తప్పిపోయి కొత్తూరుపల్లి గ్రామంలో అనుమానస్పదంగా తిరగడంతో గుర్తించిన గ్రామస్తులు 100 నెంబర్ కు సమాచారం అందించగా వెంటనే స్పందించిన ఎస్సై బ్లూ కోర్ట్ సిబ్బంది శ్రీనివాస్,నీలయ్య లను పంపి అక్కడి నుండి ఆ మహిళను జన్నారం తీసుకువచ్చి సమాచారం సేకరించి కుటుంభసభ్యులకు క్షేమంగా అప్పగించడంతో పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అనుమానస్పదంగా కనిపిస్తే వెంటనే తమకు సమాచారం అందించాలని అన్నారు.

# సివిల్ ర్యాంకర్ అఖిల్ ను సత్కరించిన ఎమ్మెల్సీ..

కొండపాక/వుదయం: కొండపాక గ్రామానికి చెందిన బుద్ధి అఖిల్ యాదవ్ ఐపీఎస్ లో ర్యాంక్ సాధించిన విషయం తెలిసిందే శనివారం నాడు ఎమ్మెల్సీ కూర రఘోత్తం రెడ్డి అఖిల్ ఇంటికి వెళ్లి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఐఏఎస్ గా గ్రామీణ ప్రాంతం నుండి ఎంపిక కావడం ఎంతోమంది విద్యార్థులకు ఆదర్శంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఇంద్రసేనారెడ్డి, నర్రా భాస్కర్ రెడ్డి, నర్రా రామచంద్ర రెడ్డి, వరప్రసాద్, వెంకటరమణ ,తిరుపతి తదితరులు ఉన్నారు.

# బిజెపితోనే భారత భవిష్యత్తు

నారాయణపేట జిల్లా ఏప్రిల్ 27( వుదయం ప్రతినిధి): భారత దేశ భవిష్యత్తు బిజెపి తోనే సాధ్యమని నారాయణపేట బిజెపి ప్రహారీ సదానంద రెడ్డి అన్నారు. శనివారం నారాయణపేట పట్టణంలోని 14వ వార్డులో పార్లమెంట్ బిజెపి అభ్యర్థి డి.కే.అరుణ ను గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ హితం కోసమే పనిచేస్తూ ప్రపంచ దేశాల్లో భారత్ ను వాటి సరసన నిలబెట్టారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయని అన్నారు. దశాబ్ది సంవత్సరాలుగా పరిష్కారం కానీ సమస్యలను ప్రధాని నరేంద్రమోడీ పరిష్కరించారని అన్నారు. 5 వందల ఏళ్లుగా హిందువుల ఆరాధ్య దైవం అయిన శ్రీరాముడిని ఎండకు వానకుచలికి గాలికి గుడారం కింద వదిలి పెట్టారని అన్నారు. కానీ నరేంద్రమోడీ శ్రీరామునికి దివ్యమైన మందిరం నిర్మించి ధర్మాన్ని కాపాడారని అన్నారు. బిజెపికి 4వందలకు పైగా సీట్లు గెలిపించి మనమంతా శ్రీ రాముడిని దర్శించుకుని తరిద్దామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీ ఆరు గ్యారెంటీ ల్లో ఒక్క హామీ నెరవేర్చలేదని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల కోడ్ వస్తుందని తెలిసి అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి రైతులను మోసం చేసిందని అన్నారు.. కానీ నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసే అనేక పతకాలను అమలు చేస్తున్నారని అన్నారు. ఎకరాకు అవసరమయ్యే ఎరువులపై 19 నుంచి 20 వేల సబ్సిడీ ఇస్తున్నారని గిట్టుబాటు ధర పెంచారని, కూలీలకు రోజు కూలీ 3 వందలకు పెంచారని, తంచన్ గా ఏడాదికి కిసాన్ సమ్మాన్ కింద 6వేల ఆర్థిక సహాయం రైతులకు అందిస్తున్నారని అన్నారు. కానీ రైతులకు లేనిపోని ఆశలు చూపి అడియాశలు చేసిన కాంగ్రెస్ కు రైతులు బుద్ధి చెప్పాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘు రామయ్య గౌడ్ ,సిద్ది వెంకట్రాములు,అపిరేరెడ్డి పల్లి రాము,నక్క సత్యనారాయణ,గౌరీ తదితరులు పాల్గొన్నార

# పూర్వ విద్యార్థికి సన్మానం



ముధోల్27:ఏప్రిల్(వుదయం ప్రతినిధి): ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో రబింద్రా పాఠశాల పూర్వ విద్యార్థి రాజేంద్రప్ర సాద్ ఉత్తమ ప్రతిభను కనబరచడం తో ను పాఠశాల యాజమాన్యం ఘనంగా శాలువాతో శనివారం సన్మా నించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ అసంవార్ సాయినాథ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం లోని ఇంటర్మీడియట్ మొదటి సంవ త్సరంలో 467మార్కులను సాధించి రెండవ స్థానంలో నిలిచారన్నారు. రబింద్రా పాఠశాల పూర్వ విద్యార్థి ఉత్తమ మార్కులను సాధించడం ఎంతో గర్వకారణంగా ఉందన్నారు. రబింద్రా పాఠశాలలో నాణ్యమైన విద్యతోపాటు పోటీ పరీక్షలు కూడా విద్యార్థులకు మెలుకువలను నేర్పించ డం జరుగుతుందన్నారు. విద్యార్థులు పాఠశాలలో ఉన్నత విద్యను అభ్యసిం చడంతో ఉన్నత స్థానాలలో ఉన్నార న్నారు.

ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ రాజేందర్, పాఠశాల చైర్మన్ భీమ్ రావు దేశాయి, డైరెక్టర్ పోతన్న యాదవ్,ఉపాధ్యాయులు తదితరులున్నారు.

## సంకష్టహర చతుర్దశి ప్రత్యేక పూజలు



ధర్మపురి ఏప్రిల్ 27(వుదయం విలేకరి): సంకష్టహర చతుర్థి పురస్కరించు కుని శనివారం శ్రీలక్ష్మీ నరసింహా స్వామి దేవస్థానం అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి వారి ఆలయంలో గల గణపతికి గణపతి ఉపనిషత్లతో అభిషేకం, విశేషపూజలు హారతి మంత్రపు ష్పం కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమంలో దేవస్థానం వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ ,ముత్యాల శర్మ , స్థానిక వేదపండితులు మధు రామ శర్మ ,అభిషేకం పురోహితులు బొజ్జ సంతోష్ కుమార్,రాజగోపాల్, అర్చకులు విశ్వనాథ శర్మ , సాయికుమార్,భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపిద్దాం...

**– మాజీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్**



ముధోల్, ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి):గతంలో లాగా బిఆర్ఎస్ పార్టీకి పూర్వవైభవం తీసుకొచ్చేలా పార్టీని ప్రతి ఒక్కరు సమన్వయంతో ఎంపీ అభ్యర్థి అయిన ఆత్రం సక్కును గెలిపించుకుందామని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా జడ్పీ చైర్మన్ లోలం శ్యామ్ సుందర్ పిలుపునిచ్చారు. శనివారం ముధోల్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో రాబోయే ఎన్నికల కొరకు కార్యకర్తలను దిశానిర్దేశం చేశారు. ఏ నాయకులు పార్టీని వదిలి వెళ్లిన నిరాశ చెందే అవసరం లేదని పార్టీ కార్యకర్తలు బిఆర్ఎస్ అభివృద్ధిని ఆదరించిన ప్రజలు తమ వెంటనే ఉన్నారని గుర్తించుకోవాలని తెలిపారు. ఎవరెన్ని అవాంతరాలు సృష్టించిన బిఆర్ఎస్ ప్రస్థానం ఆగేది లేదన్నారు. బిఆర్ఎస్ కు ఎందరో ప్రజల అండదండలు ఉన్నాయన్నారు. ఇక నుండి ప్రతి రోజు పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజల మధ్యలో ఉండాలని సూచించారు. గెలుపే లక్షంగా అందరు సమన్వయంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో ఎంపీటీసీ బండారి గంగాధర్, మాజీ సర్పంచ్లు పోశెట్టి, అశోక్, దిగంబర్ నాయకులు విట్టల్, షబ్బీర్, గణపతి తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ లో ఘనంగా బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ సంబురాలు.....

**– ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ జక్క. వెంకట్ రెడ్డి, కార్పొరేషన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బండారి రవీందర్**







మేడిపల్లి వుదయం ప్రతినిధి ఏప్రిల్ 27: బీఆర్ఎస్ పార్టీ 23వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీశ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో ముఖ్యఅతిథిలుగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, అధ్యక్షులు బండారి రవీందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షులు బండారి రవీందర్ పార్టీ జెండా ఆవిష్కరించి గులాబీ శ్రేణులకు శు భాకాంక్షలు తెలిపారు. అనంతరం 1,6,7,13,14,19 డివిజన్లలో జరిగిన జెండా ఆవిష్కరణ వేడుకలో పాల్గొని అనంతరం పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా మల్కాజ్గిరి బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గెలుపే లక్ష్యంగా ఇంటింటి ప్రచారం చేపట్టారు.

### ఈ సందర్భంగా మేయర్ జక్క. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ....

ఏప్రిల్ 27, 2001 నాడు తెలంగాణ స్వరాష్ట్ర సాధన కోసం పుట్టి, తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి, బంగారు తెలంగాణ నిర్మాణం కోసం పార్టీ అహర్నిశలు కృషి చేసిందన్నారు. తెలంగాణ రాష్ట్ర సమితి, భారత రాష్ట్ర సమితిగా పరిణతి చెంది రైతుల కోసం, శ్రామికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల కోసం, పేద వర్గాల కోసం, వారి అభివృద్ధి కోసం.. పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు. రానున్న రోజుల్లోనూ పార్టీ తెలంగాణ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూనే ఉంటుందని తెలిపారు. పదేళ్ల పాలనలో అద్భుతమైన ప్రగతి ఫలాలు అందించి, పార్టీ ఆవిర్భావం నుంచి ఎన్నో విజయాలు సాధించిందన్నారు. కాంగ్రెస్,బీజేపి పార్టీలు అమలు కానీ హామీలను ప్రచారం చేసి ప్రజలకు మోసంచేస్తున్నాయని దుయ్యపట్టారు. రైతు భరోసా ఎకరాకు రూ. 15,000, కౌలు రైతులకు ఎకరాకు రూ. 15,000, వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ. 12,000, వరి పంటకు క్వింటాలుకు రూ. 500 బోనస్,18 ఏళ్ళు దాటిన మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్నారు.

ఇప్పటి వరకు ఇయ్యలేదు. ఆసరా పెన్షన్ రూ. 4000 కు పెంచుతామన్నారు. నిరుద్యోగ యువతకు నెలకు రూ. 4000 ఇస్తామన్నారు. 24 గంటల కరంటు ఇస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. 200 యూనిట్ల వరకు కరంటు ఫ్రీ అన్నారు, రూ. 500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తా అన్నారు. ఇందులో ఏది కూడా అమలు చేయడం లేదు. కాబట్టి దొంగ హామీలు ఇచ్చి మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపి పార్టీలకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పి, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కొల్తూరి మహేష్, కౌడే పోచయ్య, ఏనుగు మనోరంజన్ రెడ్డి,బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, జావీద్ ఖాన్, జగన్, వెంకన్న, మల్లం వెంకటేష్ గౌడ్,జిలాని పాషా, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, ఉద్యమ కారులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి



ముధోల్:27ఏప్రిల్(వుదయం ప్రతినిధి): బీజేపీ పార్టీతోనే సమగ్ర అభివృద్ధి జరుగుతుందని బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న అన్నారు. శనివారం మండల కేంద్రమైన ముధోల్ లోని ఉపాధి హామీ పనులు చేసే కూలీ ల వద్దకు వెళ్లి ఎన్నికల ప్రచారాన్ని ని ర్వహించారు. పార్లమెంట్ బీజేపీ అ భ్యర్థి గోడం నాగేష్ కు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ మహిళలకు బీజేపీ ప్రభు త్వం వచ్చిన తర్వాత అన్ని రంగాల్లో మొదటి ప్రాధాన్యతను ఇస్తుందన్నా రు. ఉపాధి హామీ పథకం కేంద్ర ప్రభు త్వం నుండి అమలైందని వారికి తెలి యజేశారు. వచ్చే నెల 13వ తేదీన ప్రతి ఒక్కరు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గోడం నాగేష్ ను అత్యధిక మెజార్టీ తో గెలిపించాలన్నారు. ఇందులో నాయకులు పాల్గొన్నారు.

# బయ్యారం మండల బి.అర్.ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**– ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే హరిప్రియ.**



బయ్యారం(వుదయం ప్రతినిధి)ఏప్రిల్ 27: మండల కేంద్రంలో మండల బిఅర్ఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షులు తాత గణేష్ అధర్యంలో మండా నవీన్ గౌడ్ నివాసంలో నిర్వహించటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఇల్లందు నియోజక వర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ,మహబూబాబాద్ జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ ఆంగోత్ బిందు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ హరిపియ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో మాజీ ఎంపి బి.అర్.ఎస్ పార్టీ అభ్యర్థి మలోత్ కవితను భారీ మెజారిటీ కోసం ప్రతి కార్యకర్త తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు హామీల పథకం పూర్తిగా విఫలమయిందని,వచ్చే నెల ఒకటవ తేదీన ఇల్లందు నుండి బయ్యారం మీదుగా మహబూబాబాద్ వెళ్ళే కేసిఆర్ బస్సు యాత్రను విజయవంతం చేయాలని ఆమె పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఛైర్పర్సన్ అంగోత్ బిందు మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందిందని,రాష్ట్ర అభివృద్ధి కోసం మరలా కేసీఆర్ పాలన రావాలని అందుకోసం ప్రతి కార్యకర్త పాటుపడాలని,రెండో దఫా అత్యధిక మెజారిటీ తో బిఅర్ఎస్ పార్టీ అభ్యర్థి మాలోత్ కవిత ను గెలిపించుకోవాలని అని అన్నారు. ఈ సమావేశానికి మాజీ సర్పంచులు, తాటి వెంకన్న, ఎంపీటీసీ వజ్జభద్రయ్య, కార్యకర్తలు,శ్రీను, నీలారపు సంపత్, రేఖ యాకయ్య, కసన బోయిన సతీష్ , కంబాల లెనిన్, దావ శ్రీకాంత్, రచ్చ చంద్రమౌళి,మందుల గణేష్, కొండూరి శరత్, పాషా, రాజేష్, చందు సందీప్, తొట్టి హరీష్, రాస మల్ల వికాస్, తదితరులు పాల్గొన్నారు.

# సభా స్థలిని సందర్శించిన ఎస్పీ సన్ ప్రీత్ సింగ్...



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మే 1వ తేదీన కోరుట్ల నియోజకవర్గ కేంద్రంలో జరగబోయే ముఖ్యమంత్రి సభా స్థలిని శనివారం సందర్శించిన జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ సన్ ప్రీత్ సింగ్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఈ సందర్భంగా అధికారులకు పూర్తి భద్రత ఏర్పాట్లు పర్యవేక్షించాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ తో పాటు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ జువ్వాడి నర్సింగరావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎన్నికల పాటల సిడిని ఆవిష్కరణ...



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) వచ్చేనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి మోర్తాడులో జరిగిన కార్యక్రమంలో భాగంగా ఎన్నికల కోసం పాటల సిడిని ఆవిష్కరించారు ఈసందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాల్సిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు అంతకుముందు మాట్లాడిన బాల్కొండ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ముత్యాల సునీల్ రెడ్డి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో బాల్కొండ నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రానున్నట్లు తెలిపారు ఈ పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు స్థానం నుండి పోటీ చేస్తున్న సీనియర్ నాయకులు తాటిపర్తి జీవన్ రెడ్డికి నిజామాబాద్ పార్లమెంటు స్థానం పరిధిలోని కోరుట్ల అసెంబ్లీ సెగ్మెంట్ నుండి అత్యధిక మెజారిటీ వస్తుందని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు పేర్కొన్నారు ఈ సిడిని కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నరసింగరావు సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావుల ఆధ్వర్యంలో రచయిత తేలుకంటి గంగాధర్ రచన గానం చేశారు ఈ ఆవిష్కరణ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అల్లూరి మహేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు బుస రాజేష్ అజయ్ బద్దం గౌతంరెడ్డి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బ్రిడ్జి నిర్మాణం పూర్తి చేయండి మహాప్రభో..!

**– నీలహళ్లి ం పాతపాలెం గ్రామాల ప్రజలు**



గద్వాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): ధరూర్ మండల పరిధిలోని నీలహళ్లి గ్రామ సమీపంలో ఉన్న వాగు బ్రిడ్జి వంతెన పనులు ముందుకు సాగడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శనివారం వాగు బ్రిడ్జి నిర్మాణం పనులను నీలహళ్లి గ్రామ ప్రజలు పరిశీలించారు. కాంట్రాక్టర్ ని చరవాణి ద్వారా వివరణ అడుగగా ఇప్పటికే చేసిన పనులకు నిధులు మంజూరు కాలేదని నిధులు ఆలస్యం అవుతుండడంతో పనులు నిలిపివేశామని కాంట్రాక్టర్ పొంతన లేని సమాధానం ఇస్తున్నారని తెలిపారు. ఏది ఏమైనా వచ్చే వర్షాకాలం నాటికి వాగు బ్రిడ్జి నిర్మాణం పూర్తి కాకపోతే రెండు గ్రామాల మధ్య రాకపోకలకు ఇబ్బందికరంగా మారుతుందని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం, జిల్లా ఉన్నతాధికారులు స్పందించి బ్రిడ్జి నిర్మాణం పనులు ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని నీలహళ్లి గ్రామ ప్రజలు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు చిలుక మునేప్ప, కృష్ణమూర్తి ,విజయేంద్ర, రఫీ,నాగరాజు, ఆంజనేయులు, పాండు, సాయిబాబు, బుల్ల వీరన్న, మేకల కర్రెప్ప,లైట్ సాయన్న, గురు వీరన్న,తదితరులు పాల్గొన్నారు.

# 5 గ్యారంటీల మేనిఫేస్టో కార్డులను అందజేసిన

**– జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ**



గద్వాల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజల కొరకు పార్లమెంటు ఎన్నికలలో మేనిఫేస్టో లో భాగంగా ప్రవేశపెట్టిన 5 గ్యారెంటీ కార్డులను కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ, జెడ్పి చైర్ పర్సన్ సరితమ్మ చేతుల మీదుగా మాజీ కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్ అందుకున్నారు. ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వం ఏమి అభివృద్ధి చేసిందో రానున్న పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించి ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అయితే జరిగే అభివృద్ధిని ప్రజలకు తెలిపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విధంగానే కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసుకొన్నెందుకు గాను ప్రతి కార్యకర్త గ్యారంటీ కార్డులతో ఇంటికి తిరిగి ప్రచారం చేయాలని సరితమ్మ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మొహమ్మద్ ఇసాక్, మాజీ కౌన్సిలర్ తుమ్మల నర్సింహులు, దౌదర్ పల్లి గోపాల్ వర్మ, నంబర్ నర్సింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# గ్రామ దేవత వద్ద ప్రత్యేక పూజలు. బిజెపి నాయకులు



ఖానాపురం ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని నూతనంగా యంత్ర విగ్రహ ప్రతిష్టాపన చేసిన గ్రామ దేవత బొడ్రాయి వద్ద నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ గుడిపూడి రాధాకృష్ణ, నియోజకవర్గ బిజెపి నాయకుడు డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, అసెంబ్లీ ప్రభారీ సత్యపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీ రేసు శ్రీనివాస్, మహబూబాబాద్ పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రాంచంద్రా రెడ్డి, నియోజకవర్గ సోషల్ మీడియా కన్వీనర్ కోమల్ల సప్తగిరి రెడ్డి, నర్సంపేట పట్టణ అధ్యక్షుడు శీలం రాంబాబు గౌడ్, ప్రధాన కార్యదర్శి కొంపెల్లి రాజు, మండల కార్యదర్శి భూడిద ముకేశ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షులు ఈసం లక్ష్మినారాయణ, పట్టణ బీజేవైఎం అధ్యక్ష కార్యదర్శులు అచ్చ దయాకర్, భవాని శంకర్, రూరల్ బీజేవైఎం అధ్యక్షుడు ఆముదాల రమేష్, బూత్ అధ్యక్షులు గోలి అరవింద్ రెడ్డి, దుంకదువ్వ రంజిత్, ఎర్ర రాజు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నోటాను అమలు చేస్తున్న 14వ దేశం భారత్

2013న సెప్టెంబర్ 27న సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు తర్వాత.. ఓటర్లకు నోటా ఆప్షన్ అందించిన 14వ దేశంగా దేశంగా భారత్ అవతరించింది. భారతదేశానికి ముందు, అమెరికా, కొలంబియా, ఉక్రెయిన్, రష్యా, బంగ్లాదేశ్, బ్రెజిల్, ఫిన్లాండ్, స్పెయిన్, ఫ్రాన్స్, చిలీ, స్వీడన్, బెల్జియం, గ్రీస్ దేశాల్లో నోటా అమల్లో ఉంది. వీటిలో కొన్ని దేశాలలో నోటాకు ఎక్కువ ఓట్లు వస్తే ఎన్నిక రద్దు చేయబడుతుంది. అయితే భారత్లో ఇలాంటి నిబంధనలు లేవు.

# తక్కువ వడ్డీకే హెూమ్ లోన్ కావాలా? టాప్-5 బ్యాంకుల లిస్ట్ ఇదే.. చెక్ చేసుకోండి!

త్త ఇల్లు, అపార్ట్మెంట్ కొనాలంటే ప్రస్తుత రోజుల్లో బ్యాంకుల్లో లోన్ తీసుకోవాల్సి వస్తోంది. ఇళ్ల ధరలు ఆ స్థాయిలో ఉన్నాయి. హెూమ్ లోన్ త్వరగా వచ్చేందుకు బ్యాంకులో వేగంగా లోన్ ప్రాసెస్ అవుతుందో, దానినే ఎంపిక చేసుకోవడం మంచింది. దాంతో పాటుగా తక్కువ వడ్డీ రేటు ఇచ్చే బ్యాంకులను ఎంచుకోవడం తెలివైన ఎంపికగా చెప్పవచ్చు. వడ్డీ రేటులో స్వల్ప తేడా ఉన్నా మెచ్యూరిటీ నాటికి వడ్డీ మొత్తంలో చాలా తేడా కనిపిస్తుంది. 10 బేసిస్ పాయింట్లు తక్కువ వడ్డీ రేటు ఉన్నా ఆ బ్యాంకుకే ప్రాధాన్యం ఇవ్వాలని నిపుణులు సూచిస్తుంటారు.

ఉదాహరణకు 9.8 శాతం వడ్డీపై రూ. 50 లక్షల హెూమ్ లోన్ తీసుకుంటే.. 10 ఏళ్ల వరకు ప్రతి నెలా రూ. 65,523 ఈఎంఐ చెల్లించాలి. అదే వడ్డీ రేటు 10 శాతం ఉంటే రూ. 66,075 ఈఎంఐ చెల్లించాల్సి వస్తుంది. ఇక్కడ తేడా 20 బేసిస్ పాయింటే అయినా పదేళ్లకు రూ. 66,240 అధికంగా చెల్లించాల్సి వస్తుంది. అందుకే తక్కువ వడ్డీ రేటు ఉండే బ్యాంకులనే ఎంపిక చేసుకోవాలి.

# మాలోత్ కవిత కి మతిభ్రమించిమాట్లాడుతున్నారు

- బలరాం నాయక్ ని విమర్శించే స్థాయి అర్హత మాలోత్ కవితకు లేదు
- మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టిందే కాంగ్రెస్
- ఓటమి భయంతో కారు పార్టీ నాయకులు కారుకూతలు కుస్తున్నారు
- ఎంపీగా గెలిచి ములుగు నియోజకవర్గానికి ఏమి చేసావు అని ఓట్లు అడగటానికి వస్తున్నావు
- మహబూబాబాద్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయం
- కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్



ములుగు, ఏప్రిల్,27, టవు దయం. ప్రతినిధి: శనివారం రోజు ములుగు జిల్లా కేంద్రములో జరిగిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్ ఈ సందర్భంగా మాట్లాడుతూ మలోత్ కవిత ఎంపీ గా గెలిచి ములుగు నియోజక వర్గం లో తట్టెడు మట్టి పోసిన పాపాన పోలేదు అని గెలిచిన నాటి నుండి ములుగు వైపు తలెత్తి చూడని మీరు కాంగ్రెస్ పార్టీ నీ మా అభ్యర్థిని విమర్శిస్తారా మీకు మీ కుటుంబానికి రాజకీయ భిక్ష పెట్టింది కాంగ్రెస్ పార్టీ అని మర్చిపోయారా ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలి మా నాయకులు రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క పోరాటాల ఫలితంగా ఈ రోజు గిరిజన యూనివర్సిటీ మెడికల్ కళాశాల,ములుగు మున్సిపాలిటీ, మల్లం పెల్లి మండలం సాధించుకున్నాం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే మంత్రి వర్యులు సీతక్క ప్రత్యేక దృష్టి సారించింది సుమారు 300 కోట్ల రూపాయల నిధులతో రోడ్లు భవనాలు, సీసీ రోడ్లు అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రజల ఇచ్చిన హామీ ప్రకారం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 5 గ్యారంటీ లు అమలు చేశాం ఆగస్టు 15 లోపు 2 లక్షల రుణమాఫీ చేస్తాం అని ప్రజలు కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించడానికి సిద్ధంగా ఉన్నారని బిఆర్ఎస్ బిజెపి నాయకులకు ఓటమి భయం పట్టుకొని ఇష్టమున్నట్లు మాట్లాడితే ప్రజలే మీకు తగిన గుణపాఠం చెబుతారని కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్థి బలరాం నాయక్ గతం లో కేంద్ర మంత్రి గా సీతక్క ఎంఎల్ఏ గా ఉన్నప్పుడు ములుగు ఏరియా హాస్పటల్ కు నిధులు నేషనల్ హైవే ఏటూరు నాగారం వేంకటా పురం మధ్య బ్రిడ్జి నిర్మాణం కస్తూర్బా స్కూల్స్,సబ్ స్టేషన్లు ఇలా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారు అని కేంద్రములో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం బలరాం నాయక్ కేంద్ర మంత్రి అవడం ఖాయమని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అయిజ పెద్దవాగుపై నిర్మించిన బ్రిడ్జిని పూర్తి చేయరా!



అలంపూర్ ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి): అయిజ మండల కేంద్రంలో ఎన్నికలకు ముందు ఆగమేఘాల మీద బ్రిడ్జి కూల్చి కొత్త నిర్మాణం చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే, బ్రిడ్జి కూల్చితే కూల్చారు ప్రజలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపలేదు ఏ బ్రిడ్జి కొత్తగా నిర్మిస్తున్నా కొత్త రోడ్డును పోయే మార్గాన్ని చేసి కూల్చుతారు. అటువంటి ఆలోచన లేవీ చేయకుండానే ఈ పని చేయడం దారుణం. ఇంతటి దుర్మార్గం చేసిన వారు పాలకులు ఎవరైనా సరే త్వరగా అందుబాటులోకి తీసుకురాక పోవడం దారుణం, నీలకంఠేశ్వర దేవాలయం దగ్గర ఉన్న ఇరుకు దారిలో ప్రజలు పడుతున్న అవస్థలు బాధలు, వర్ణనాతీతం, ఎన్నిసార్లు ట్రాఫిక్ జామ్ అవుతుందో లెక్కలేదు, ప్రతి ఒక్కరూ తిట్టుకుంటూ పోయే వారే తప్ప దీనికి పరిష్కారం నేటికి చూడకపోవడం సిగ్గుచేటయినా విషయం. ఇటు మునిసిపాలిటీ గాని, ఎమ్మెల్యే గానీ, ఎమ్మెల్సీ గాని నేటికీ సమస్య వైపు తొంగి చూడకపోవడము సిగ్గు చేటు, ఆర్ అండ్ బి డిపార్ట్మెంట్, విద్యుత్ శాఖ సమన్వయం లోపం వల్ల జాప్యం అవుతుంది అని చెబుతున్నారు తప్ప ఇన్ని వేల మంది పడుతున్న బాధలను తొలగించడం లేదు. కరెంట్ శాఖ వల్లే ఆలస్యం అవుతుందని ఆర్ అండ్ బి, ఆర్ అండ్ బి ప్లాన్ లేకపోవడం వల్ల ఆలస్యం అవుతుందని కరెంట్ శాఖ అంటున్నారు తప్ప త్వరగా పూర్తిచేయాలనే ధ్యాస లేదనే వాస్తవ%శీ%, అయిజ రెండు భాగాలుగా విడిపోయింది ప్రజలు ఏటి అవతల ఏటి ఇవతల అని నవ్వుకుంటున్నారు. కొత్త బస్టాండు పాత బస్టాండ్ గా మారిపోయింది. బయట నుండి వచ్చిన వారికి అగమ్య గోచరంగా ఎటుపోవాలో దిక్కుతోచని స్థితిలో పోతున్నారు. బాధలు పడే వారందరూ తిట్టుకుంటున్నారు, అయితే ఈ సమస్యను గతం నుండి కూడా పాలకులు పట్టించుకున్న సందర్భాలు తక్కువ ప్రతిదీ పోరాడి సాధించుకున్నదే ఎక్కువ. ఈలోగా ప్రభుత్వాలు మారాయి ఎమ్మెల్సీ చల్లా పట్టించుకుంటాడేమో అని ఎదురుచూసిన ప్రజలకు నిరాశ మిగిలింది. చల్లా చలువతో గెలిచిన విజయుడు ఈవైపు కన్నెత్తి చూడలేదు. గవర్నమెంట్ లో ఉన్న సంపత్ ఆయినా ఈ సమస్యను పరిష్కరిస్తాడు అనుకుంటే అది జరగడం లేదు. ఇక అయిజ ప్రజలకు దిక్కు ఎవరు? ప్రజలను పట్టించుకునే నాధుడే లేడా! అయిజ ప్రజలు అందరు పార్టీలకు అతీతంగా పట్టింపులు లేకుండా కలిసి పోరాడితే తప్ప పరిష్కారం కానరావడం లేదు. అయిజ ప్రజలు అందరూ ఆలోచించండి.

## సైనికుల్లా పనిచేసి ఎంపీ అభ్యర్థిని గెలిపించుకోవాలి :ఎమ్మెల్యే బొజ్జు



జన్నారం,ఏప్రిల్ 27(వుదయం ప్రతినిధి) మండల కాంగ్రెస్ నాయకులతో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మే 13న జరగబోయే పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమై ప్రతి కార్యకర్త ఒక సైనికుడిగా కష్టపడి అదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ భారీ మెజారిటీతో గెలిపించే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజఫర్ అలీ ఖాన్,మేకల మాణిక్యం,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మండల ఎన్నికల ఇంచార్జ్ మిక్కిలినేని రాజశేఖర్,సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య,గుర్రం మోహన్ రెడ్డి,టేకుమట్ల పంకజ,వీరలక్ష్మి, సుగుణ అధిక సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## సుడిగాలి పర్యటన చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



చెన్నరావుపెట. ఏప్రిల్. 27. (వుదయం పతినిధి): నియోజకవర్గంలో నేడు జరిగిన పలు శుభకార్యాలకు హాజరైన గౌరవ మాజీ శాసనసభ్యులు శ్రీ. పెద్ది సుదర్శన్ రెడ్డి. పాత ముగ్దుంపురం, చెన్నరావుపేట మండలం. బిఆర్ఎస్ పార్టీ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ లిశ్రీమతి/శ్రీ. సుంకరి లావణ్య – సాంబయ్య"లి గార్లు నిర్మించుకున్న నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. జీడిగడ్డ తండా చెన్నరావుపేట మండలం.బిఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీమతి/శ్రీ. సునావత్ కౌసల్య – బాలు నాయక్"లి దంపతుల కుమార్తె 'రమ్య – ప్రవీణ్' ల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. . బాలు తండా, ధర్మరావుపేట, ఖానాపూర్ మండలం. బిఆర్ఎస్ పార్టీ నాయకులు లిశ్రీమతి/శ్రీ. బానోతు లక్ష్మీ వీరన్న నాయక్"లి దంపతుల కుమార్తె లి'రమ్య – రాజు'లి ల వివాహా వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, ఎంపిపి, ఎంపిటిసిలు, జెడ్పి కోఆప్షన్ సభ్యులు, పి ఎ సి ఎస్ చైర్మన్లు, మాజీ ఎంపిపి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, గ్రామ పార్టీ నాయకులు, తాజా మాజీ సర్పంచ్ లు క్లస్టర్ భాద్యులు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదు వరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పార్లమెంట్ అభ్యర్తి బలరాం నాయక్



చెన్నారావుపేట ఏప్రిల్. 27 (వుదయం ప్రతినిది): నూతన దంపతులను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంట్ అభ్యర్తి పోరిక బలరాం నాయక్ లు ఆశీర్వదించారు..చెన్నారావు పేట మండలం లింగపురం గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్,వర్కింగ్ ప్రెసిడెంట్ తప్పేట రమేష్ సోదరుడు సునీల్–అఖిల ల రిసెప్షన్ వేడుకకు హాజరైన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి,పార్లమెంట్ అభ్యర్తి బలరాం నాయక్ లు నూతన దంపతులకు ఆశీర్వాదం అందించారు.వీరి వెంట పులి అనీల్ కుమార్,పీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,పెండెం రామ నంద్,జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి,నియోజకవర్గ కన్వీనర్ తక్కల పెల్లి రవీందర్ రావు,మార్కెట్ కమిట్ మాజీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి,మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్,నర్సంపేట మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మహిళ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు పార్వతమ్మ,ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఓర్సు తిరుపతి, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్య గౌడ్,బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్,వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దేన రమేష్, వివిధ హెూదాల్లో ఉన్న మండల కమిటీ నాయకులు,ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆయా గ్రామాల తాజ మాజీ సర్పంచులు,యువజన కాంగ్రెస్ నాయకులు,మాజీ ఉప సర్పంచ్ లు, వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, మండల నాయకులు, లింగపురం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పరపల్లి గ్రామంలో దలితుడిపై దాడి



చెన్నరావుపెట ఏప్రిల్ 27. (వుదయం ప్రతినిధి ): పాత కక్షలు మనసులో పెట్టుకొని దళితుడైన మంద మధుకర్ పై రాడ్లతో దాడికి పాల్పడిన వట్టే శ్రీను, వట్టే రవికిరణ్, దొండకొండ కర్ణాకర్ మరియు కట్కూరి రాజు ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన మంద మధుకర్

## గ్రామ దేవత వద్ద ప్రత్యేక పూజలు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థి.

ఖానాపురం ఏప్రిల్ 27 వుదయం ప్రతినిధి: మండలంలోని అశోక్ నగర్ గ్రామంలోని శుక్రవారం నూతనంగా యంత్ర విగ్రహ ప్రతిష్టాపన చేసిన గ్రామ దేవత బొడ్రాయి వద్ద శనివారం ఉదయం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు అభ్యర్థి పోరిక బలరాంనాయక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి నూతన గ్రామ దేవత బొడ్రాయి వద్ద కొబ్బరికాయ కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ పులి అనిల్, పిసిసి సభ్యులు రంజిత్ రెడ్డి, రామానంద్, జిల్లా అధికార ప్రతినిధి తక్కలపల్లి రవీందర్ రావు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు బానోత్ లక్ష్మణ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఏల్టి శ్రీనివాస్, నాయకులు గట్టి సారంగపాణి, ప్రవీణ్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బండి సంజయ్ సూరమ్మ ప్రాజెక్టు ఎప్పుడైనా సందర్శించావా....

- మంత్రి పొన్నం ప్రభాకర్
- నరేంద్ర మోడీ నియంతృత్వ పాలనకు చరమగీతం పాడుదాం...
- ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



కోరుట్ల ఏప్రిల్ 27 (వుదయం ప్రతినిధి) ప్రజల ఆశీర్వాదంతో రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం అందిస్తున్నాం ఆడ తల్లులకు గౌరవం ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు 10 లక్షల రూపాయల వరకు ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నామని 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగస్టు 15లోగా రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చారన్నారు రాజీనామా డ్రామా ఆపు స్పీకర ఫార్మాట్లో లేక పంపు అన్నారు ఆగస్టు 15న నువ్వు మాజీ ఎమ్మెల్యే కావడం ఖాయమన్నారు బిజెపి అభ్యర్థి బండి సంజయ్ కుమార్ పొన్నం ప్రభాకర్ తల్లిని అవమానించే విధంగా మాట్లాడారన్నారు అలాంటి బండి సంజయ్ ని ఓడ కొట్టాలని కోరారు బండి సంజయ్ సూరమ్మ ప్రాజెక్టుని ఎప్పుడైనా సందర్శించావా అని ప్రశ్నించారు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో సూరమ్మ ప్రాజెక్టు ద్వారా నీరు అందిస్తామన్నారు వినోద్ కుమార్ నీకు 10 సంవత్సరాలు అధికారం ఇస్తే మోత్కూరుపేట చందుర్తి రోడ్డు ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలన్నారు బిఆర్ఎస్ పని అయిపోయిందని కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు మణిపూర్ నుండి ముంబై వరకు పాదయాత్ర చేసి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దామన్నారు మాది పేదల ప్రభుత్వం గరీబ్ కు హటావో ప్రభుత్వం రాజేందర్రావు విద్యావేత్త చదువుకున్న వారు కాబట్టి అలాంటి వారిని గెలిపించాలని కోరారు వారి తండ్రి ఎమ్మెల్యే ఎమ్మెల్సీ మార్క్ పెడు పెడ్ చైర్మన్గా పని చేశారన్నారు ఇక్కడ ఎంపీగా రాజేందర్రావు గెలిస్తే మనకి మరింత అభివృద్ధి సాధించవచ్చునని తెలిపారు ఎమ్మెల్యేకు తోడుగా ఎంపీ ఉంటే బాగుంటుందన్నారు భీమారం కి జూనియర్ కళాశాల తీసుకొస్తామన్నారు వచ్చేనెల 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావుని గెలిపించాలని ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తెలిపారు గత కొద్ది రోజుల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తనను ఎలాగైతే గెలిపించారో ఇప్పుడు కూడా పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్రావును కూడా అదేవిధంగా గెలిపించాలని కోరారు రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసినట్లుగానే రాజేందర్రావుని గెలిపిస్తే రాహుల్ గాంధీని ప్రధానమంత్రి అవుతారని తెలిపారు నరేంద్ర మోడీని ఇంటికి సాగనంపడానికి మే 13న జరిగే ఎన్నికల్లో కాంగ్రెస్ చేతు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు 400 రూపాయలు ఉన్న గ్యాస్ సిలిండర్ను 1200 చేశారని 80 రూపాలు ఉన్న మంచి నూనెను 200 రూపాయలు చేశారన్నారు పసిపిల్లలు తాగే పాల వాటిపై కూడా పన్నులు వేస్తున్నారన్నారు నరేంద్ర మోడీ నిరంతృత్వ పాలనకు చరమగీతం పాడుదాం అన్నాడు ఢిల్లీలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని కోరారు నరేంద్ర మోడీ నల్లధనం వెలికి తీసి పేదవాడి ఖాతాలో 15 లక్షల రూపాయలు వేస్తామన్నారు కానీ 15 పైసలు కూడా ఇప్పటివరకు వేయలేదు అన్నారు ఉద్యోగాలు ఇస్తామన్నారు మన మండలంలో ఒక్కరికైనా కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం వచ్చిందా అని ప్రశ్నించారు కేంద్రం బిజెపి ప్రభుత్వం మళ్ళీ ఉండాలా ఆలోచించండి కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## రఘునాధపురం లో బూర నర్సయ్య గౌడ్ కి పద్మశాలీల ఘన సన్మానం



యా ద్యాద్రి భువనగిరి / రాజాపేట, ఏప్రిల్ వుదయం ప్రతినిధి : రాజపేట మండలం రఘునాధపురం గ్రామంలో శనివారం శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం భవనంలో ఏర్పాటుచేసిన పద్మశాలి ఆత్మీయ సమ్మేళనాన్ని ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా చేనేత మరియు మరమగ్గల కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బింగి సుదర్శన్ మాట్లాడుతూ చేనేత మరియు పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను స్థితిగతులను వారికి విన్నవించి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ చేనేత మరియు పవర్ లూమ్స్ కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్ని విధాల నేత మరమగ్గాల కార్మికులందరినీ ఆదుకుంటానని తెలిపారు.

ఈ సందర్భంగా వారిని పద్మశాలి కుల బంధువులందరూ చేనేత శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం సభ్యులు నాయకులు కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం బంగారు మైసమ్మ ఆలయం వద్ద ప్రత్యేక పూజలు



యాదాద్రి భువనగిరి / రాజాపేట, ఏప్రిల్ వుదయం ప్రతినిధి : రాజపేట మండల కేంద్రంలో శనివారం బంగారు మైసమ్మ వద్ద పూజలు చేసి కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎంపీగా భారీ మెజార్టీతో గెలుపు కొరకు ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. కరపాత్రాల పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు మహేందర్ గౌడ్, జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు మూడవ రాంజీ నాయక్, మండల ఎస్టీ సెల్ నాయకుడు అధ్యక్షుడు భూక్య మన్య నాయక్, నాయకులు నమిలే కేదార్ గౌడ్, నరిశెట్టి కనకయ్య, టౌన్ అధ్యక్షుడు ఐరేని నవీన్ కుమార్, రాంగళ్ళ శీను, పెద్దోళ్ల ప్రభాకర్, సోమరం కిష్టయ్య, సగ్గు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# చేనేత, మరమగ్గల కార్మికుల సమస్యలు పరిష్కరిస్తా – బూర నర్సయ్య గౌడ్



యాదాద్రి భువనగిరి / రాజాపేట : ఏప్రిల్ వుదయం ప్రతినిధి : చేనేత, మరమగ్గల కార్మికుల సమస్యలు పరిష్కరిస్తానని మాజీ ఎంపీ భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని రఘునాధపురం, రాజపేట గ్రామాలలో పద్మశాలీలతో ముఖాముఖిగా పాల్గొని సమస్యలపై చర్చించారు. చేనేత మరియు మరమగ్గల కార్మికులను కలసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ రఘునాథ మార్కండేయ పద్మశాలి సంఘం కార్యనిర్వాహక అధ్యక్షులు బింగి సుదర్శన్ మాట్లాడుతూ చేనేత మరియు పవర్ లూమ్స్ కార్మికుల సమస్యలను స్థితిగతులను వారికి విన్నవించి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ చేనేత మరియు పవర్ లూమ్స్ కార్మికుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తానని అన్ని విధాల నేత మరమగ్గాల కార్మికులందరినీ ఆదుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా వారిని పద్మశాలి కుల బంధువులందరూ చేనేత శాలువాతో ఘనంగా సత్కరించారు. సందర్భంగా ఆర్.ఎం.పి డాక్టర్లు బూర నర్సయ్య గౌడ్ ను కలిసి శాలువాతో సత్కరించి సమస్యలు విన్నవించుకోగా గెలిచిన వెంటనే ఆర్.ఎం.పి డాక్టర్లకు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. రాజపేట మండల బిజెపి పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పద్మశాలి కులస్తులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, కర్నాటి ధనుంజయ, యేన్నం శివకుమార్, వట్టిపల్లి శ్రీనివాస గౌడ్, పడాల శ్రీనివాసులు, రచ్చ శ్రీనివాసులు, చిరిగే శ్రీనివాసులు, బోట్ల సంపత్ కుమార్, కాయతి బాల్ రెడ్డి, బస్వ లింగం, పుట్ట వీరయ్య, కానుగంటి శ్రీనివాస్ రెడ్డి, గుజ్జ రామచంద్రం, జాంగిర్, పొట్ట బత్తిని నరేందర్, పిష్కే వెంకటేశం, బొడ్డుల బిక్షపతి, బిర్రు సురేష్, డాక్టర్ ఆంజనేయులు, డాక్టర్ బోగా జ్ఞానేందర్, బాలకిషన్, చిరంజీవులు తదితరులు పాల్గొన్నారు.

# భువనగిరి కమలంలో కుమ్ములాటలు ముంచుతాయా



**నల్గోండ :** రాష్ట్రంలోని 17 లోక్ సభ నియోజకవర్గాలో పోటీలో ఉన్న ఆ పార్టీ , తమ అభ్యర్థులు కచ్చితంగా గెలుస్తారన్నఅంచనాలో ఉన్న స్థానాలను ఏ కేటగిరీగా, కష్టపడితే గెలుస్తామన్న ధీమా ఉన్న స్థానాలను బి కేటగిరీగా, గట్టిపోటీ ఇచ్చి గౌరవ ప్రదమైన స్థాయిలో ఓటింగ్ శాతం నమోదు చేస్తామన్న నియోజక వర్గాలను సి కేటగిరీగా విభజించుకుని ఆ మేర వ్యూహాలు రచించుకుందని చెబుతున్నారు.అలాంటి వాటిలో బి కేటగిరిలో అంటే, కొద్దిగా కష్టపడితే గెలిచే అవకాశం ఉన్న సీట్లలో భువనగిరి ఒకటి. ఇక్కడి నుంచి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ అభ్యర్థిగా బరిలో ఉన్నారు. ఇపుడు అభ్యర్థికి, స్థానిక నేతల మధ్య పొసగకపోవడం సమస్యగా మారింది.భువనగిరి బీజేపీలో సీనియర్ నాయకుల మధ్య గ్రూప్ గొడవలు జరుగుతున్నాయని సమాచారం అందుతోంది. నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ సీనియర్లను పక్కన పెట్టి, కేవలం తన సామాజిక వర్గానికే ప్రాధాన్యం ఇస్తూ.. కుల రాజకీయాలు చేస్తున్నారన్నది పార్టీ నాయలకు ఆరోపణ.జిల్లా అధ్యక్షుడు శ్యాంసుందర్ రావు, 2023 అసెంబ్లీ ఎన్నికల్లో భువనగిరి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన గూడూరు నారాయణరెడ్డి వంటి సీనియర్ నేతలతో ఎంపీ అభ్యర్థి బూరకు పొసగడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మరో ఇరవై రోజుల్లోపే పోలింగ్ జరగనున్న తరుణంలో పార్టీ నాయకుల మధ్య జరుగుతున్న గ్రూప్ వార్ తో పార్టీ శ్రేణులు అయోమయంలో పడ్డాయి. ప్రచారంలో తమను పట్టించుకోక పోవడం, తమను పక్కన పెట్టి, ఏక పక్షంగా వ్యవహరించడం వంటి ఆరోపణలు పార్టీ నాయకుల నుంచి వస్తున్నాయి.పార్టీ నాయకులు కొందరు మరో అడుగు ముందుకేసి పార్టీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ బీఆర్ఎస్ కు కోవర్ట్ గా పనిచేస్తున్నారని కూడా ఆరోపిస్తున్నారు. వాస్తవానికి డాక్టర్ బూర 2014 లో బీఆర్ఎస్ నుంచి ఇదే నియోజకవర్గంలో ఎంపీగా విజయం సాధించారు.అదే బీఆర్ఎస్ నుంచి 2019 లో 5వేల ఓట్ల స్వల్ప తేడాతో ఓటమి పాలయ్యారు. మునుగోడు అసెంబ్లీ నియోజకవర్గానికి 2021 లో జరిగిన ఉప ఎన్నికల సమయంలో ఆయన బీఆర్ఎస్ ను వీడి బీజేపీ కండువా కప్పుకున్నారు. ఈ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ టికెట్ తెచ్చుకుని పోటీలో ఉన్నారు.రాజకీయ భవిష్యత్ కోసమే బీఆర్ఎస్ ను వీడిన బూర నర్సయ్య గౌడ్ ఎందుకు తన ఓటమిని తానే చేజేతులా కొనితెచ్చుకుని వద్దనుకుని వదిలేసి వచ్చిన పార్టీకి కోవర్ట్ గా పనిచేస్తారని బూర వర్గం ప్రశ్నిస్తోంది. ఈ ఆరోపణలు చేస్తున్న గూడూరు నారాయణ రెడ్డి వంటి నాయకులు కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వచ్చిన వారు. గూడూరు నారాయణ రెడ్డి టీపీసీసీకి రాష్ట్ర కోశాధికారి పదివిలో కూడా కొనసాగారు.కాంగ్రెస్ తో తనకున్న పరిచయాలు, సంబంధాలతో తమ సామాజిక వర్గానికి చెందిన కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు కోసం లోపాయికారిగా పనిచేస్తున్నారని , అందుకే బీజేపీ శ్రేణుల్లో అభద్రతను, అయోమయాన్ని కలిగించేందుకు ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని బూర నర్సయ్య గౌడ్ వర్గం ప్రతి విమర్శలు చేస్తోంది. మొత్తంగా భువనగిరి నియోజకవర్గంలోని బీజేపీ సీనియర్ నాయకుల మధ్య జరుగుతున్న ఈ దాగుడుమూతలు ఎన్నికల ఫలితాలపై ప్రభావం చూపిస్తుందన్న అభిప్రాయం పార్టీలోని తటస్థ వర్గం నుంచి వ్యక్తమవుతోంది.

# పట్టభద్రుల స్థానం నుంచి తీన్మార్ మల్లన్నకు చాన్స్



**హైదరాబాద్ :** నల్గొండ, ఖమ్మం, వరంగల్ గ్రాడ్యుయేట్ స్థానం ఎమ్మెల్సీ ఎన్నిక షెడ్యూల్ విడుదలైంది. మే 2వ తేదీన నోటిఫికేషన్, మే 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరిస్తారు. 13న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. 27న పోలింగ్, జూన్ 5వ తేదీన కౌంటింగ్ ఉంటుందని ఎన్నికల సంఘం అధికారికంగా ప్రకటించింది. జనగామా నియోజకవర్గం నుంచి పల్లా రాజేశ్వర్ రెడ్డి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో తన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశారు. దీంతో ఎన్నిక అనివార్యమైంది. ఇప్పటికే ఎన్నికల సంఘం పట్టభద్రుల ఓటరు నమోదు ప్రక్రియను ప్రారంభించింది. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జర్నలిస్టు తీన్మార్ మల్లన్నకు కాంగ్రెస్ టికెట్ కేటాయించింది. యూత్, గ్రాడ్యుయేట్లలో మంచి ఫాలోయింగ్ ఉన్నందున తీన్మార్మల్లన్న కు చాన్స్ వచ్చింది. తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ కుమార్ .. తెలంగాణ రాజకీయల్లో పరిచయం లేని వ్యక్తి. ఇప్పుడు ఆయన కాంగ్రెస్ కు సపోర్టుగా ఉన్నారు. ఆయన పేరును కరీంనగర్ లోక్ సభకు కూడా పరిశీలించారు. అసెంబ్లీ టిక్కెట్ కోసం కూడా ప్రయత్నించారు. అయితే ఇప్పుడు ఆయనకు పాత అవకాశమే కొత్తగా వచ్చింది. అదే ఎమ్మెల్సీ. ఎమ్మెల్యేగా గెలిచిన పల్లా రాజేశ్వర్ రెడ్డి రాజీనామా చేయడంతో వచ్చిన పట్టభద్రుల ఎమ్మెల్సీకి కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను ప్రకటించారు.నిజానికి ఈ స్థానానికి 2021లో ఎన్నికలు జరిగినప్పుడు మల్లన్న ఇండిపెండెంట్ గా పోటీ చేశారు. తెలంగాణ ఉద్యమ నేత కోదండరాంను కూడా దాటేసి రెండో స్థానంలో నిలిచారు. 2021లో జరిగిన నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీఆర్ఎస్ అభ్యర్థి పల్లా రాజేశ్వర్ రెడ్డికి గట్టి పోటీ ఇచ్చారు. అప్పట్లో బీఆర్ఎస్ అధికారంలో ఉంది. పల్లా రాజేశ్వర్ రెడ్డి విద్యా సంస్థల అధినేత. ఆయన తన నెట్ వర్క్ను ఉపయోగించుకుని పట్టభద్రుల ఓట్లను పెద్ద ఎత్తున ఎన్‌రోల్ చేయించారు. పకడ్బందీగా పోల్ చేయించుకోగలిగారు. అయినా రెండో స్థానంలో నిలిచారు నవీన్ కుమార్.రాజకీయంగా ఎదగాలనే ఆకాంక్ష ఉన్న ఆయన తరచూ ఎన్నికల్లో పోటీ చేస్తూ ఉంటారు. అంతకు ముందు హుజూర్ నగర్ ఉపఎన్నికల్లో కూడా పోటీ చేశారు. అయితే కనీస ప్రభావం కూడా చూపించలేదు. ఇ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసి.. రెండో స్థానంలో ఉన్నారు. ఉద్యమ నేతగా అందరి ప్రశంసలు పొందిన కోదండరాం కూడా ఆ ఎన్నికల్లో పోటీ చేశారు. కానీ మల్లన్న తర్వాత స్థానంలోనే ఉండిపోయారు. ఇప్పుడు కాంగ్రెస్ మద్దతుతో పోటీ చేస్తున్నందున గెలుపొందుతామన్న నమ్మకంతో ఉన్నారు. బీఆర్ఎస్ , బీజేపీ తమ అభ్యర్థుల్ని ప్రకటించాల్సి ఉంది. ఇప్పటికే మహబూబ్ నగర్ స్థానిక సంస్థ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. కోడ్ కారణంగా కౌంటింగ్ వాయిదా పడింది.

# కాంగ్రెస్ కాదు... రేవంత్ టార్గెట్



**హైదరాబాద్ :** తెలంగాణలో లోక్ సభ ఎన్నికలు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ముక్కోణపు పోరాటంలా సాగుతున్నాయి. పైకి ఇలా కనిపిస్తున్నా జరుగుతున్న రాజకీయాన్ని చూస్తే మాత్రం.. రేవంత్ వర్సెస్ బీజేపీ వర్సెస్ బీఆర్ఎస్ అన్నట్లుగా పోరాటం జరుగుతోంది. అటు భారతీయ జనతా పార్టీ, ఇటు బీఆర్ఎస్ పార్టీ కూడా పూర్తిగా కాంగ్రెస్ పార్టీని కార్నర్ చేయడం లేదు. రేవంత్ రెడ్డినే టార్గెట్ చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి సీఎంగా ఉండరని ప్రభుత్వం కూలిపోతుందని హెచ్చరికలు కూడా చేస్తున్నాయి. రేవంత్ రెడ్డి కూడా తనపై బీఆర్ఎస్, బీజేపీ కలిసి కుట్ర పన్నుతున్నాయని పాలమూరు బిడ్డ సీఎం పదవిలో ఉండకుండా చేసేందుకు కలిసిపోయారని అంటున్నారు రేవంత్ రెడ్డి ఆ రెండు పార్టీలు చేస్తున్న రాజకీయాన్ని అడ్వాంటేజ్ గా తీసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ కన్నా రేవంత్ రెడ్డే ప్రమాదకరంగా బీజేపీ, బీఆర్ఎస్ భావిస్తున్నాయా ? హామీలు అమలు చేయకపోతే రేవంత్ రాజీనామా చేస్తారా అని హరీష్ రావు సవాల్ చేశారు. రెడీ అని రేవంత్ రెడ్డి అన్నారు. లోక్ సభ ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఉంటుందో ఉండదో చెప్పలేనని కేసీఆర్ అంటున్నారు. తనతో పాతిక మంది ఎమ్మెల్యేలు టచ్ లో ఉన్నారని అంటున్నారు. కానీ తాము ప్రభుత్వాన్ని పడగొడతామని ఆయన చెప్పడం లేదు. బీజేపీ పడగొడుతుందని జోస్యం చెబుతున్నారు. అగ్రనేతలే కాదు.. కేటీయార్, హరీష్ రావు, బీజేపీలో జీ కిషన్ రెడ్డి మొదలుకుని బండి సంజయ్, లక్ష్మణ్, డీకే అరుణ, ఏలేటి మహేశ్వరరెడ్డి, రఘునందనరావుకు ప్రతిరోజు రేవంత్ ను టార్గెట్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీని విమర్శించడం కంటే రేవంత్ ను టార్గెట్ చేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీని ఓడించాలనుకుం టున్నారు. రేవంత్ రెడ్డిని రెండు ప్రదాన పార్టీలు టార్గెట్ చేస్తున్నాయంటే.. ఆయన బలం పెరిగిందనే అర్థం. నిజానికి కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేయాలి. ఆ పార్టీపై వ్యతిరేకత పెంచాలి. కానీ రేవంత్ రెడ్డిపై వ్యతిరేకత పెంచితే చాలని విజయం వస్తుందని..ఓటర్లు మారిపోతారని బీఆర్ఎస్, బీజేపీ అనుకుంటున్నాయి. ఆయన ముఖ్యమంత్రి కాబట్టి ఆయనను టార్గెట్ చేస్తున్నారని అనుకోవడానికి లేదు. రేవంత్ రెడ్డి ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం విస్తృతంగా శ్రమిస్తున్నారు .ఓ వైపు పీసీసీ చీఫ్ గా మరో వైపు సీఎంగా రెండు బాధ్యతల్ని నిర్వర్తిస్తున్నారు. కింది నుంచి ఎదిగిన రేవంత్ రెడ్డికి ఆ సామర్థ్యం ఉంది. కష్టపడి అనేకమంది ప్రత్యర్థులను ఎదుర్కొని చాకచక్యంతో సందర్భానికి తగ్గ నిర్ణయాలు తీసుకుని ఉన్నత స్థానానికి ఎదిగారు రేవంత్రెడ్డి. గ్రూపులకు నిలయమైన కాంగ్రెస్ లో చేరిన కొద్ది కాలంలోనే ముఖ్యమంత్రి అయ్యారు. చెప్పదలచుకున్నది సూటిగా సుత్తిలేకుండా చెప్పటం, విషయ పరిజ్ఞానం ఉండటం, జనాలకు ఆకట్టుకునే వాగ్ధాటి ఉండటం రేవంత్ స్టైల్. అందుకే ఆయన ప్రజల్లో తిరుగులేని నేతగా ఎదుగుతున్నారు. తెలంగాణ ఇచ్చిన పార్టీగా కాంగ్రెస్ పై ప్రజల్లో ఆదరణ ఉన్నా .. ఏకతాటిపైకి నడిపించే నాయకుడు లేకపోవడం వల్లనే రెండు సార్లు ఓడిపోయిందన్న అభిప్రాయం ఉంది. మూడో సారి ఎన్నికలు జరిగేనాటికి ఆ లోటును రేవంత్ రెడ్డి తీర్చేశారు. తనకు పీసీసీ చీఫ్ పోస్టు ఇవ్వడంపై పార్టీలో వ్యతిరేకత వచ్చినా ఆయన సమన్వయంతో సరి చేసుకున్నారు. ముఖ్యమంత్రి పదవి వచ్చినప్పుడు కూడా ఆయన అంతే అందర్నీ కలుపుకుని వెళ్లారు. ఇప్పుడు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి నేతలు కూడా ఆయనే పదేళ్లుగా సీఎంగా ఉంటారని చెబుతున్నారు. రేవంత్ రెడ్డి ఇక్కడే చాణక్యం చూపిస్తూ ఉంటారు. నల్లగొండ పర్యటనకు వెళ్లి.. కోమటిరెడ్డికి కూడా ముఖ్యమంత్రి అయ్యే అర్హత ఉందని చెబుతూ ఉంటారు. ఇలా నొప్పింపక ..తానొవ్వక అన్న పద్దతిలో రేవంత్ రెడ్డి పార్టీలో పట్టు పెంచుకుంటూ ప్రజల్లో పలుకుబడి పెంచుకుంటూ ఇతర పార్టీలకు ప్రధాన ప్రత్యర్థిగా మారారు. రేవంత్ ప్రభుత్వం ఆరు నెలల్లో కూలిపోతుందని ఒకరు, లోక్ సభ ఎన్నిక లవుతూనే రేవంత్ పతనం మొదలవుతుందని మరొకరు, ఒక ఏడాది కంటే రేవంత్ ప్రభుత్వం కొనసాగదని ఇంకొకరు రేవంత్ పతనం కాంక్షిస్తున్నారు.రేవంత్అంతకు మించి కొనసాగితే తమ ఉనికి ప్రశ్నార్థకమవుతుందని వీళ్లంతా భయపడుతున్నారన్న కాంగ్రెస్ శ్రేణులు ఆరోపిస్తు న్నాయి. బీజేపీ నేతలు కిషన్, బండి, రఘునందన్ ఇలా ప్రతిఒక్కరు ప్రతిరోజు రేవంత్ జపమే చేస్తున్నారు. తమ ఆరోపణలు, విమర్శలన్నింటినీ రేవంత్ ప్రధానంగానే చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోతుందని, పార్టీని రేవంత్ చీల్చేస్తాడని, రేవంత్ తెలంగాణా షిండే అయిపోతాడని కాంగ్రెస్ లో ఆయనపై నమ్మకం తగ్గించే వ్యూహం అమలు చేస్తున్నారు. వీరు ఎన్ని చేసినా రేవంత్ తనదైన శైలిలో ప్రచారం చేసుకుంటున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పది కిపైగా పార్లమెంట్ స్థానాల్లో గెలిపిస్తే రేవంత్ ఇమేజ్ మరింత పెరుగుతుంది. అప్పుడు మరింత ఎక్కువగా రేవంత్ వర్సెస్ ఇతర పార్టీలు అన్నట్లుగానే రాజకీయం మారుతుంది. రేవంత్ నీడలోనే కాంగ్రెస్ ఉండిపోతుంది.

## దుమారం రేపుతున్న నయవంచన పోస్టర్లు




**హైదరాబాద్ :** హైదరాబాద్ లోని అనేక బహిరంగ ప్రదేశాల్లో బీజేపీకి వ్యతిరేకంగా బ్యానర్లు వెలిశాయి. వీటిని సామాన్యులు ఆసక్తిగా తిలకిస్తున్నారు. బీజేపీకి వైఫల్యాలపై కాంగ్రెస్ పార్టీ చార్జ్ షీట్ రూపంలో వీటిని విడుదల చేసింది. గాంధీభవన్ రాష్ట్ర కాంగ్రెస్ అగ్ర నేతలు ఈ పోస్టర్లను విడుదల చేశారు. ఈ ప్రజా చార్జిషీట్ ఆవిష్కరణ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కమల్లు మాట్లాడారు. కొద్దిమంది తన స్నేహితులు, క్రోనీ క్యాపిటల్స్ కు దేశ సంపదను కట్టబెట్టేందుకు మోదీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తోందని భట్టి అన్నారు. జనాభాను కులాలు మతాలుగా విభజించి మతకల్లోలాలు సృష్టించేందుకు బీజేపీ ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందని.. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఒక రాష్ట్రంపై మరొక రాష్ట్రం దాడి చేసి సంపదను దోచుకునేదని.. ప్రస్తుతం ఈ దేశంలో మోదీ హయాంలో అదే ధోరణి కొనసాగుతోందని భట్టి ఆరోపించారు.గత పదేళ్లుగా ఈ దేశ ప్రజలను మోదీ ప్రభుత్వం ఏ విధంగా మోసం చేస్తుందో చూశాం. రాబోయే ఎన్నికల్లో గెలుపొందేందుకు మోసపూరిత హామీలు ఇస్తోంది. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని మోదీ గతంలో హామీ ఇచ్చారు. కానీ గత పదేళ్లలో ఈ హామీని అమలు చేయలేదు. ప్రపంచ వ్యాప్తంగా పేరుకుపోయిన భారతీయుల నల్లధనాన్ని వెలికి తీసి దేశంలోని పేదవాళ్ల అకౌంట్లో రూ.15 లక్షల చొప్పున జమ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ దేశంలో ఏ ఒక్క పేదవాని అకౌంట్లో 15 లక్షలు జమ కాలేదు. పెద్ద నోట్ల రద్దుతో నకిలీ కరెన్సీని అరికడతామని చెప్పారు. పదేళ్లయినా ఈ హామీకి సంబంధించిన సమాచారం కేంద్ర ప్రభుత్వం ఇవ్వడం లేదు.ప్రధాని మోదీ తన కొద్దిమంది క్రోనీ క్యాపిటల్స్ స్నేహితుల కోసం విదేశీ సంపదను ఎలా దోచిపెడుతున్నాడో యువ నేత రాహుల్ గాంధీ కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్ర నిర్వహించి వివరంగా ఈ దేశ ప్రజలకు చాటారు. దేశ సంపదను కొద్దిమం దికి కట్టబెట్టాలని చూసే మోదీ ప్రభుత్వం ఓవైపు.. కుల గణన చేసి అధిక శాతం ఉన్న జనాభాకు ఈ దేశ సంపదను పెంచాలని రాహుల్ గాంధీ మరోవైపు ఈ ఎన్నికల్లో పోరాటం చేస్తున్నారు" అని భట్టి తెలిపారు.రాజ్యాంగం, లౌకికవాదం, ఈ దేశ సంపదను కాపాడేందుకు రాహుల్ గాంధీ నిత్యం ప్రజల్లో తిరుగుతున్నారని భట్టి తెలిపారు. లౌకికవాదం ప్రజాస్వామ్యం ప్రభుత్వ ఆస్తులను కాపాడేందుకు మీడియా ముందుకు రావాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు. చార్జ్ షీట్ లో పేర్కొన్న ప్రతి విషయాన్ని ప్రతి పౌరునికి ఇంటికి చేరే విధంగా కాంగ్రెస్ సైన్యం కృషి చేయాలని డిప్యూటీ సీఎం విజ్ఞప్తి చేశారు.

## జూన్ 2 తర్వాత ఏపీ నాన్ లోకల్

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్ విభజన చట్టంలో విద్యా సంస్థల్లో ఉమ్మడి ప్రవేశాల గడువు ముగియనుండటంతో తెలంగాణ విద్యా శాఖ అధికారులు అందుకు తగ్గట్టుగా ఏర్పాట్లు చేస్తున్నారు. పదేళ్ల పాటు రెండు రాష్ట్రాల విద్యా సంస్థల్లో ఉమ్మడి ప్రవేశాలకు వీలు కల్పించిన నిబంధన గడువు జూన్ 2తో ముగియనుంది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తి కానుండటంతో విభజన చట్టంలోని నిబంధనల చెల్లుబాటు కూడా ముగియనుంది.ఖ ఏపీ స్థానికత కలిగిన విద్యార్థులకు తెలంగాణ విద్యా సంస్థల్లో ప్రవేశాలకు ఈ ఏడాదే చివరి అవకాశం కానుంది. ఇకపై ఏపీ విద్యార్థులు నాన్ లోకల్ కోటాలోనే ప్రవేశాలు పొందాల్సి ఉంటుంది.తెలంగాణలో వివిధ విద్యా సంస్థల్లో ప్రవేశాల కోసం అయా యూనివర్శిటీలు, తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి ఆధ్వర్యంలో ఏటా కామన్ ఎంట్రన్స్ పరీక్షల్ని నిర్వహిస్తుంటాయి. ఈఏపీ సెట్(గతంలో ఎంసెట్), ఐసెట్, లాసెట్, ఎడ్ సెట్ వంటి పరీక్షలతో పాటు పీజీ ఎంట్రన్స్‌లను ఆయా వర్శిటీలు నిర్వహించేవి. ఈ విద్యా సంస్థల్లో తెలంగాణ విద్యార్థులతో పాటు గత పదేళ్లుగా ఏపీ విద్యార్థులకు కూడా ప్రవేశాలు దక్కాయి.రాష్ట్ర విభజన గడువు ముగియనుండటంతో ఈ ఏడాది జూన్2లోపు జరిగే ప్రవేశ పరీక్షలకు మాత్రమే రిజర్వేషన్లు వర్తింప చేయనున్నట్టు తెలంగాణ విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం స్పష్టత ఇచ్చారు. ఏపీ విభజన చట్టం ప్రకారం విద్యా సంస్థల్లో ఉమ్మడి ప్రవేశాల నిబంధనకు గడువు 2024 జూన్2తో ముగిసిపోతుంది.ఇకపై తెలంగాణ విద్యా సంస్థల్లో ఉన్న సీట్లు మొత్తం తెలంగాణ స్థానికత కలిగిన వారికే అందుబాటులోకి వస్తాయి. ఏపీ విద్యార్థులు తెలంగాణ ప్రవేశ పరీక్షలు రాసినా నాన్ లోకల్ క్యాటగిరీలో మాత్రమే ప్రవేశాలు కల్పిస్తారు. తెలంగాణ విద్యా సంస్థల్లో ఎలాంటి రిజర్వేషన్లు వర్తించవని విద్యాశాఖ కార్యదర్శి స్పష్టత ఇచ్చారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత కొత్తగా ఏర్పాటు చేసిన మెడికల్ కాలేజీల్లో ఏపీ విద్యార్థులకు రిజర్వేషన్లు వర్తించవని గతంలోనే తెలంగాణ ప్రభుత్వం జీవోలు విడుదల చేసింది. ఆ తర్వాత ఏపీ కూడా అదే బాటలో కొత్త మెడికల్ కాలేజీల్లో ఏపీ విద్యార్థులకు మాత్రమే ప్రవేశాలు కల్పిస్తూ జీవో జారీ చేసింది.తెలంగాణ రాష్ట్రంతో ఏపీకి ఉన్న బంధం జూన్ 2 తర్వాత శాశ్వతంగా ముగియనుంది. ఇకపై దేశంలోని ఇతర రాష్ట్రాల మాదిరే ఏపీ స్థానికత కలిగిన వారు కూడా తెలంగాణలో విద్యాభ్యాసం కొనసాగించవచ్చు. వారికి ప్రత్యేకంగా ఎలాంటి ప్రభుత్వ పథకాలు, రిజర్వేషన్లు వర్తించవు.

## హైదరాబాద్‌కు తరలిన బీఆర్ఎస్ నేతలు

**సిద్దిపేట:** సీఎం రేవంత్ రెడ్డి కి మాజీ మంత్రి హరీష్ రావు రాజీనామా సవాల్ విసిరిన నేపథ్యంలో సిద్దిపేట నుండి భారీగా వెళ్లిన నేతలు, పార్టీ శ్రేణులు అభిమానులు తరలి వెళ్లారు. హైదరాబాద్ గన్ పార్క్ వద్దకు సిద్దిపేట నుండి దాదాపు 100 వాహనాల్లో బయలు దేరారు. వందలాది మంది కార్యకర్తలు ఎవరికీ వారు స్వచ్ఛందంగా హైదరాబాద్ కు వెళ్లారు.

## కాంగ్రెస్ పాలనతో విసుగు చెందిన ప్రజలు



**పెద్దపల్లి :** కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది అన్నీ ఆగినయి. నీళ్ళు లేక కాల్వ శ్రీరాంపూర్ మండలంలో పొలాలు మొత్తం ఎండిపోయాయమని పెద్దపల్లి బీ ఆర్ ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ అన్నారు. గతేడాది ఈ మండలంలో ఒక్క ఎకరా కూడా ఎండిపోలేదు. కేసీఆర్ బస్సు యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. కాంగ్రెస్ 120 రోజుల పాలనలో ప్రజలు విసుగు చెందారు. మళ్ళీ బీ ఆర్ ఎస్ రావాలని ప్రతి గ్రామగ్రామాన కోరుకుంటున్నారు. పెద్దపల్లి కాంగ్రెస్, బిజెపి అభ్యర్థులు స్థానికులు కారు. జూలపల్లి మండలం కుమ్మరి కుంటలో నేను పుట్టాను. బిజెపి కాంగ్రెస్ అభ్యర్థులది పెద్దపల్లి కాదు హైదారాబాద్. వేల కోట్లున్న వివేక్ కుటుంబం పెద్దపల్లి కి చేసింది ఏమి లేదు . వేల కొట్లున్న వివేక్ ఇక్కడ ఒక్క ఫ్యాక్టరీ పెట్టారా. వీకెండ్ నాయకులకు ఓటు వేయవద్దని అన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో నేత కార్మికుడు ఆత్మహత్య

**సిరిసిల్ల :** ఆర్థిక ఇబ్బందులతో నేత కార్మికుడు ఆత్మహత్య చేసుకున్నాడు. తంగళ్ళపల్లి మండలం ఇంద్రనగర్ గ్రామానికి చెందిన అంకారపు మల్లేశం (54) అనే వ్యక్తి అత్మహత్య చేసుకున్నాడు. గత కొద్ది చేనేత వస్త్ర రంగంలో సంక్షోభం ఏర్పడడంతో చేతినిండా ఉపాధి లేక తీవ్ర మనోవేదన చెంది గ్రామ శివారు ప్రాంతంలో చింత చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునికి భార్య భారతి, కొడుకు మహేందర్, కూతురు మనిషా ఉన్నారు.

Printed, Published & Owned by **SIRIKONDA MARIA,** Printed at ASHISH PUBLICATIONS H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-1-12/45/1, P.H.C. Colony, Adilabad - 504001, Telangana. Editor : **SIRIKONDA AUGUSTIN . RNI No.: APTEL/2013/52694.** E-mail: voodayam2007@gmail.com, Cell : 9247698676, 7075458621. Telefax. No. 040-27678676.